



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com



visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 13 మే 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 166
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



## బాబు సూపర్ 6

యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి

ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం



స్కూలుకి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000

ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు

ప్రతి మహిళకి నెలకు రూ.1,500

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

పూర్తి మేనిఫెస్టో కోసం స్కాన్ చేయండి

## ప్రియమైన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నమస్కారం!

“ సూపర్ 6 పథకాల గురించి రాష్ట్రంలో ప్రతి ఇంటా మహిళలు చర్చించుకుంటున్నారని తెలిసి చాలా సంతోషించాను. అలాగే ఈ ఏప్రిల్ నుంచే పింఛన్‌ను నెలకు రూ.4000లకు పెంచి ఇస్తామని హామీ ఇచ్చాం. మూడు నెలలకు కలిపి జులై 1వ తేదీన రూ.7,000లను మీకు చెల్లిస్తాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తాం. పెన్షన్ కూడా నెలనెలా ఇంటి దగ్గరే అందజేస్తాం.

రూ.13 లక్షల కోట్లకు పైగా అప్పులున్న రాష్ట్రంలో వీటి అమలు సాధ్యమా అంటే... ముమ్మాటికీ సాధ్యమే. ఇది మాకు కొత్త కాదు. నేను మొదటిసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయినప్పుడు ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి. ఆ క్లిష్ట పరిస్థితులను అధిగమించి, ఎలాంటి అభివృద్ధిని అందించామో మీరు చూశారు. కట్టుబట్టలతో అమరావతికి వచ్చాక కాలూ చెయ్యీ కూడదీసుకుంటూనే, ఎన్ని పథకాలు అమలు చేసుకున్నామో, సంపన్న రాష్ట్రాలతో పోటీపడి అభివృద్ధిలో ఎలా దూసుకువెళ్లామో కూడా మీకందరికీ తెలుసు.


రాష్ట్రంలో ఏర్పాటవబోతున్న ఎన్డీయే ప్రభుత్వానికి ప్రధాని మోదీ సంపూర్ణ సహకారం ఉంటుంది. కేంద్ర నిధులను సక్రమంగా వినియోగించుకుంటే ఎంతో అభివృద్ధిని సాధించవచ్చు. మన రాష్ట్రం రత్నగర్భ. మన యువతకు నైపుణ్యాలు అందించి, అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. మౌలిక సౌకర్యాలను అభివృద్ధి చేసి... భరోసా ఇస్తే పారిశ్రామిక పెట్టుబడులు వస్తాయి. వాటితో లక్షల ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఆ సంస్థల నుంచి రాష్ట్రానికీ ఎంతో ఆదాయం వస్తుంది.

ప్రభుత్వానికి సంపదను సృష్టించడం చేతనైతే ప్రజలను పన్నుల రూపంలో పీడించనవసరం లేదు. ప్రతి పైసా అత్యంత బాధ్యతగా ఖర్చు చేస్తాము. అంతే కాదు... సంపదను సృష్టించడానికి మా దగ్గర స్పష్టమైన విజన్ ఉంది. నిర్దిష్టమైన ప్రణాళికలు ఉన్నాయి. కేంద్ర సహకారం ఉంటుంది. ప్రతి హామీనీ నిలబెట్టుకోవడమే కాదు, మరింత మెరుగైన సంక్షేమాన్ని అందిస్తానని హామీ ఇస్తున్నాను.

మరో ముఖ్యవిషయం... రాష్ట్రంలో అన్ని వర్గాల వారినీ భయాందోళనలకు గురిచేస్తున్న 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'ను తక్షణమే రద్దు చేస్తాం. మీ ఆస్తులకు రక్షణ కల్పిస్తాం.

కూటమిని ఆశీర్వదించండి.

ఇట్లు మీ నారా చంద్రబాబు నాయుడు





No. 1712/Elec.A/A2/2024-75

## బాబును మళ్ళీ రప్పిద్దాం

సూర్య
విజయవాడ
సోమవారం
13 మే 2024



## టీడీపీ ప్రధాన కార్యాలయంలో వార్ రూమ్



● ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న టీడీపీ అధినేత చంద్రబాబు ● వార్ రూమ్ నుంచి పోలింగ్ పై సమీక్ష జిల్లాలు, నియోజకవర్గాల నేతలకు దిశానిర్దేశం ● గ్రామ స్థాయి పోలింగ్ బూత్ నుంచి రాష్ట్ర స్థాయి వరకు మానిటరింగ్ ● ప్రతి అంశాన్ని కవర్ చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచన

అమరావతి... టీడీపీ అధినేత చంద్రబాబు పోలింగ్ పై దృష్టి పెట్టారు. ఉండవల్లిలోని టీడీపీ కార్యాలయంలో వార్ రూమ్ కు చేరుకున్న ఆయన, జిల్లాలు, నియోజకవర్గాల నేతలతో మాట్లాడారు. పోలింగ్ పై తీసుకోవాల్సిన చర్యలపై అటు పార్టీ నేతలకు, ఇటు వార్ రూమ్ బృందానికి సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ వేళ అనేక అంశాలను సమన్వయం చేసేందుకు వివిధ విభాగాలను ఏర్పాటు చేసి, కొందరికి బాధ్యతలు అప్పగించారు. గ్రామ స్థాయిలో పోలింగ్ బూత్ నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి అంశాన్ని మానిటరింగ్ చేసేలా చంద్రబాబు ప్రణాళిక రూపొందించారు. నియోజకవర్గాల్లో పోలింగ్ సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రధాన వార్ రూమ్ కు సమాచారం అందేలా ఏర్పాట్లు చేశారు.

# రేపు ప్రధాని మోడీ నామినేషన్



## ఐదు కిలోమీటర్ల మేర మోడీ రోడ్ షో

● భారీగా నేతలు తరలి వచ్చే అవకాశం ● భారీగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్న కమలనాథులు ● మే 30 వరకు మోడీ ఎన్నికల ప్రచారాలు ● రోడ్ షో అనంతరం ఎన్డీఏ నేతలతో మోడీ సమావేశం

వారణాశి... ప్రధాని మోడీ ఈ నెల 14న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసి లోక్ సభ స్థానానికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. మోదీ నామినేషన్ కోసం బీజేపీ నేతలు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. నామినేషన్ సందర్భంగా మోదీ వారణాసిలో రెండు రోజుల పాటు ఉంటారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాని ఉండే రెండు రోజుల్లో భారీ రోడ్ షోలు, ప్రచార సభల్లో పాల్గొంటారని తెలుస్తోంది.

మోదీ నామినేషన్ ఏర్పాట్లను కేంద్ర మంత్రి అమిత్ షా, యూపీ సీఎం స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. బీజేపీ సీనియర్ నేత సునీల్ బన్సల్ కూడా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. వారణాసిలో ప్రధాని నామినేషన్ కు ముందు పలు ఆలయాలను దర్శించుకునే అవకాశం ఉంది. కాశీ విశ్వనాథుడు, కాలభైరవ ఆలయాలను మోదీ దర్శించుకోనున్నట్లు సమాచారం.


బనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి కాశీ విశ్వనాథుడి ఆలయం వరకు ఐదు కిలోమీటర్ల మేర మోదీ రోడ్ షో నిర్వహించనున్నారు. సుమారు నాలుగు గంటల పాటు ఈ రోడ్ షో కొనసాగనుంది. రోడ్ షో అనంతరం ఎన్డీఏ నేతలతో మోదీ సమావేశంలో పాల్గొననున్నారు. లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి ప్రధాని బీజేపీ అభ్యర్థుల తరవున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. మే 30 వరకు మోదీ ఎన్నికల ప్రచారాలు కొనసాగనున్నాయి.

7వ దశ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ఉత్తర ప్రదేశ్ లోని వారణాసిలో ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 1న పోలింగ్ ప్రక్రియ జరుగుతుంది. ఉత్తర ప్రదేశ్ లోక్ సభ స్థానాల్లో వారణాసి ఒకటి. వారణాసి బీజేపీకి కంచుకోటగా చెబుతారు. 2019 లోక్ సభ ఎన్నికల్లో వారణాసి నుంచి ప్రధాని మోదీ సమాజ్ వాదీ పార్టీ నుంచి బరిలో దిగిన షాలినీ యాదవ్ పై విజయం సాధించారు. ఇక్కడ సుమారు 20 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 10.65 లక్షల మంది పురుషులు కాగా 8.97 లక్షల మంది మహిళలు, 135 థర్డ్ జెండర్స్ ఉన్నారు.





## నేటి ఎన్నికలలో పోటీపడుతున్న ప్రముఖులు



అమరావతి.. దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే మూడు విడతల పోలింగ్ ముగిసింది. సోమవారం నాల్గో విడత పోలింగ్ జరగనుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు మరో 10 రాష్ట్రాల్లో పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో మాత్రం కేవలం పార్లమెంట్ ఎన్నికలకే ఓటింగ్ జరగనుంది. ఏపీలో 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఏపీలో అధికార వైసీపీ-కూటమితో నువ్వానేనా అన్నట్టుగా ఫైటింగ్ సాగుతోంది. ఇప్పటికే పెద్ద ఎత్తున ఓటర్లంతా స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. రైళ్లు, బస్సులు, విమానాలు, కార్లు ఏపీ వైపే ఎక్కువగా వెళ్తున్నాయి. అయితే సోమవారం జరగబోయే నాల్గో దశ పోలింగ్‌లో పలువురు ప్రముఖులు బరిలో ఉన్నారు. ఏపీలో పులివెందుల నుంచి సీఎం జగన్, కుప్పం నుంచి చంద్రబాబు, మంగళగిరి నుంచి నారా లోకేశ్, పిఠాపురం నుంచి పవన్‌కల్యాణ్, రాజంపేట లోక్‌సభ నుంచి కిరణ్‌కుమార్‌రెడ్డి, రాజమండ్ర లోక్‌సభ నుంచి పురందేశ్వరి, కడప లోక్‌సభ నుంచి వైఎస్.షర్మిల పోటీలో ఉన్నారు. ఇక తెలంగాణలో సికింద్రాబాద్ నుంచి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కరీంనగర్ నుంచి బండి సంజయ్, నిజామాబాద్ నుంచి ధర్మపురి అరవింద్ బరిలో ఉన్నారు.

# ఏపీలో పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

● ఇంకు తుడవాలని యత్నిస్తే చర్యలు తప్పవు ● సీఈవో ముకేశ్ కుమార్ మీనా వార్నింగ్

అమరావతి : ఏపీలో పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఆదివారం పోలింగ్ ఏర్పాట్లకు సంబంధించి ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే ఈవీఎంలు, ఇతర సామగ్రి పంపిణీ చేశామని.. రాత్ర 7 గంటల కల్లా సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా సాగేలా పటిష్ట చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఎన్నికల బందోబస్తు కోసం రాష్ట్ర పోలీసులతో పాటు తమిళనాడు, కర్ణాటక సహా కేంద్ర బలగాలను సైతం వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని.. అంతా ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**'అలా చేస్తే చర్యలు'**

పోలింగ్ కేంద్రాల వద్ద ఈసీనిబంధనలు కచ్చితంగా పాటించాలని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సీఈవో ముకేశ్ కుమార్ మీనా హెచ్చరించారు. 'పోలింగ్ కేంద్రాల్లో పరిస్థితిని వెబ్ కాస్టింగ్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ఏర్పాట్లు చేశాం. ఓటింగ్ శాతాన్ని అంచనా వేసేలా ప్రత్యేక యాప్స్ తీసుకొచ్చాం. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ఓటర్లను అడ్డుకుంటే చర్యలు తప్పవు. సీవిజిల్ లో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా ప్రలోభాలకు అడ్డుకట్ట వేశాం. అర్బన్ ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రప్పించేలా చర్యలు చేపట్టాం. వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా కృషి చేస్తున్నాం. జీరో వయలెన్స్, నో రీపోలింగ్ లక్ష్యంగా ఎన్నికల నిర్వహణ చేపడుతున్నాం. 74 శాతం మేరకు పోలింగ్ స్టేషన్లలో వెబ్ కామ్స్ పెట్టాం. పోలింగ్ కేంద్రాల లోపల, వెలుపల వెబ్ కామ్స్ అమర్చాం. పోల్ డేటా మానిటరింగ్ సిస్టం యాప్ ద్వారా పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తాం.' అని వెల్లడించారు.

**దుష్ప్రచారంపై ఆగ్రహం**

మరోవైపు, ఓటింగ్ లో ఉపయోగించే సిరాపై జరుగుతున్న దుష్ప్రచారంపై సీఈవో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటరు తాము ఓటు వేశామని చూపుడు వేలు చూపిస్తూ ఉండడం ఈ మధ్య ట్రెండింగ్ గా ఉంది. అయితే, ఎన్నికల సిబ్బంది వాడే ఈ ఇంకు చాలా ప్రత్యేకమైనది. ఒక్కసారి ఆ సిరాను చూపుడు వేలుపై రాస్తే అది అస్సలు చెరిగిపోకుండా ఉంటుంది. కాగా, చెరగని సిరా ద్వారా ఓటర్ల వేళ్లపై వారి ఇంటి వద్దే మార్కు చేస్తూ ఓటు హక్కును వినియోగించుకోకుండా చూడాలనే కుట్ర రాష్ట్రంలో జరుగుతుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారాన్ని ఆయన ఖండించారు. చెరగని సిరా ప్రభుత్వం మాత్రమే తయారు చేస్తుందని, ఈ సిరా భారత ఎన్నికల సంఘం వద్ద మాత్రమే అందుబాటులో ఉంటుందని.. మరెవరికీ ఇది అందుబాటులో ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఈ సిరా భారతీయ ఎన్నికల సంఘం వద్ద కాకుండా ఇతరులు ఎవరికైనా అందుబాటులో ఉంటుందనేది పూర్తిగా తప్పుడు ప్రచారమని అన్నారు. ఎవరైనా ఇతర సిరాల ద్వారా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## నల్లజర్లలో రూ. 7 కోట్లు సీజ్



నల్లజర్ల... తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి వద్ద మినీ వ్యానులో తరలిస్తున్న 7కోట్ల రూపాయలను పోలీసులు పట్టుకున్నారు. లారీ ఢీ కొట్టగా డబ్బులు తరలిస్తున్న మినీ వ్యాను బోల్తా పడింది. ఆ వ్యానులో కెమికల్ పౌడర్ బస్తాల కింద డబ్బులతో నిండిన 7 అట్టపెట్టెలను స్థానికులు గుర్తించారు. అధికారులకు సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకున్న పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్ డబ్బు పెట్టెలను స్వాధీనం చేసుకున్నారు. డబ్బులను లెక్కించగా 7 అట్టపెట్టెల్లో మొత్తం 7కోట్ల రూపాయలు ఉన్నట్లు డీఎస్పీ రామారావు తెలిపారు. హైదరాబాద్ నాచారంలోని ఓ రసాయన పరిశ్రమ నుంచి మండపేటలోని మాధవి నూనెమిల్లుకు ఆ డబ్బు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.ఆ నగదును ఆదాయపన్ను శాఖకు అప్పగించామని ్రా వివరించారు. తెలంగాణలోనూ... మహబూబ్ నగర్ జిల్లా బాలనగర్ లో అక్రమంగా తరలిస్తున్న 2 కోట్ల రూపాయల విలువైన మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. గోవా నుంచి ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరంకు వాహనంలో సేంద్రియ ఎరువుల పేరుతో అక్రమంగా మద్యాన్ని తరలిస్తుండగా.. పక్క సమాచారంతో పోలీసులు పట్టుకున్నారు. ఈ మద్యం విలువ 2కోట్ల 7లక్షల 36వేలు ఉంటుందని మహబూబ్ నగర్ ్రా వెంకటేశ్వర్లు తెలిపారు. మరోవైపు వరంగల్ జిల్లా వర్ధన్నపేట చెక్ పోస్ట్ వద్ద 4లక్షల రూపాయలను పోలీసులు పట్టుకున్నారు. హనుమకొండకు ఓ వాహనంలో.. 4 లక్షల నగదును తరలిస్తున్నట్లు గుర్తించారు. నగదుకు సంబంధించి సరైన ఆధారాలు లేనందున, ఆ డబ్బును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# నంద్యాల ఎస్పీపై చర్యలకు సీఈసీ ఆదేశం




● ఎన్నికల కోడ్ అమల్లో విఫలమయ్యారని ఆగ్రహం ● ఎస్పీపై ఛార్జెస్ ఫైల్ చేయాలని డీజీపీకి కీలక ఉత్తర్వులు జారీ

అమరావతి... నంద్యాల పోలీసుల తీరుపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో ఎస్పీ రఘువీరారెడ్డిపై చర్యలకు ఆదేశాలిచ్చింది. ఎన్నికల కోడ్ సరిగ్గా అమలు చేయడంలో విఫలమయ్యారని.. ఆయనపై ఛార్జెస్ ఫైల్ చేయాలని తెలిపింది. ఎస్పీతో పాటు ఎస్ డీపీవో రవీంద్రనాథ్ రెడ్డి, సీఐ రాజారెడ్డిపైనా శాఖాపరమైన విచారణ జరపాలని డీజీపీకి ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు అధికారులపై తీసుకున్న చర్యల వివరాలను ఆదివారం రాత్ర 7 గంటల్లోపు అందించాలని ఈసీ ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా, నంద్యాలలో శనివారం సినీనటుడు అల్లు అర్జున్ పర్యటించారు. ఆయన పర్యటనకు రిటర్నింగ్ అధికారి ముందస్తు అనుమతి ఇవ్వలేదు. నంద్యాల ఎమ్మెల్యే, వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి ఇంటికి శనివారం ఉదయం అల్పాహారానికి వచ్చారు. ఈ క్రమంలో ఆయన అభిమానులు, వైసీపీ శ్రేణులు భారీ ర్యాలీగా తరలిరాగా.. వారికి అభివాదం చేస్తూ అల్లు అర్జున్ వారి ఇంటికి వచ్చారు. శిల్పా రవికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అయితే, ఆయన పర్యటనకు ఎలాంటి అధికారిక అనుమతి లేకపోయినా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ విషయాన్ని కొందరు కేంద్ర ఎన్నికల సంఘానికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పోలీసుల తీరుపై సీఈసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వీరిపై శాఖాపరమైన విచారణ జరిపి 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. తమ అనుమతి లేకుండా కేసును క్లోజ్ చేయవద్దని ఆదేశాల్లో పేర్కొంది. అటు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పై నంద్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా జన సమీకరణ చేశారని రిటర్నింగ్ ఆఫీసర్ ఫిర్యాదు మేరకు అల్లు అర్జున్, వైసీపీ ఎమ్మెల్యే శిల్పా రవిపై కేసు నమోదైంది. అయితే, కాగా శిల్పా రవికి మద్దతుగా ప్రచారం చేసేందుకు బన్నీ శనివారం నంద్యాలలో పర్యటించారు. దీంతో భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పర్మిషన్ లేకుండా జన సమీకరణ చేయడం వివాదానికి దారి తీసింది. సినీ నటుడు అల్లు అర్జున్ నంద్యాలలో ర్యాలీలో వేలాది మందితో పాల్గొన్నందునే ఈ కేసు నమోదు చేసినట్లుగా ఎన్నికల అధికారులు తెలిపారు.

నంద్యాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెం.771/2024.యు/ఎస్ 188 ఐపిసి. కేసు రిజిస్టర్ చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అనుమతి లేకుండా ర్యాలీ చేసినందున అధికారుల ఫిర్యాదు మేరకు అల్లు అర్జున్ పై కేసు నమోదైంది.

అయితే, వైసీపీ శ్రేణులు నంద్యాల శివారు నుంచే భారీ వాహనాలు, మోటారు సైకిళ్లతో ప్రదర్శనగా పట్టణంలోకి అల్లు అర్జున్ ను తీసుకువచ్చారు. ఆయన పర్యటనకు ఎలాంటి అధికారిక అనుమతులూ లేకపోయినా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

ఈ విషయాన్ని కొందరు ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఒకవైపు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సైతం శనివారం నంద్యాలలో ఉంది. అంతేకాక, అదే సమయంలో హీరో అల్లు అర్జున్ పర్యటన ఉండటంతో జిల్లా కేంద్రంలో కొంతసేపు ఉత్కంఠ నెలకొంది. ఈ ఫిర్యాదులపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం నంద్యాల పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

## తిరుపతిలో ఐదుగురు సీఐల బదిలీ




తిరుపతి: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రారంభం కానున్న వేళ మరికొందరు పోలీసు అధికారులపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. కోడ్ ఉల్లంఘించి, అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న పలువురు ఉన్నతాధికారులపై ఇప్పటికే చర్యలు తీసుకున్న ఈసీ తాజాగా మరో ఐదుగురు సీఐలపై చర్యలు తీసుకుంది. తిరుపతికి చెందిన ఐదుగురు సీఐలను అనంతపురం జిల్లాకు బదిలీ చేసింది. వైకాపాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ తెదేపా నేతలు ఫిర్యాదు చేయడంతో.. సీఐలు జగన్మోహన్‌రెడ్డి, అంజూయాదవ్, అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, వినోద్‌కుమార్‌లను అనంతపురంలో ఎన్నికల విధులు నిర్వహించాలని ఈసీ ఆదేశించింది.

## తెలుగు రాష్ట్రాలలో వర్షాలు షురూ



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో గత రెండు మూడు రోజుల నుంచి వర్షాలు పడుతున్న విషయం తెలిసిందే. అయితే, తాజాగా కూడా వాతావరణ శాఖ ఓ శుభవార్త చెప్పింది. వచ్చే నాలుగు రోజులపాటు వర్షాలు ఇరు రాష్ట్రాల్లోనూ వర్షాలు కురవనున్నాయని పేర్కొన్నది. పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అయితే, గత కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం నెలకొన్నది. వారం రోజుల క్రితం వరకు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవగా, నాలుగైదు రోజులుగా వాతావరణం చల్లబడుతూ ఉంది. అప్పుడప్పుడు వర్షాలు కురుస్తున్నాయి. అయితే, తాజాగా వాతావరణ శాఖ మరో చల్లటి వార్తను తెలియజేసింది. మరో నాలుగు రోజులపాటు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ద్రోణి ప్రభావం కారణంగా ఈ నెల 15 వరకు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నది. తెలంగాణలోని నారాయణపేట, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సంగారెడ్డి, సిరిసిల్ల, జగిత్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, జోగులాంబ, మంచిర్యాల జిల్లాల్లో నేడు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆ సమయంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశముందని పేర్కొన్నది. మరికొన్ని చోట్లా మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది.ఇటు తెలుగు రాష్ట్రాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, విజయనగరం, పార్వతీపురం, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. మరికొన్ని చోట్లా మాత్రం మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొన్నది.

## మా సొమ్ముల లెక్కేంటి?

వంగా గీత కార్యాలయాన్ని చుట్టుముట్టిన ఓటర్లు



కాకినాడ : ఎన్నికల ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అధికార పార్టీ వైసీపీ తీవ్రస్థాయిలో యత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అనేక ప్రాంతాల్లో డబ్బులు, నగదును రహస్యంగా పంపిణీ చేసినట్లు సమాచారం. అయితే డబ్బుల విషయంలో పలు ప్రాంతాల్లో ఓటర్లు ఆందోళనకు దిగుతున్నారు. కొంతమందికి ఇచ్చి తమకు ఇవ్వలేదంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విధంగా పిఠాపురంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత కార్యాలయాన్ని ఓటర్లు చుట్టుముట్టారు.వార్డుల్లో కొంతమందికి డబ్బులు ఇచ్చి తమకు ఇవ్వలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చే వరకు కదిలేది లేదని స్థానికులు ఆందోళనకు దిగారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఓటర్లను చెదరగొట్టేశారు. మరోపక్క ఉప్పాడ కొత్తపల్లిలో వైసీపీ ఇచ్చే డబ్బులు అందలేదని స్థానికులు రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేపట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడికక్కడ వైసీపీ డబ్బుల కోసం ఓటర్లు ఆందోళన చేస్తున్న పరిస్థితి.


## ఓటర్ల ఉత్సాహాన్ని నీరుగారుస్తున్న ఆర్టీసీ

● జగన్ సభలకు ఆగమేఘాలపై బస్సులు సమకూర్చే ఆర్టీసీ ● సాధారణ ప్రయాణికుల సమస్యలను పట్టించుకోవడం లేదు ● ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ఓటర్లపై ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం ● జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శలు


అమరావతి: ముఖ్యమంత్రి జగన్ సభలకు ఆగమేఘాలపై బస్సులు సమకూర్చే ఆర్టీసీ అధికారులు.. సాధారణ ప్రయాణికుల సమస్యలను పట్టించుకోవడం లేదని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ఓటు వేసేందుకు స్వస్థలాలకు వస్తున్న ఏపీ వాసుల కోసం అవసరమైన బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు.

ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర నగరాలకు వెళ్లిన ఏపీ వాసులు ఓటు వేయాలనే బాధ్యతతో స్వస్థలాలకు వస్తున్నారు. వారికి అవసరమైన బస్సులు ఏర్పాటు చేయడం ఆర్టీసీ అధికారుల కనీస బాధ్యత. ఈ విషయాన్ని ముందుగా అంచనా వేయకుండా ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం దురదృష్టకరం. ఓటు హక్కు వినియోగించుకునేందుకు విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, రాజమహేంద్రవరం నగరాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు వస్తున్న వారి ఇబ్బందులు జనసేన పార్టీ దృష్టికి వచ్చాయి. ఎన్నికల సంఘం అధికారులు తక్షణమే స్పందించి ప్రయాణికులకు తగిన ఏర్పాట్లు చేయాలి. దానికి సంబంధించిన ఆదేశాలివ్వాలి అని నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు.





## ఏపీఎస్ఆర్టీసీ ఎండీకి చంద్రబాబు ఫోన్



అమరావతి ... టీడీపీ అధినేత చంద్రబాబు నేడు ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు ఫోన్ చేశారు. ఏపీలో సోమవారం పోలింగ్ జరగనున్నందున, సొంతూళ్లలో ఓటు వేసేందుకు ప్రజలు భారీ ఎత్తున వస్తున్నారని, వారి కోసం స్పెషల్ బస్సులు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ, ఉపాధి, వ్యాపారాల నిమిత్తం పొరుగు రాష్ట్రాల్లో ఉన్న వారు ఎన్నికల కోసం స్వస్థలాలకు వస్తున్నారని, అదనపు బస్సులు నడపాల్సిన అవసరం ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు నుంచి వచ్చే వారి కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా, రాష్ట్రంలోని ప్రధాన పట్టణాల నుంచి జిల్లాలకు స్పెషల్ బస్సులు వేయాలని ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు విజ్ఞప్తి చేశారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com






visit us @ http://epaper.suryaa.com
సంపుటి 17 | సంచిక 166
సోమవారం | 13 మే 2024 | విజయవాడ
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. షష్టి తె.4.46, పునర్వసు మ.1.44, వర్జ్యం రా.10.12 నుంచి 11.54 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం మ.12.22 నుంచి 1.14 వరకు తిరిగి మ.2.56 నుంచి 3.48 వరకు

# నేడే నాలుగో విడత పోలింగ్

## 10 రాష్ట్రాలలో 96 లోక్‌సభ స్థానాలకు పోలింగ్

● ఏపీలో 175 అసెంబ్లీ సీట్లు, ఒడిశాలో 25 అసెంబ్లీ సీట్లకు ఎన్నికలు ● ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల అధికారులు ● తెలంగాణలో పోలింగ్ సమయం పెంపు ● అవినీతి, నిరుద్యోగం, పేట్రేగిన ధరలపై జనం తీర్పు ఇచ్చే ఆస్కారం

*లోక్‌సభ ఎన్నికల్లో కీలక ఘట్టమైన నాలుగో విడత పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పది రాష్ట్రాల్లో 96 ఎంపీ సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. నేడు జరగనున్న ఈ దశలో మొత్తం 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 96 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ (25), తెలంగాణ (17), బీహార్ (5), జార్ఖండ్ (4), మధ్యప్రదేశ్ (8), మహారాష్ట్ర (11), ఒడిశా (4), యూపీ (13), పశ్చిమ బెంగాల్ (8), జమ్మూ కశ్మీర్‌లో శ్రీనగర్ ఒక సీటుకు పోలింగ్ జరగనుంది. 1717 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ప్రతి పార్లమెంటులో సగటున 18 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 1.92 లక్షల పోలింగ్ కేంద్రాల్లో 17.7 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 85 ఏళ్లు దాటిన ఓటర్లు12.49 లక్షలు ఉండగా, 19.99 లక్షల మంది దివ్యాంగ ఓటర్లు ఉన్నారు. ఏపీలో 175 అసెంబ్లీ సీట్లు, ఒడిశాలో 25 అసెంబ్లీ సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి.*





వివరాలు లోపలి పేజీల్లో

### కర్ణాటక మాజీ సీఎం
## ఎస్ఎం కృష్ణ ఆరోగ్యం విషమం


6 లో

● ఏప్రిల్ 29న అనారోగ్యానికి గురైన ఎస్ఎం కృష్ణ ● శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో మణిపాల్ ఆస్పత్రిలో చేరిక ● పరిస్థితి విషమించడంతో ఐసీయూకి తరలింపు

## 10 గ్యారంటీలతో కేజ్రీ 'వార్'


6 లో

● ఆరోగ్యానికి గ్యారంటీ ● చైనా నుంచి భూసేకరణకు హామీ ● అగ్నివీర్ పథకానికి ముగింపు గ్యారంటీ ● అవినీతికి వ్యతిరేకంగా హామీ ● ఇండియా కూటమి అధికారంలోకి రాగానే హామీలు అమలు

## వైసీపీ ఓడిపోతోందని జగన్‌కు చెప్పా


3 లో

● ఢిల్లీలోనే చెప్పానని ప్రశాంత్ కిశోర్ స్పష్టీకరణ ● ప్రజల ఖాతాల్లో డబ్బులు వేస్తే చాలని జగన్ భావించారు ● దాని ఫలితం జూన్ 4న తెలుస్తుంది ● జగన్ ఒక ప్రొవైడర్ మాత్రమే... లీడర్ కాదని వ్యాఖ్యలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల
## పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

● 17 ఎంపీ, కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉపఎన్నిక ● పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంల తరలింపు ● పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకున్న సిబ్బంది ● ఉదయం 5 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభం ● ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్ ● ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకోవాలి : సీఈవో ● మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్

*తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. 17 ఎంపీ సీట్లతో పాటు ఒక అసెంబ్లీ స్థానానికి మరికొద్ది గంటల్లో పోలింగ్ జరగనుంది. పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంల తరలింపు పూర్తయింది. పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకున్నారు. రేపు ఉదయం 5 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభం అవుతుంది.*


6 లో

### నల్లజర్లలో
## రూ.7 కోట్లు సీజ్


2 లో

● కెమికల్ పౌడర్ బస్తాల కింద 7 అట్ట పెట్టెల్లో 7 కోట్లు ● మినీ వ్యానులో తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు

### ఇంకు తుడవాలని యత్నిస్తే
## చర్యలు తప్పవు

● ఏపీలో పోలింగ్ ఏర్పాట్లు పూర్తి
● సీఈవో ముకేశ్ కుమార్ మీనా వార్నింగ్

*ఏపీలో పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఆదివారం పోలింగ్ ఏర్పాట్లకు సంబంధించి ఆయన మీడియాతో మాట్లాడారు.*



2 లో

## అంతా ఇంతే!




తను గెలవాలని పోలింగ్ బూత్ చుట్టూ 101 ప్రదక్షిణలు చేస్తున్నాడట

### తడిసిన ధాన్యాన్ని కొనుగోలు
## చేయాల్సిందే

● తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ● పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు ● మెదక్ జిల్లాలో పిడుగుపాటుకు తాతా మనవడు మృతి ● తెలంగాణకు మరో ఐదు రోజుల పాటు వర్ష సూచన


6 లో

తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్ష బీభత్సం నెలకొంది. సంగారెడ్డి, మెదక్ జిల్లాలో గాలివానతో తీవ్ర నష్టం చోటుచేసుకుంది. పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, భారీ వర్షం అతలాకుతలం చేశాయి.

### టీడీపీ కార్యాలయంలో
## వార్ రూమ్


2 లో

● ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న టీడీపీ అధినేత చంద్రబాబు ● వార్ రూమ్ నుంచి పోలింగ్‌పై సమీక్ష జిల్లాలు, నియోజకవర్గాల నేతలకు దిశానిర్దేశం ● గ్రామ స్థాయి పోలింగ్ బూత్ నుంచి రాష్ట్ర స్థాయి వరకు మానిటరింగ్ ● ప్రతి అంశాన్ని కవర్ చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచన

### రేపు ప్రధాని
## మోడీ నామినేషన్

● ఐదు కిలోమీటర్ల మేర మోడీ రోడ్ షో ● భారీగా నేతలు తరలి వచ్చే అవకాశం ● భారీగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్న కమలనాధులు ● మే 30 వరకు మోడీ ఎన్నికల ప్రచారాలు ● రోడ్ షో అనంతరం ఎన్డీఏ నేతలతో మోడీ సమావేశం


6 లో

*ప్రధాని మోదీ ఈ నెల 14న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసి లోక్ సభ స్థానానికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. మోదీ నామినేషన్ కోసం బీజేపీ నేతలు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. నామినేషన్ సందర్భంగా మోదీ వారణాసిలో రెండు రోజుల పాటు ఉంటారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాని ఉండే రెండు రోజుల్లో భారీ రోడ్ షోలు, ప్రచార సభల్లో పాల్గొంటారని తెలుస్తోంది.*

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
# అక్షరం
4 సోమవారం 13 మే 2024
suryaeditpage@gmail.com


## ఓటు వెయ్



ఓ ఓటరన్నా
తాయిలాలకు
తహతహ లాడితే
ఒళ్ళంతా పుండవుతుంది
మందుచుక్కకు
పసందుగా చిందులేస్తే
బ్రతుకు చిందరవందర వుతుంది
బిర్యానీకిజి
అర్రులు చాచితే
భవిష్యత్ కొర్రవుతుంది
ఓటుకు నోటుకై
చేయి చాచితే
ఐదేళ్ళు భవిత బానిసవుతుంది
అందుకే..
రహదారి మరమ్మతులు
కల్పించే వారికి
శాంతి భద్రతలు
కల్గించే వారికి
ఉపాధి అవకాశాలు
సృష్టించేవారికి
సాగు నీరు,తాగు నీరు
ఏర్పాటు చేసేవారికి
ధరల నియంత్రణ
చేసేవారికిజి
విజ్ఞతతో ఓటు వెయ్
రాష్ట్ర ప్రగతికి బాట వెయ్

**కయ్యూరు బాలసుబ్రమణ్యం**
**7780277240**

## జెండాల జాతర!!



ఐదేళ్ళకోసారి వచ్చే జాతర ఇది!
ఇందులో అన్నీ వింతలే అన్నీ మాయలే
సారా పాతదే సీసాయే కొత్తది!
రంగురంగుల అద్దాల్లోంచి అందంగా
భవిష్యత్ చూపించే చేయితిరిగిన లౌక్యం
రోజూ చూసే ఊళ్ళనే
ఇంద్రలోకాన్ని మరపించేలా ఊరేగించడం
పాత నిష్క్రియా పరత్వమే
కొత్త అభూతకల్పనలు అద్దుకొని..
నవ్వు ముఖాలతో చాతీలు విర్చుకుని
నమ్మబలికే వాగ్దానాలతో ఊదరగొట్టడం
ఎక్కడో నిజం అర్థమౌతున్నా అందమైన
అబద్ధాలకు మొగ్గిపోయే బలహీనతే
విచక్షణ త్రాసుని తారుమారు చేస్తుంది
ఈ ప్రలోభాల పండగ ముగిస్తే..
ఆ మీటేదో నొక్కేసి ఓటేదో కక్కేస్తే
అంతే! ఖేల్ ఖతం దుకాణ్ బంద్..!
జాతర ఎత్తేస్తారు జాతకాలు చుట్టేస్తారు
కలలు కకావికలై రోజూలానే మనం
బతుకు పోరాటంలో మునిగి తేలడం
కాలే ఖాళీ డొక్కల్లో కాళ్ళుపెట్టి పడుకోవడం!
అంతా మామూలే..
అందుకే! చేతిలో ఓటున్నప్పుడే
రంగులకల లోంచి మేల్కొని
వాస్తవాన్ని దూరదృష్టితో చూసి తెల్సుకోవాలి
నిప్పులాంటి నిజానిజాల్ని లోతుగా
పట్టి చూసి మరీ తేల్చుకోవాలి
నేడు మనం వేసిన ఓటే రేపటి
మన బంగారు భవితకు నాటిన
విత్తనమై మొలకలెత్తి మహావృక్షమవ్వాలి..!!

**– భీమవరపు పురుషోత్తమ్**
**:9949800253**

## ఓటును ఓడిపోనివ్వొద్దు




అది ఓట్ల పండగ ముందు రోజు రాత్రి.
కన్నీటిని శ్వాసిస్తూ బ్రతుకునీడుస్తోన్న
మధ్యతరగతి ఎండిన బతుకులపై,
ప్రేమజల్లు వర్షించే
ఎన్నికల మేఘాలు కానరాక,
పచ్చదనం కరువైన వాళ్ళ జీవితాల గూర్చి,
మదిలో ఎన్నో తలపులు
నిర్విరామంగా వచ్చి చేరుతోంటే,
నిద్ర ఎక్కడికో ధర్నాకెళ్లినట్లు
నా వైపు తొంగిచూడట్లేదు.
రాత్రి, క్షణాలుగా,నిమిషాలుగా,గంటలుగా
గడిచిపోతూనే ఉంది.
సమాజం నష్టపోతున్నా
మనకెందుకులే అన్న పైత్యపు ధోరణితో,
రాజ్యంలోని విపరీతాలకు కారణభూతులైన,
మానవసమూహాల్ని చూస్తోంటే
దుఃఖమాగట్లేదు.
అమాయకుడ్ని మన్నించొచ్చు.
సమస్తాన్ని తెలుసుకుంటూ,
వికసించే వివేక కుసుమంతో సంఘానికి
దారిచూపాల్సిన స్థానంలో ఉండీ,
లేశమైనా యత్నించని
భాధ్యతారాహిత్యాన్నిజి
ఏమాత్రం క్షమించకూడదు.
ఈ విధానం ఆ వ్యక్తికే కాదు,
సమిష్టికి కూడా తెస్తుంది పూడ్చలేని నష్టం.
అలాంటి మనుజ జన్మ మైలపడ్డట్టే.
ఇలా ఆలోచనలతో
సతమతమవుతోన్న నన్ను,
సింధూరపు సూర్యుని
ఉష్ణమయూఖం తాకడంతో
ఒక్కసారి ఆలోచనలనుండి బయటపడి,
అస్తిత్వాన్ని నిలబెట్టుకోడానికి
నిర్ణయించుకొని,
ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించుకొని,
మానవత్వమే మనుగడగా,
మంచితనమే మనిషిగా,
మనుషులను మనశ్శాంతిగా ఉంచే
మనసున్నవాడికే ఓటేద్దామని బయలుదేరా!
ఓటును ఓడిపోనివ్వకూడదనే
దృఢసంకల్పంతో.

**వేమూరి శ్రీనివాస్**
**9912128967**

# మహా పల్లవ వంశం



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**



కలభ్రులు పూర్వ పల్లవ రాజ్యాన్ని అంతం చేసి, క్రీస్తుశకం ఆరవ శతాబ్ది చివరి పాదంలో తమిళ రాజ్యాన్ని ఆక్రమించారు. పల్లవ వంశ సంజాతుడైన సింహ విష్ణువు క్రీస్తుశకం 575 నాటికి కలభ్రులను ఓడించి, తమిళ భూభాగాల నుండి తరిమివేసి, పల్లవ రాజ్యాన్ని ఉద్ధరించాడు. సింహ విష్ణువు, అతడి సంతతి వారు కాంచీ నగరం రాజధానిగా సుమారు 325 సంవత్సరాలు దక్షిణాపథ, దక్షిణ భారత దేశాలలోశక్తి సమన్వితులై వైభవోపేతంగా పరిపాలన చేశారు. సింహ విష్ణువు వంశీయులను చారిత్రకులు మహా పల్లవ ప్రభువులుగా గుర్తించారు.

మహాపల్లవ వంశానికి ఆద్యుడు సింహ విష్ణువు. ఇతడు అపరిమిత బలపరాక్రమ సంపన్నుడు. గొప్ప విజేత. పతనమైవున్న పల్లవ రాజ్యాన్ని సముద్ధరించిన మహావీరుడు. కదనజీవి. రాజ్యాధికారం వహించిన తరువాత సింహ విష్ణువు అపార సైన్యాన్ని సమకూర్చుకుని, కలభ్ర, చోళ, మాళవ, సింహళ, కేరళ రాజ్యాధీశుల మీద దండెత్తి విజయం సాధించాడు. ఇతడికి 'కావన సింహుడు' అని బిరుదం వున్నది. సింహ విష్ణువుకు దండయాత్రలో రేనాటి చోళ వంశానికి చెందిన ధనంజయ వర్మ తోడ్పడ్డాడు. అతడు సింహ విష్ణువు సామంతుడు. సింహ విష్ణువు సంస్కృత భాషా పోషకుడు. సింహ విష్ణువు పల్లవ రాజ్యాన్ని అతి వైభవంగా క్రీస్తుశకం 575 నుండి క్రీస్తుశకం 600 వరకు సుమారు 25 సంవత్సరాలు పాలించాడు.

సింహ విష్ణువు మరణానంతరం అతడి కుమారుడు మొదటి మహేంద్ర వర్మ పల్లవ రాజ్యాదిపత్యం వహించాడు. పల్లవ రాజవంశంలో ప్రసిద్ధికెక్కిన రాజులలో ఇతడు మొదట పేర్కొనదగినవాడు. మహేంద్ర వర్మ సమరశూరుడు. లలితకళలను పోషించినవాడు. సంగీత శాస్త్ర ప్రవీణుడు. గ్రంథకర్త. తాను అభ్యసించిన సంగీత శాస్త్రాన్ని భావి తరాల వారికి ఉపయోగపడే విధంగా ఒక గ్రంథాన్ని రచించాడు. శిల్ప విద్యలో అసమాన పాండిత్యం వున్నవాడు. మహేంద్ర వర్మ పల్లవ రాజ్యాన్ని విస్తృతపరచి ప్రజానురంజకంగా పాలించాడు. మహేంద్ర వర్మ చోళ రాజులను జయించి వారి రాజ్య భాగాలను ఆక్రమించాడు. కాంచీనగర సమీపంలోని పుల్లలూరును ఇతడు జయించాడు. ఇతడు ప్రజానురంజకంగా పల్లవ రాజ్యాన్ని క్రీస్తుశకం 600 నుండి క్రీస్తుశకం 630 వరకు సుమారు 30 సంవత్సరాలు పాలించాడు.

మొదటి మహేంద్ర వర్మ పెద్ద కుమారుడు మొదటి నరసింహ వర్మ తండ్రి అనంతరం పల్లవ రాజ్య సింహాసనాన్ని అధిష్టించాడు. రాజైన వెంటనే నరసింహ వర్మ శత్రువుల దండయాత్రలను ఎదుర్కోవాల్సి వచ్చింది. తొలి యుద్ధాలలో అతడు ఓడిపోవడంతో పల్లవ రాజ్యంలోని కొన్ని భూభాగాలు అన్యాక్రాంతం అయ్యాయి. కాని ఆతరువాత తన రాజ్యం మీద దండెత్తి వచ్చిన రెండవ పులకేశిని ఎదుర్కొని యుద్ధభూమి నుండి వెనుతిరిగేట్లుగా చేశారు. రెండవ పులకేశి యుద్ధరంగంలో మరణించాడు. పల్లవ నరసింహ వర్మ జీవితమంతా యుద్ధాలలోనే గడిచిపోయింది. అయినప్పటికీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం విస్మరించలేదు. ఇతడు క్రీస్తుశకం 630 నుండి క్రీస్తుశకం 668 వరకు సుమారు 38 సంవత్సరాలు పాలించాడు.

మొదటి నరసింహ వర్మ కుమారుడు రెండవ మహేంద్ర వర్మ తండ్రి అనంతరం రాజ్యానికి వచ్చాడు. ఇతడు సమర్థుడైన వాడు కాదు. శత్రువులు ఆక్రమించిన రాజ్య భాగాలు పోగా మిగతా చోళ రాజ్యాన్ని రెండవ మహేంద్ర వర్మ క్రీస్తుశకం 668 నుండి క్రీస్తుశక 669 వరకు ఏడాది పాటు మాత్రమే పాలించాడు. ఇతడి కుమారుడు మొదటి పరమేశ్వర వర్మ అతడి అనంతరం రాజ్యానికి వచ్చాడు. రాజ్యానికి వచ్చిన వెంటనే అతడు అనేక చిక్కులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇతడు కూడా కేవలం ఒక్క సంవత్సరం మాత్రమే క్రీస్తుశకం 700 వరకు పాలించాడు.

మొదటి పరమేశ్వర వర్మ కుమారుడు రెండవ నరసింహ వర్మ క్రీస్తుశకం 700 లో పల్లవ సింహాసనం అధిష్టించి, సుమారు 30 సంవత్సరాలు

## బ్రాహ్మణ రాజులు - 22

పాలించాడు. ఇతడు గొప్ప పరాక్రమశాలి. రాజసింహ బిరుదాంకితుడు. నరసింహ వర్మ చాళుక్య రాజులతో పోరాడవలసి వచ్చింది. చాళుక్యుల దండయాత్రలను ఎదుర్కొని పల్లవ రాజ్య భాగాలను రక్షించుకున్నాడు. నరసింహ వర్మ పాలన పల్లవ రాజ్యమంతటా నిరాఘాటంగా సాగింది. రెండవ నరసింహ వర్మ కళాప్రియుడు. ఇతడు ప్రత్యేకత సంతరించుకున్న అనేక దేవాలయాలను నిర్మించాడు. ఇతడి కాలంలో సంస్కృత భాషకు ఆదరం లభించినది.

రెండవ నరసింహ వర్మ కుమారుడైన రెండవ పరమేశ్వర వర్మ తండ్రి అనంతరం క్రీస్తుశకం 730 లో పల్లవ రాజ్యాధిపత్యాన్ని వహించి, 3 సంవత్సరాలు మాత్రమే పాలించాడు. ఇతడు సమర్థుడైన పాలకుడు కాదు. చాళుక్యులతో జరిగిన పోరాటంలో అపజయం పొందాడు. చాళుక్యులతో పాటు పశ్చిమ గాంగ పురుష ముత్తమ రాజు పల్లవ రాజ్య భాగాల మీద దండెత్తటం సహించని పరమేశ్వర వర్మ అతడి రాజ్యం మీద దండెత్తాడు. ఇరు సైన్యాలు భీకరంగా పోరాడాయి. ఈ యుద్ధంలో పరమేశ్వర వర్మ మరణించాడు.

రెండవ పరమేశ్వర వర్మ మరణానంతరం పల్లవ రాజ్యంలో అలజడులు రేగాయి. దాయాదులు సింహాసనాన్ని అధిష్ఠించడానికి సుముఖులుగా లేకుండిరి. సింహ విష్ణువు సోదరుడు, భీమవర్మ సంతతి వాడైన పరమేశ్వర వర్మను క్రీస్తుశకం 733 లో మంత్రులు, (రెండవ) నందివర్మ పేరుతో పల్లవ రాజ్యాధీశుడిని చేశారు. అప్పటికి అతడు వయసు 12 సంవత్సరాలే. ఇతడు ప్రసిద్ధుడైన రాజు. పల్లవమల్ల బిరుదాంకితుడు. ఇతడు సుమారు 65 సంవత్సరాలు పల్లవ రాజ్యాన్ని పాలించాడు. రెండవ నందివర్మ రాజ్యానికి వచ్చిన తరువాత తన రాజ్యాన్ని రక్షించుకోవడానికి అనేక యుద్ధాలు చేయాల్సి వచ్చింది. విజయం సాధించిన నందివర్మ వేంగీ రాజ్య దక్షిణ భాగాలను, పల్లవ రాజ్యానికి ఉత్తరంలో వున్న ప్రాంతాలను పల్లవ రాజ్యంలో చేర్చుకున్నాడు. దీంతో పల్లవ రాజ్య ప్రతిష్ట ఇనిమడించినది. కాని బాదామీ చాళుక్యులతో వైరం ముదిరినది. ఇతడు వృద్ధాప్యంలో దివంగతుడయ్యాడు.


రెండవ నందివర్మ మరణానంతరం అతడి కుమారుడు దంతి వర్మ పల్లవ రాజ్య సింహాసనాన్ని క్రీస్తుశకం 798 లో అధిష్టించాడు. దంతి వర్మ రాష్ట్ర కూట ప్రభువులతో పోరాడవలసి వచ్చింది. దంతి వర్మ 50 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా పల్లవ రాజ్యాన్ని పాలించాడు. దంతి వర్మ తరువాత అతడి కుమారుడు, మనుమడు నృపతుంగ వర్మ పల్లవ రాజ్యాన్ని క్రీస్తుశకం 890 వరకు పాలించారు. నృపతుంగుడి సవతి సోదరుడు అపరాజితుడు క్రీస్తుశకం 890 ప్రాంతంలో పల్లవ రాజయ్యాడు. క్రీస్తుశకం 899 లో చోళ వంశజుడైన ఆదిత్యతో జరిగిన ఒక యుద్ధంలో మరణించాడు. ఆ తరువాత తంజావూరు పట్టణంలో చోళ రాజ్యం స్థాపించ బడింది. పల్లవ వంశానికి చెందిన మూడవ నందివర్మ కుమారుడు కంప వర్మ పల్లవ రాజ్యంలోని కొన్ని భాగాలను పాలించాడు. క్రీస్తుశకం 10 వ శతాబ్దం ఆరంభంలో పల్లవుల అధికారం పూర్తిగా అంతరించింది.

**(స్వర్గీయ బిఎన్ శాస్త్రి గారి బ్రాహ్మణ రాజ్య సర్వస్వం ఆధారంగా)**

## అనల్పార్థంలో బ్రహ్మ రాతలు

భూమిపై మనం పడినది మొదలు మళ్లీ భూమిలో కలిసే వరకు అంతా బ్రహ్మ రాసినట్టే జరుగుతుందని అంటారు. కానీ మానవుడు తన విధిని మరిచిపోయి అనేక రకాల అకృత్యాలకు పాల్పడుతున్నాడు. అలాంటి మానవులకు కనువిప్పు కలిగించేలా అవుసలి వీరబ్రహ్మం "బ్రహ్మరాతలు" అనే మణిపూసల కవిత్వం రాశారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో తన అద్భుత ప్రతిభా పాటవాలతో రసఝరిలా మణిపూసల ప్రవాహాన్ని కొనసాగిస్తున్న కవి వర్యులు, "సహస్ర మణిపూసల కవిభూషణ" అవుసలి వీరబ్రహ్మం. వీరు ఇంతక ముందే మణిపూసల ప్రక్రియలో "ఎదలోయలో" అనే పుస్తకాన్ని వేశారు. ఇప్పుడు "బ్రహ్మ రాతలు" అనే మరో మణిపూసల గ్రంథాన్ని సాహితీ ప్రపంచానికి అందించారు.

అనునిత్యం లోకంలో జరుగుతున్న ఎన్నో సంఘటనలను, సమస్యలను ఈ పుస్తకంలో ప్రస్తావించారు. తన అనుభవాలను, ఆలోచనలను సుందరమైన మణిపూసలుగా తీర్చిదిద్దారు. సరళ పదసంపదతో అర్థవంతమైన మణిపూసలు రాయడంలో సిద్ధహస్తులైన వీరబ్రహ్మం ఈ కృతిలో పలు మేలిమి అయిన సందేశాత్మక మణిపూసలను అనల్పార్థంలో కూర్చారు. మొత్తం 121 ఉన్నాయి. కొన్ని ప్రశ్న జవాబుల పద్ధతిలోను, పొడుపు కథల రూపంలోను రాసిన కవితలు కూడా అగుపిస్తాయి.



**"మాటకర్థ మేముంది?**
**చేతకర్థ మేముంది ?**
**మానవత లోపించిన**
**మనిషికర్థ మేముంది?**

మానవత్వం లోపించిన మనిషి జీవితానికి ఎలాంటి గౌరవము, విలువ లేదని అందరికీ అర్థమయ్యే రీతిలో, ప్రశ్నించే విధానంలో చక్కగా చాటి చెప్పారు.

**"బంధాలను తెంచుకోకు**
**శతృత్వమును పెంచుకోకు**
**తెలుసుకోవె ఓ మనసా**
**బాధ్యతలను మరచిపోకు!"**

అంటూ, కుటుంబ సంబంధాలను తెంచుకోవద్దని, బాధ్యతలను గొప్ప గా నిర్వర్తించాలని ఎవ్వరితో శతృత్వం పెంచుకొని జీవించడం మంచిది కాదని హితబోధ చేశారు.

**"పట్టుదలను వీడరాదు**
**మంచిపనుల నాపరాదు**
**చావైనా ....రేవైనా ....**
**అసత్యమును పలకరాదు!"**

చిన్న చిన్న పదాల్లో, నాలుగు పాదాల్లో అనంతమైన భావాన్ని పలికించడం అంటే ఇదే మరి. బతికినంత కాలం నిజాయితీగా ఉండాలని మంచి పనులు చేయాలని అసత్యం పలుకరాదనే నీతిని బోధించారు.

**"గుట్టలు తవ్వేస్తున్నరు**
**చెట్లను నరికేస్తున్నరు**
**డబ్బుల కట్టల కోసం**
**పల్లెల చిదిమేస్తున్నరు!"**

నేటి ఆధునిక కాలంలో జరుగుతున్న నవీన పట్టణాల పెరుగుదలను ఈ చిన్ని మణిపూసలో కొంత గమనించవచ్చు. అంతే కాదు మానవుడు డబ్బుకు ఆశపడి, అభివృద్ధి పేరుతో చెట్లు నరకడం, గుట్టలు తవ్వడం చేస్తున్నాడు. అభివృద్ధితో పాటు జరిగే అనర్థాలను గ్రహించలేకపోతున్నాడు. పర్యావరణ సమస్యను ఇందులో అంతర్గతంగా ధ్వనింపజేశారు. ఇవే కాకుండా ఇంకా కాలుతున్న చితి పక్కన ఎవరి లెక్క వారిదే అనే కఠోర సత్యాన్ని, రక్తసంబంధం కన్న స్నేహ సంబంధం గొప్పదనే విషయాన్ని తెలుపుతూ ఆకర్షణీయమైన మణిపూసలు పేర్కొన్నారు. కామాంధులపట్ల కన్నెర్ర చేసిండు. మానవ సంబంధాలను, కుటుంబ విలువలను, దానగుణం ఆవశ్యకతను తెలిపారు. ప్రకృతి ప్రకోపాన్ని, అమ్మ ప్రేమను, రాజకీయ నాయకుల మోసాన్ని, రైతన్నల కష్టాలు మొదలగు అనేక విషయాలను అందంగా మణిపూసల్లో కూర్చారు. వీటిని చదివాక కొందరిలోనైన మంచి వైపు, మానవత్వం వైపు ఆలోచించే మార్పు వస్తుందనే తాపత్రయంతో రచన గావించారు. వడిచర్ల సత్యం రూపొందించిన మణిపూసల కవితా ప్రక్రియలో అనునిత్యం కవితాధారను కురిపిస్తున్న సుకవి అవుసలి వీరబ్రహ్మం కలం నుండి ఇలాగే మరెన్నో సామాజిక ప్రయోజనాన్ని చేకూర్చే కవిత్వం జాలువారాలని ఆశిస్తూ.... అభినందనలు!

"బ్రహ్మరాతలు" పుస్తకం వెల. 30/- రూ. ప్రతులకు: అవుసలి వీరబ్రహ్మం , సెల్. 6309118965.

**సమీక్షకులు: కందుకూరి భాస్కర్,**
**94415517188.**

## ఈ ఓటు గాలి ఎటు వీచునో

గాలివాన ఉరుములు మెరుపులతో
ప్రకృతి విలయతాండవం చేసినట్లు
ఎన్నికల ప్రచారం సాగింది
నేటితో ముగింపు
అన్నీ విన్నాయి చెవులు
పగటివేషగాళ్ళు కనుమరుగైనారనుకుంటే
రంగులు మార్చే రాజకీయాలు
ఆలోటు తీర్చాయి

ఉసరవెల్లి రంగులు మార్చి
పరిసరాలతో మిళితమై
తన ఉనికిని దాచి క్రిమికీటకాలను
సులువుగా వేటాడటానికి
సృష్టిప్రదాత ఇచ్చిన వెసులుబాటు

మనకున్న గొప్ప విద్య మాట మార్చడం
అదీ ఎవరో గల్లీ నాయకులు కాదు
రాజకీయ ఉద్దండులే

ఆశయాలకు తిలోదకాలిచ్చి
భిన్నధృవాలు ఏకమవ్వడం
గెలుపు లక్ష్యంగా నింగిలో చందమామను చేతిలో
పెడతామని వాగ్దానాలు చేయడం


వాగ్దానాల తీపిమాటల రుచులు
ప్రజావీధుల్లో ఘుమ ఘుమ లాడాయి
కులాల కంపు బలే ఇంపుగా మారింది
మతాలే పెట్టుబడిగా ఓటు వ్యాపారం
వసంతంలో కొత్త చిగుర్లువేసే చెట్లలా
పచ్చ పచ్చగా వ్యాపించినట్లుంది

చెరసాలలో బందీయైన ఖైదీలు
విడుదలైన చందాన
బీరువాల్లో బందీయైన నల్లధనం మాత్రం
స్వేచ్ఛగా నడి వీధుల్లో నృత్యంచేసింది
ఓటు నోటు బలేదోస్తులై
చెట్టాపట్టాలేసుకొని తిరుగుతూ
ప్రజాస్వామ్యపు కుండ చిల్లు బడి
నిజాయితీ నీరు కారిపోగా
మురికినీటితో నిండిపోయింది ఆ కుండ
మనం మురికినీరు తాగక తప్పదు

ఫ్లాష్ బ్యాక్ మెమరీ మనది
నిన్న తిట్టిన నోర్లే
నేడు పొగడ్తలతో ముంచుతుంటే
చేతులు చప్పట్లుకొట్టినా
చెవులు ఆలకించినా కళ్ళుతిలకించినా
మానవత్వం విలువలు మంటకలిసిపోయి
దహించుకపోతుంటే
కులాలకతీతంగా మతాలమాలిన్యం అంటక
ఆలోచించే మనసున్న ప్రతి మనసు
ఈ రాజకీయ రంకు చూసి
మనసు అచేతనంగా మారి అవిటిదై
అవ్యక్తపు కన్నీటిచుక్కలతో
తన మలిన్నాన్ని కడిగివేసుకొని
సమాజపు మార్పుకోరుతూ
శూన్యంలో చూస్తూ ఉండిపోకుండా
ఆవేదన అక్షరమై ప్రతిబింపచేయడం
తప్ప ఏమిచేయగలం
చూద్దాం ఓటు గెలుస్తుందో నోటు గెలుస్తుందో

**డా వి.డి.రాజగోపాల్**
**9505690690**

## పల్లా జాతీయ కవితా పురస్కారం -2024 ఫలితాలు




పల్లా జాతీయ కవితా పురస్కారం -2024 ఫలితాలను వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులో యువసాహితి వ్యవస్థాపక అధ్యక్షుడు డా.పల్లా కృష్ణ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లా బడగాం గ్రామానికి చెందిన కంచరాన భుజంగరావు రచించిన కవితా సంపుటి "నీటిగింజల పంట" ఈ ఏడాది పురస్కారానికి ఎంపికయినట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు వరుసగా ఆరు సంవత్సరాలుగా ఒక ఉత్తమ కవితా సంపుటికి బహుమతి సత్కారం అందిస్తూ వస్తున్నామని, "నీటిగింజల పంట" కవితా సంపుటి ఈ వరుసలో ఏడవదని ఆయన తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తెలుగేతర ప్రాంతాలకు చెందిన తెలుగు కవులు కూడా ఈ పురస్కారానికి పోటీ పడ్డారని, గట్టిపోటీ మధ్య న్యాయ నిర్ణేతలు "నీతిగింజల పంట"ను విజేతగా ఎంపిక చేసారని చెప్పారు. జూన్ మొదటి వారంలో ప్రొద్దుటూరులో బహుమతి సత్కారం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి పోటెత్తాలి

మే13పోలింగ్ రోజు
హాలీడే కాదు
ప్రజాస్వామ్య హోలీడే
పోలింగ్ బూతులోకి
ఓటర్లు పోటెత్తాలి
ప్రజాస్వామ్య స్ఫూర్తిని
చాటాలిజి
ఓటుతో ప్రభుత్వాన్ని
నిర్మించాలి
మార్పు మాటల్లో కాదు
ఓటు వేసి మార్పు చూడాలి
ఓటుతో మార్పు తీర్పుకు
నీవే అగ్రేసరుడివి కావాలి
ఓటుతో శాసననిర్మాతను
ఆదేశించాలి
బుల్లెట్ కంటె బ్యాలెట్
బలమైంది
ఓటు పవర్ ను చాటాలి
ఓటుతో ఐదేళ్ల అభివృద్ధిని
నిర్దేశించాలి
ఓటుతో జాతి తల
రాతను మార్చు
మంచి నాయకత్వాన్ని
ఏర్చి కూర్చు
నయా వంచకులకు
తెరదించు
దేశ రక్షణ భద్రత
జాతి ఉజ్వల
భవిష్యత్తుకుజి
ఓటెయి
ఓటుతో విధ్వంస
విచ్ఛిన్న పాలనకు
పాడాలి చరమ గీతం
ఓటు కావాలి ప్రగతికి
దారి దీపం
ఓటుతో పంచవర్ష
ప్రగతికి బాటలు వేయాలి
ఓటు విలువైన ఆయుధం
ఓటు విలువ తెలుసుకో
దేశ ప్రగతిని మార్చుకో
ఓటేయడం మానవద్దు
ఓటరు రాజకీయ పార్టీల
ఉచితాల ఊబిలో పడక
విజ్ఞతతో ఆలోచించు
సమర్థులను గెలిపించు
ప్రచార ఆర్భాటాల మధ్య
ప్రశాంతంగా ఆలోచించు
నిర్భయం ఓటెయ్యాలి
మేలెంచి మంచి వారిని
ఎన్నుకోవాలి
రాజ్యాంగ హక్కును
వృధా చేయవద్దు
ప్రలోభాలకు లొంగకు
అనర్హులకు ఓటు వేయకు
అభ్యర్థుల కుల మతాలు
కాదువారి అభిమతాలు
ముఖ్యం
నీ చూపుడు వేలితో
శాసించు
నోటుకు ఓటును
అమ్ముకోకు


నీవు వేసే ఓటు
దేశ ప్రగతికి మెట్టు
విజ్ఞతతో ఆలోచించు
సమర్థులు గెలిపించు
ప్రజాసేవకులను
ఎన్నుకో
అభ్యర్థి ఏ పార్టీ
వాడని కాదు
ఏ పాటి వాడో చూడు
ఎన్నుకుంటే
వెలగబెట్టడం కాదు
ఇప్పటిదాక ఏమి
చేశాడో చూడు
నీ ఓటు
నేరచరితులపైజి
కావాలి వేటు
బూతులుజి
మాట్లాడేజి
నాయకులకుజి
పోలింగ్
బూతులోనేజి
ఓటుతో బుద్ధి
చెప్పండి
పార్టీ ఫిరాయించిన
వారినిజి
ఓటుతో
ఓడించండి
నీతి నిజాయితీ
పరులకుజి
పట్టం కట్టండి
చట్టం చేయని పని
ఓటర్లే
చేయాలిజి
పిరాయింపుల
స్వామ్యాన్నిజి
ఓటుతో
అడ్డుకోవాలి
ప్రగతి పురోగతిని
కోరుకోజి
పల్లెల్లో పోలింగ్ జోరు
పట్నాలలో నగరాలలో
పోలింగ్ బేజారు
ఓటర్లు ఎండ వాన
సెలవు పేరున
పోలింగుకు దూరం
కావద్దుజి
అసమర్థ
అవినీతి
నాయకులనుజి
ఎన్నుకోవద్దు
ఓటర్లు నిర్లిప్తత
నిరాశను వీడాలి
పోలింగ్
బూతుకు వెళ్ళాలి
ప్రజాస్వామ్య పండుగలో
ఓటుతో సందడి చేయాలి
ప్రజాస్వామ్య స్ఫూర్తిని
ప్రపంచ దేశాలకు చాటాలి
మంచి నాయకున్ని ఎన్నుకో
ప్రజాస్వామ్య విజయానికై
సాగిపో

**నేదునూరి కనకయ్య**
**9440245771**

## బంధాల కోసం తపించే కథలు

మనుషుల మధ్య క్రమంగా మాయమౌతున్న అనుబంధాలు మానవజీవనసంక్షోభానికి దారితీస్తున్నాయి. ఆ సంక్షోభం మనుషులు చేజేతులా తెచ్చుకుంటున్నదే. అనుబంధం నిత్యం పల్లవించే పత్రహరితం. ఇప్పుడు ఆ పత్రహరితాన్ని కోల్పోయి జీవనోధ్యానాలు మోడువారిపోతున్నాయి. వాటిని అవేదనల శిశిరాలే ఆవహించేస్తున్నాయి. అనుబంధాలు పైకి కనిపించే కృత్రిమత్వపు ప్లాస్టిక్ పూలైపోతున్నాయి. సంస్కృతి, సంప్రదాయాల నేపథ్యంలో ఒకప్పుడు కళకళలాడిన కుటుంబబంధాలు నేడు పెరిగిపోతున్న జీవనవేగం, ధనదాహం, ప్రపంచీరకణల ప్రభావంతో కునారిల్లుతున్నాయి. మనిషి ఇప్పుడు మండువేసంగి లాంటి సంపాదనలో సతమతమైపోతూ పండువెన్నెల లాంటి అనుబంధానికి దూరమైపోతున్నాడు. ఆ అనుబంధాల అన్వేషణలో, మమకారాల చినుకులు రాలక ఆనందాల హరివిల్లులు కనిపించని కుటుంబాలు మళ్లీ అనుబందాలతో కళకళలాడాలనే తపనతో ఖమ్మంకు చెందిన సాహితీ బృందావన విహార వేదిక ఆధ్వర్యంలో కథలపోటీ నిర్వహించి అందులోనుంచి ఎంచుకున్న 36 కథలతో ఆ వేదిక అధ్యక్షురాలు, వర్తమాన రచయిత్రి శ్రీమతి నెల్లుట్ల సునీత తన సంపాదకత్వంలో వెలువరించిన కథల సంపుటి 'నేటి అనుబంధాలు'.

'సమాజం సాంకేతిక అభివృద్ధి సొగసులు అందుకొని ముందుకు ప్రయాణిస్తోంది. ఇది ఆహ్వానించదగ్గ పరిణామమే కానీ సాంకేతిక మాయలో పడి మానవ సంబంధాలను దూరం చేసుకుంటున్నాడు'%‰% ఇందులోని ఒక కథలో సాగే ఈ వాక్యాల సారాంశమే రెండు రాష్ట్రాలకు చెందిన రచయితల ఈ కథలకన్నిటికీ కేంద్రబిందువు. మనుషులు కోల్పోతున్న తమ వూరి మమకారాన్నీ, ఆ వూరి మట్టిపరిమళాన్నీ ఆక్కడ వీచే అయినవాళ్ల ఆత్మీయతాసమీరాల్ని ఈ కథలు స్పృశించాయి. పలు కథలు బాల్యజ్ఞాపకాల్ని మన మనసుల్లో నింపుతాయి. కన్నవారి మమకారపు నోస్టాల్జియాలోకి మనల్ని పంపుతాయి. విదేశాల్లో స్థిరపడిపోయిన పిల్లల ఆత్మీయతల్ని కోల్పోయిన తల్లిదండ్రుల ఆవేదనలోని వివిధ పార్శ్వాలను ఈ కథలు చిత్రించాయి. వారి ఎదురుచూపుల్లోని ఎన్నో ప్రశ్నలను మనముందు నిలిపి మనల్ని ఆలోచనలకు గురిచేస్తాయి. కన్నప్రేమ బాధ్యతారాహిత్యాన్ని చూపిస్తే అనుబందాల పరిమళాలద్దే పెంచిన ప్రేమ, తన మనవడు ప్రమాదంలో చనిపోయాడని తెలియని బామ్మ అతనిపట్ల వల్లమాలిన ప్రేమతో ఉత్తరాలు రాస్తూనే వుంటే అతని మరణవార్త తెలిసినా కూడా ఆమెకు చెప్పకుండా ఆ ఉత్తరాల్ని పోస్టు చేసే పోస్టుమన్ ఔదార్యం, ఆత్మీయుల్ని కోల్పోయినప్పుడు పరితపించే ముందుతరంవారి ప్రేమదాహంతో పోల్చలేని నేటితరం ధనదాహం, తన పెంపకంలో కుమార్తెపై తాను చూపిన నిర్లక్ష్యమే ఆ తరువాత తాను గారాబంగా పెంచిన కొడుకులో చూసి పశ్చాత్తాపపడే తండ్రికి కుమార్తె అందించే అనుబంధపు మాధుర్యం, కష్టపడి కొడుకుల్ని చదివించి విదేశాలకు పంపిస్తే ప్రాణాపాయస్థితిలో చికిత్స పొందే తన భార్యను చూడడానికి రాని వారి నిర్లక్ష్యానికి గుణపాఠంగా తన ఆస్తిని గ్రంథాలయానికి, వ్యవసాయక్షేత్రానికి కేటాయిస్తూ వీలునామా రాసిన తండ్రి సమయస్ఫూర్తి... ఇవన్నీ ఈ కథలకు వస్తువులయ్యాయి. 'ప్రకృతి ఒడిలో మానసికప్రశాంతత వుందనేరోజు, ఆధునిక మనిషి అర్థం చేసుకునేరోజు వస్తుందని నా మనసు చెబుతుంది. పల్లెప్రశాంతత కోసం పరితపించే రోజులు వస్తాయి. బంధాలు అనుబంధాలు మాత్రమే శాశ్వతమని, మనిషి తన గురించి తనే మరచిపోయి పరుగులు తీసి సంపాదించిన భౌతిక ఆస్తులు అశాశ్వతమని గుర్తిస్తాడు' అనే కొండంత ఆశతో ఈ కథలన్నీ సాగుతాయి.




నేడు అనుబంధాలు సాంకేతికరంగును పులుముకొని కుటుంబసభ్యుల మధ్య ఏవిధంగా, ఎంత కృత్రిమంగా చోటుచేసుకుంటున్నాయో ఒక కథలోని సన్నివేశం ఇలా చెబుతుంది... 'సంక్రాంతి పండగ దగ్గరకు వచ్చేస్తోంది. పిల్లలు వస్తారని ఆశతో ఎదురు చూస్తున్నారు మాష్టారు, సావిత్రమ్మలు. ఇంతలో పెద్దోడు నుంచి ఫోన్ వచ్చింది. నాన్నగారూ కొత్త ప్రాజెక్టులో బిజీగా వున్నాను. సంక్రాంతికి రావడం లేదు. ఆ రోజు జూమ్ మీటింగు ఏర్పాటు చేస్తాను. కొంతసేపు సరదాగా గడుపుదాం. సరేనాన్నా అంటూ మాష్టారు ఫోన్ పెట్టేశారు. కొంతసేపటి తరువాత చిన్నోడు ఫోన్ చేసి నాన్నగారూ నాకు వీలు కుదరడం లేదు. స్కైప్ యాప్ లో ఆ రోజు కొంతసమయం గడుపుదామని చెప్పాడు. సరే అంటూ ఫోన్ పెట్టేసాడు. పాప గూగుల్ మీటింగ్ లో కలుద్దామని చెప్పింది. ఏమన్నారండీ పిల్లలు అని అడుగుతేంది సావిత్రమ్మ. జూమ్ గుగుల్ మీటింగ్, స్కైప్ యాప్ లలో కొంతసేపు గడుపుదామని చెబుతున్నారు. సాంకేతికతను వినియోగించమని చెప్తున్నారు ఇంజనీర్లు కదా. సావిత్రమ్మ మౌనంగా వుండిపోయింది'.... ఈ సన్నివేశం అనేక కుటుంబాల్లో మమకారరాహిత్యంతో, స్మశానవైరాగ్యంతో గడిపే ముసలి తల్లిదండ్రుల జీవనస్థితికి సాక్షీభూతంగా నిలుస్తుంది. ఈ కథలు మనిషితనాన్ని కోల్పోతున్న మనిషికి పలు హెచ్చరికలు చేస్తాయి. రక్తసంబంధాల్లోని రమ్యతను తెలియజేస్తాయి. మనుషుల మధ్య ఆత్మీయతావారధులు నిర్మించుకోవాలని హితబోధ చేస్తాయి. మన మట్టివాసనను మనకు గుర్తుచేస్తాయి. కొత్తరచయతల్ని ప్రొత్సహించే దిశగా సాహితీబృందావన విహార వేదిక ఈ కథాసంపుటిని తీసుకురావడం అభినందనీయం.

నేటి అనుబంధాలు, (కథాసంకలనం), పుటలు 141, వెల రూ.150
సంపాదకురాలు, నెల్లుట్ల సునీత, 7989460657

**– డాక్టర్ కొత్వాలు అమరేంద్ర : 9177732414 )**

# పెరిగిన బంగారం, వెండి ధరలు

బంగారం కొనాలని అనుకొనేవారికి బ్యాడ్ న్యూస్.. నిన్నటి ధరలతో పోలిస్తే ఈరోజు స్వల్పంగా ధరలు పెరిగాయి.. తులం బంగారం పై 10 రూపాయలకు పెరగ్గా, అలాగే వెండి ధర కిలో పై 100 రూపాయలకు పైగా పెరిగింది.. ఈరోజు హైదరాబాద్ లో బంగారం 22 క్యారెట్ల ధర రూ. 66,150, 24 క్యారెట్ల ధర రూ.72,160 వద్ద కొనసాగుతుంది. అలాగే కిలో వెండి ధర రూ. 91,300 వద్ద ఉంది.. ఈరోజు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..

ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.67,560 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.73,860 ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,150 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.73,700 ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,710 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.73,860. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ..67,710 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.73,860 గా ఉంది. హైదరాబాద్లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.67,560, 24క్యారెట్ల గోల్డ్ ధర రూ.73,700 లుగా ఉంది. మిగిలిన అన్ని రాష్ట్రాల్లో ఇవే ధరలు కొనసాగుతున్నాయి..

ఇక వెండి విషయానికొస్తే.. బంగారం తగ్గితే , వెండి భారీగా తగ్గింది .. చెన్నై లో 91,300 ముంబైలో 87,800, ఢిల్లీలో 87,800, బెంగుళూరు లో 87,100, అదే విధంగా హైదరాబాద్ లో 91,300 వద్ద కొనసాగుతుంది.. మరి రేపు మార్కెట్ లో ధరలు ఎలా ఉంటాయో చూడాలి..



## సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ నికర లాభం 56%

సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ మార్చి త్రైమాసికంలో సంవత్సరానికి 56.4% నికర లాభం రూ. 61 కోట్లకు చేరుకుంది, నికర వడ్డీ ఆదాయంలో 29% విస్తరణ మద్దతు ఉంది. 271 కోట్ల వద్ద. కీలక వ్యాపారాలపై నిరంతర దృష్టి పెట్టడం ద్వారా వృద్ధి నడపబడుతుంది, అంటే ఇన్క్లూజివ్ ఫైనాన్స్, కమర్షియల్ వెహికల్ మరియు ఎల్ఏపి వికాస్ లోన్ పోర్ట్ఫోలియో రూ. 2,600 కోట్ల ను అధిగమించింది, గత ఆర్థిక సంవత్సరం కంటే 118% వృద్ధిని ప్రదర్శిస్తోంది.వికాస్ లోన్, ఇది గ్రాడ్యుయేట్ గ్రూప్ లోన్ కస్టమర్ల కోసం వ్యక్తిగత రుణ ఉత్పత్తి, ఇప్పుడు ఇన్క్లూజివ్ ఫైనాన్స్ పోర్ట్ఫోలియోలో 53% పైగా ఉంది. బ్యాంక్ చెల్లింపులు 2023లో ₹5,083 కోట్ల నుండి2024లో ₹6,919 కోట్లకు పెరిగాయి, ఇది యోవై ప్రాతిపదికన 36.1% వృద్ధి చెందింది, వికాస్ లోన్ మరియు కమర్షియల్ వెహికల్ లోన్ల వృద్ధికి గణనీయంగా దోహదపడ్డాయి. సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎండి- సిఈఓ బాస్కర్ బాబు ఇలా అన్నారు:2024 అడ్వాన్సులు, డిపాజిట్లు మరియు అన్ని రంగాలలో వృద్ధితో బ్యాంక్కు మంచి సంవత్సరం అని పంచుకోవడానికి మేము సంతోషిసున్నాము. లాభదాయకత అనేది కీలకమైన వ్యాపారాలపై దృష్టి సారించడం ద్వారా నడపబడుతుంది, అంటే ఇన్క్లూజివ్ ఫైనాన్స్, కమర్షియల్ వెహికల్ మరియు లాప్ వికాస్ లోన్ పోర్ట్ఫోలియో రూ. 2,600 కోట్లను అధిగమించింది. గ్రాడ్యుయేట్ గ్రూప్ లోన్ కస్టమర్ల కోసం వ్యక్తిగత రుణ ఉత్పత్తి అయిన వికాస్ లోన్, ఇప్పుడు ఇన్క్లూసివ్ ఫైనాన్స్ పోర్ట్ఫోలియోలో 53% పైగా ఉంది, ప్రధానంగా మైక్రో-లెండర్గా మారడం మా వ్యూహం. తక్కువ-ఆదాయ కుటుంబాల కోసం ఇప్పటికే ఉన్న భౌగోళిక ప్రాంతాలకు లోతుగా వెళ్లడం మరియు మా కస్టమర్లకు సంపూర్ణ బ్యాంకింగ్ సేవలను అందించడం కొనసాగించడం మా ప్రధాన వ్యూహాన్ని సాధించడంలో కీలకమైనదని అన్నారు.

## 2025లో జపాన్ను దాటనున్న భారత్!



నాలుగో ఆర్థిక శక్తిగా భారత్ నిలువనుందన్న నీతీ ఆయోగ్ సీఈవో అమితాబ్ కాంత్

అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో 2025 నాటికి ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక శక్తిగా భారత్ నిలువనుందని నీతీ ఆయోగ్ సీఈవో అమితాబ్ కాంత్ అంచనా వేశారు. స్థూల ఆర్థిక సూచీల సానుకూలతలను చూస్తుంటే వచ్చే ఏడాదిలోనే జపాన్ను అధిగమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రికార్డు స్థాయి జీఎస్టీ వసూళ్లు, గడిచిన మూడు త్రైమాసికాల్లో జీడీపీ వృద్ధి స్థిరంగా ఉండటం, ట్రేడింగ్ కోసం 27 దేశాలు భారత్ కరెన్సీని ఉపయోగించడం, ద్రవ్యోల్బణ స్థాయి నిర్వహణ పరిధిలోనే ఉండటం అనేవి సానుకూల అంశాలుగా నీతీ ఆయోగ్ సీఈవో పేర్కొన్నారు. స్టీల్, సిమెంట్, ఆటోమొబైల్ తయారీ రంగాలతోపాటు డిజిటల్ మౌలిక సదుపాయాల్లోనూ మనదేశం అగ్రగామిగా కొనసాగుతుండటం కలిసొచ్చే అంశాలని అన్నారు. వీటితోపాటు రిజర్వు బ్యాంకు ఆర్థిక పరపతి విధానం కూడా దోహదపడుతుందన్నారు.ప్రపంచంలో శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలో అమెరికా, చైనా, జర్మనీ, జపాన్లు తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఐదో స్థానంలో కొనసాగిన బ్రిటన్ను.. 2022లో భారత్ అధిగమించింది. దశాబ్ద కాలం క్రితం 11వ స్థానంలో ఉన్న భారత్.. గణనీయ వృద్ధి రేటుతో దూసుకెళ్తోంది. ప్రస్తుతం మన దేశ జీడీపీ 3.7 ట్రిలియన్ డాలర్లుగా ఉన్నట్లు అంచనా.

## ప్రాపర్టీ మార్కెట్ వృద్ధి చెందుతోంది



ప్రాపర్టీ మార్కెట్ వృద్ధి చెందుతోంది. అది భూమి, ఇళ్లు లేదా వాణిజ్య ఆస్తులు అయినా అన్ని రకాల స్థిరాస్తుల ధరలు పెరుగుతున్నాయి. నివాస ప్రాపర్టీలు అంటే ఇళ్లు, ఫ్లాట్లు అద్దె ద్వారా ఆదాయం పెరుగుదలను చవిచూశాయి. ముఖ్యంగా ఢిల్లీ-ఎన్సిఆర్, ముంబై , బెంగళూరు వంటి మెట్రో నగరాల్లో.. ఇది అద్దెదారుల సమస్యలను పెంచింది. అద్దె ఆదాయం అంటే ఏమిటో తెలుసుకుందాం. అద్దె ఆదాయం ఎంత పెరిగింది? పెరుగుతున్న అద్దె ఆదాయం ఇంటి యజమానులను, అద్దెదారులను ఎలా ప్రభావితం చేస్తుంది? అద్దె ఆదాయం అనేది ఆస్తిలో పెట్టుబడిపై వార్షిక రాబడి. ఆస్తిని కొనుగోలు చేసిన ధరతో పోల్చితే దానిపై మీరు ఎంత అద్దె ఆదాయాన్ని పొందవచ్చో ఇది సూచిస్తుంది.

సరళంగా చెప్పాలంటే అద్దె ఆదాయం, ఆస్తిలో పెట్టుబడిపై అద్దె ద్వారా వచ్చే ఆదాయాన్ని చూపుతుంది. ఇది ఆస్తి పనితీరుకు సూచిక. రెండు రకాల అద్దె ఆదాయలు ఉన్నాయి. స్థూల అద్దె ఆదాయలు, నికర అద్దె ఆదాయలు అద్దె ఆదాయలు పెరుగుతున్నట్టు అంచనా ఉంది.

### దేశంలో ఈవీల జోష్..

## గత నెలలో భారీగా పెరిగిన విక్రయాలు



పెట్రోల్, డీజిల్, సిఎన్జికార్లతో పాటు భారతీయ వాహనాలు ఎలక్ట్రిక్ వాహనాలకు కూడా డిమాండ్ భారీగా పెరిగింది. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఫాడా) విడుదల చేసిన నివేదిక ప్రకారం ఏప్రిల్ 2024లో దేశవ్యాప్తంగా ఎన్ని కార్లు విక్రయించబడ్డాయి. గత నెలలో ఏ కంపెనీ ఎన్ని ఎలక్ట్రిక్ కార్లను విక్రయించింది?

ఎఫ్ఏడిఏవిడుదల చేసిన నివేదిక ప్రకారం ఏప్రిల్ 2024లో మొత్తం 7413 యూనిట్ల ఎలక్ట్రిక్ కార్లు విక్రయించబడ్డాయి. ఏడాది ప్రాతిపదికన ఈ పెరుగుదల 22.79 శాతం. కానీ నెలవారీ ప్రాతిపదికన, గత నెలలో దాదాపు 22 శాతం తక్కువ ఎలక్ట్రిక్ వాహనాలు విక్రయించబడ్డాయి. ఏప్రిల్ 2023లో దేశవ్యాప్తంగా 6039 యూనిట్ల ఎలక్ట్రిక్ వాహనాలు విక్రయించగా మార్చి 2024 నాటికి ఈ సంఖ్య 9503 యూనిట్లుగా ఉంది. ఏప్రిల్ 2024లో టాటా మోటార్స్ సంఖ్యలో ఎలక్ట్రిక్ కార్లను విక్రయించింది. గత నెలలో కంపెనీ మొత్తం 4956 యూనిట్లను విక్రయించింది. ఏడాది ప్రాతిపదికన కంపెనీ 10.04 శాతం వృద్ధిని కలిగి ఉంది. కానీ మార్చితో పోలిస్తే అమ్మకాలు 9.25 శాతం తక్కువ. టాటా మోటార్స్ పోర్ట్ఫోలియోలో టియాగో, పంచ్, నెక్సాన్, టిగోర్ వంటి ఎలక్ట్రిక్ కార్లు ఉన్నాయి.

బ్రిటిష్ కార్ల తయారీ సంస్థ ఎంజి భారత మార్కెట్లో కామెట్ మరియు జెడ్ఎస్ ఈవిలను కూడా అందిస్తుంది. గత నెలలో కంపెనీ మొత్తం 1203 యూనిట్ల ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించింది. అమ్మకాల పరంగా, టాటా తర్వాత ఎంజి మోటార్స్ రెండవ స్థానంలో నిలిచింది. ఏడాది ప్రాతిపదికన కంపెనీ 24.71 శాతం వృద్ధిని సాధించింది. గత ఏడాది ఫిబ్రవరిలో ఎంజి మోటార్స్ 350 యూనిట్ల ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించింది.

మహీంద్రా ఎక్స్యువి 400 భారతీయ మార్కెట్లో ఎలక్ట్రిక్ ఎస్యువిగా కూడా అందించబడుతుంది. కంపెనీ యొక్క ఏకైక ఎలక్ట్రిక్ ఎస్యువి ఏప్రిల్ 2024లో 629 యూనిట్లను విక్రయించింది. ఏప్రిల్లో ఈ ఎస్యూవీ 537 యూనిట్లు అమ్ముడయ్యాయి. చైనీస్ ఎలక్ట్రిక్ కార్ కంపెనీ బివైడి కూడా ఏప్రిల్ 2024లో భారతదేశంలో 138 ఎలక్ట్రిక్ యూనిట్లను విక్రయించింది. ఇదే కాలంలో కంపెనీ 164 యూనిట్లను విక్రయించింది. సిట్రోయెన్ భారత మార్కెట్లో ఎలక్ట్రిక్ కార్ సెగ్మెంట్లో వాహనాలను కూడా విక్రయిస్తోంది. గత నెలలో కంపెనీ 128 యూనిట్లను విక్రయించింది. గత ఏడాది ఇదే కాలంలో కంపెనీ 240 యూనిట్లను విక్రయించింది. ఎఫ్ఏడీఏ నివేదిక ప్రకారం, మెర్సిడెస్ బెంజ్ 128 యూనిట్లు, హ్యుందాయ్ 85, బిఎండబ్ల్యూ 54, వోల్వో 38, కియా 20, ఆడి 11, పోర్షే 8 మరియు ఇతర కంపెనీలు 17 యూనిట్ల ఎలక్ట్రిక్ వాహనాలు విక్రయించబడ్డాయి.

# అపోలో టైర్స్ నుంచి అపోలో విరాట్ టైర్ ఆవిష్కరణ

ఆటోమోటివ్ టైర్ టెక్నాలజీలో అగ్రగామిగా ఉన్న అపోలో టైర్స్, సమకాలీన రైతుల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన 'అపోలో విరాట్' టైర్ యొక్క కొనసాగుతున్న విజయాన్ని వేడుక జరుపుకుంటుంది. అపోలో విరాట్ టైర్లు అసమానమైన సామర్థ్యం మరియు మన్నికకు వాగ్దానం చేస్తాయి, వ్యవసాయ నిబంధనలను పునర్నిర్వచించటానికి సిద్ధంగా ఉన్నాయి.అధునాతన డబుల్ గ్రిప్ టెక్నాలజీ మరియు విప్లవాత్మకమైన లగ్ డిజైన్ను కలిగి ఉన్న అపోలో విరాట్ టైర్లు విభిన్నమైన వ్యవసాయ పరిస్థితులను తట్టుకోగల రీతిలో సాటిలేని ట్రాక్షన్ను అందిస్తాయి. ఈ వినూత్న లక్షణాలు టైర్ యొక్క దీర్ఘాయువును పెంచడమే కాకుండా సరైన పనితీరును కూడా నిర్ధారిస్తాయి, రైతులు ఉన్నతమైన దిగుబడులు సాధించడానికి మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి వీలు కల్పిస్తాయి.

అపోలో విరాట్ టైర్ను నేటి ప్రగతిశీల రైతులకు నమ్మకమైన తోడుగా ప్రదర్శించే రీతిలో ఆకర్షణీయమైన




టెలివిజన్ వాణిజ్య ప్రకటనను అపోలో టైర్స్ అందిస్తుంది. ఆధునిక వ్యవసాయం యొక్క మార్గదర్శక సారాంశానికి ప్రతీకగా నిలిచిన 'విరాట్' వెనుక ఉన్న రహస్యాన్ని వెలికితీసేందుకు ఒక ఉత్సాహభరితమైన జర్నలిస్ట్ అన్వేషణను ప్రారంభించడాన్ని కథనం అనుసరిస్తుంది. డ్రోన్-సహాయక పంట పర్యవేక్షణ నుండి అత్యాధునిక నీటిపారుదల వ్యవస్థల వరకు ఆధునిక సాంకేతికతల శ్రేణిని చూసిన ఆమె , ఆధునిక పొలాల ద్వారా ప్రయాణిస్తున్నప్పుడు ఆమె ఉత్సుకత మరింత తీవ్రమవుతుంది.

క్లైమాక్స్ శక్తివంతమైన ట్విస్ట్ను వెల్లడిస్తుంది: విరాట్ అనేది రైతు పేరు కాదు, అపోలో విరాట్ టైర్ల ద్వారా పురోగతి మరియు మార్పు యొక్క స్వరూపం. ఈ వెల్లడి రైతులను ఆవిష్కరణలను స్వీకరించడానికి మరియు వ్యవసాయంలో పరివర్తనాత్మక మార్పును అందించడంలో అపోలో విరాట్ టైర్ల యొక్క కీలక పాత్రను నొక్కి చెబుతుంది. ఆకర్షణీయమైన దృశ్యాల ద్వారా, విరాట్ టైర్ రైతులను గ్రాకి ఎలా శక్తివంతం చేస్తుందో తెలుపడం తో పాటుగా వ్యవసాయ పద్ధతులలో సమర్థత మరియు పరివర్తన యొక్క భవిష్యత్తు వైపు నడిపిస్తుంది. ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలో వృద్ధి చెందాలని కోరుకునే రైతుల యొక్క స్థిరమైన భాగస్వామిగా విరాట్ టైర్తో వ్యవసాయ భూభాగంలో ఆవిష్కరణ మరియు పురోగతిని అపోలో టైర్స్ కొనసాగిస్తోంది.

# అమ్మకు బాదం పప్పులను బహుమతిగా ఇవ్వండి



మన జీవితంలో తల్లుల అమూల్యమైన సహకారాన్ని జరుపుకోవడానికి ఒక్క రోజు సరిపోదు . సంరక్షకులుగా, తల్లులు ఎల్లప్పుడూ తమ ఆరోగ్యం కంటే మన ఆరోగ్యానికే ప్రాధాన్యత ఇస్తారు. ఈ మదర్స్ డే నాడు వారి ఆరోగ్యం మరియు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వారి నిస్వార్థ ప్రయత్నాలను గుర్తించడానికి ఒక అవకాశం లభిస్తుంది. మీ తల్లికి ఎంపిక చేసిన బాదం పప్పును బహుమతిగా ఇవ్వడం ఆమె మంచి ఆరోగ్యాన్ని నిర్ధారించడానికి ఒక ఆలోచనాత్మక మార్గం. బాదంపప్పులు మొత్తం ఆరోగ్యంకు తోడ్పడే కొన్ని ముఖ్యమైన పోషకాలను కలిగి ఉన్నాయి. అవి మదర్స్ డేకి బాదం పప్పును ఆదర్శవంతమైన బహుమతి ఎంపికగా చేస్తాయి. బాదంపప్పులో ప్రోటీన్, జింక్, మెగ్నీషియం, ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్ మరియు విటమిన్ ఇ ఉన్నాయి. సమతుల్య ఆహారంలో భాగంగా కొన్ని బాదంపప్పులను రోజూ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగ్గా నియంత్రించడం, హృదయనాళ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, చర్మ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం మరియు బరువు నిర్వహణలో సహాయం చేయడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించవచ్చు.

బాలీవుడ్ నటి మరియు సెలబ్రిటీ సోహా అలీ ఖాన్ మాట్లాడుతూ, తర తరాల నుండి నా కుటుంబంలో బాదం అనేది ఒక సంప్రదాయం, మా అమ్మ తెలివికి ధన్యవాదాలు. నా కుటుంబ ఆహారంలో కూడా అవి స్థిరంగా ఉండేలా చూసుకుంటున్నాను. నా డైట్లో బాదంపప్పును చేర్చుకోవడం వల్ల నా చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా షూట్ రోజులలో నన్ను శక్తివంతంగా మరియు చురుకుగా ఉంచుతుంది. ఈ మదర్స్ డే రోజున తల్లులకు బాదంపప్పును బహుమతిగా ఇవ్వడం సరైన గుర్తింపు అని నేను నమ్ముతున్నాను అని అన్నారు.

ఫిట్నెస్ మరియు సెలబ్రిటీ శిక్షకురాలు, యాస్మిన్ కరాచీవాలా మాట్లాడుతూ, ఫిట్నెస్ ఔత్సాహికురాలిగా, బాదం వంటి ఆరోగ్యకరమైన ఆహారాలతో మీ శరీరాన్ని పోషించడం యొక్క ప్రాముఖ్యతను నేను నొక్కి చెబుతాను. కాపర్, జింక్, ఫోలేట్, ఐరన్, విటమిన్ ఇ, మెగ్నీషియం మరియు ఫాస్ఫరస్ వంటి 15 ముఖ్యమైన పోషకాలతో నిండిన బాదం పలు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అదనంగా, అవి ప్రోటీన్ యొక్క గొప్ప మూలం. ఆరోగ్యం మరియు సంరక్షణకు ప్రతీకగా మదర్స్ డేకి బాదంపప్పులు ఖచ్చితంగా ఆలోచించదగిన బహుమతిగా నిలుస్తాయని నేను భావిస్తున్నాను అని అన్నారు.

# రూ.59కే రోజుకు 1 జీబీ డేటా బిఎస్ఎన్ఎల్ 2 కొత్త ప్రీపెయిడ్ ప్లాన్లు!




ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారతీయ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) రెండు కొత్త ప్రీ పెయిడ్ ప్లాన్లు అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్లాన్లలో ఒకటి డేటా వోచర్ కాగా.. మరొకటి వ్యాలిడిటీ పొడగింపు ప్లాన్. ఈ రెండు ప్లాన్ల ధరలు వరుసగా రూ. 58, రూ. 59 గా ఉన్నాయి. డేటాతో పాటు అన్లిమిటెడ్ కాలింగ్ అవకాశం కల్పిస్తోంది. బీఎస్ఎన్ఎల్ సిమ్ వినియోగదారులకు ఈ ప్లాన్లు ఎంతగానో ఉపయోగపడతాయని టెలికాం వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో ప్లాన్ల ప్రయోజనాలు సహా ఇతర వివరాలు తెలుసుకుందాం.

రూ.58 ప్లాన్.. : బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న రూ. 58 ప్లాన్ అనేది ఒక డేటా వోచర్. అంటే ఈ ప్లాన్ ప్రయోజనాలు పొందాలంటే కచ్చితంగా ఒక యాక్టివ్ బేస్ ప్లాన్ ఉండాలి. ఈ ప్లాన్ వ్యాలిడిటీ 7 రోజులుగా ఉంది. ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకోవడం ద్వారా రోజుకు 2 జీబీ డేటా లభిస్తుంది. అలాగే పూర్తి డేటా అయిపోయిన తర్వాత వేగం 40 కేబీపీఎస్ కు తగ్గుతుంది.

రూ.59 ప్లాన్.. : రూ. 59 ప్లాన్ అనేది వ్యాలిడిటీ పొడగింపు ప్లాన్. ఈ ప్లాన్ వ్యాలిడిటీ ఏడు రోజులుగా ఉంది. ఇందులో రోజుకు 1 జీబీ డేటా లభిస్తుంది. అన్ లిమిటెడ్ వాయిస్ కాలింగ్ ఉంటుంది. అయితే, ఎస్ఎంఎస్ ప్రయోజనాలు ఇందులో ఉండవని గుర్తుంచుకోవాలి. అయితే, ఈ ప్లాన్ల ధరలు పరిశీలిస్తే రోజుకు రూ. 8.43 వరకు పడుతోంది. ఇతర నెట్ వర్కులతో పోలిస్తే ఇది కాస్త ఎక్కువే అని చెప్పవచ్చు. వ్యాలిడిటీ ఎక్కువగా ఉన్న ప్లాన్లు చాలా తక్కువగా లభిస్తున్నాయి. అయితే, ఈ రెండు ప్లాన్లు అత్యవసర సమయంలో డేటా కోసం లేదా వ్యాలిడిటీ పెంచుకునేందుకు ఉపయోగపడనున్నాయి.

మరోవైపు.. బీఎస్ఎన్ఎల్ ఈ ఏడాది 2024, ఆగస్టులో దేశ వ్యాప్తంగా 4 జీ సేవలను ప్రారంభించనుందని అధికారిక వర్గాలు ఇటీవలే వెల్లడించాయి. ఆత్మనిర్భర్ విధానానికి అనుగుణంగా 4 జీ సేవలకు పూర్తిగా స్వదేశీ టెక్నాలజీని ఈ కంపెనీ ఉపయోగించనుంది. ప్రయోగాత్మక దశలో 700 నుంచి 2,100 మెగా హెర్జ్ స్పెక్ట్రమ్ బ్యాండ్ లో రూపొందించిన 4జీ నెట్ వర్క్ లో 40 - 45 ఎంబీపీఎస్ డేటా వేగాన్ని నమోదు చేసినట్లు బీఎస్ఎన్ఎల్ అధికారులు తెలిపారు. త్వరలోనే ఈ సేవలు అందుబాటులోకి వస్తే బీఎస్ఎన్ఎల్ కస్టమర్ బేస్ సైతం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అయితే అన్ని ప్రైవేట్ నెట్ వర్క్లు 5 జీ ప్రారంభిస్తుండగా.. బీఎస్ఎన్ఎల్ 4జీ ప్రారంభించడంపై విమర్శలు వస్తున్నాయి.

### కింగ్స్ కార్నర్ స్టోన్ ఇంటర్నేషనల్ కాలేజీతో

# ఆర్ఎంఐటి వర్సిటీ భాగస్వామ్యం

హైదరాబాద్: కింగ్స్ కార్నర్స్టోన్ ఇంటర్నేషనల్ కాలేజీ తో ఆర్ఎంఐటి వర్సిటీ భాగస్వామ్యం చేసుకుంది. ఈ సందర్భంగా ఆ విద్యా సంస్థల ప్రతినిధులు ప్రొఫెసర్ అభిజిత్ మణి, నికోల్ ఆర్విన్, ప్రొఫెసర్ రాజారామన్ ఏరి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉన్నత విద్యా ప్రయాణం కోసం భారతదేశం నుండి ఆస్ట్రేలియాకు సజావుగా మారడానికి వీలు కల్పిస్తున్నాయన్నారు. రెండు సంస్థలు ఢిల్లీలోని ఆస్ట్రేలియన్ హైకమిషన్లో 2016లో ఆస్ట్రేలియన్ బదిలీ కార్యక్రమాన్ని సహకరించడానికి




అందించడానికి ఒక ఒప్పందంపై సంతకం చేశాయన్నారు. ఇది విద్యార్థులకు అసమానమైన విద్యావకాశాలను అందించే లక్ష్యంతో డైనమిక్ పాత్వే ప్రోగ్రామ్గా అభివృద్ధి చెందిందన్నారు. ప్రతినిధి బృందం మెల్బోర్న్ క్యాంపస్లో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలు సహాయ సేవలపై విలువైన అంతర్దృష్టులను అందించింది. విద్యాపరంగా వృత్తిపరంగా విద్యార్థుల విజయాన్ని పెంపొందించడంలో ఆర్ఎంఐటి యొక్క నిబద్ధతను తెలియజేశారు.

# తారుమారైన లెక్కలు మార్కెట్లకు రూ.10 లక్షల కోట్లు నష్టం

లోక్ సభ ఎన్నికలు నాలుగో విడత దగ్గరపడుతున్న వేళ మార్కెట్లను నష్టాల్లోకి నెట్టేస్తోంది. ఎన్నికల ఫలితాల అంచనాలు మార్కెట్లను అతలాకుతలం చేస్తున్నాయి. భారత స్టాక్ మార్కెట్లపై లోక్సభ ఎలక్షన్స్ వేడి మబ్బులు కమ్ముకున్నాయి. ఈ క్రమంలో ఈక్విటీ మార్కెట్లలో ఓలటాలిటీ అధికమైంది. దీంతో దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న వేళ ఫలితాల అంచనాల ప్రభావం మార్కెట్లలో కనిపిస్తోంది. ఈ క్రమంలో కేవలం వారం రోజుల వ్యవధిలో దేశీయ స్టాక్ మార్కెట్లు రూ.10 లక్షల కోట్ల భారీ నష్టాన్ని చవిచూశాయి. ఎన్నికల ఫలితాల తర్వాతి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పెట్టుబడిదారులు నిర్ణయాలు తీసుకుంటున్నారు.

ఈ క్రమంలో బీఎస్ఈ మిడ్ క్యాప్ సూచీ 3 శాతం, బీఎస్ఈ స్మాల్ క్యాప్ సూచీ 4 శాతం మేర నష్టపోయాయి. అలాగే మార్కెట్లో పెట్టుబడిదారుల సంపద ఏకంగా రూ.10 లక్షల కోట్ల మేర ఆవిరైపోయింది. ప్రస్తుతం దేశీయ స్టాక్ మార్కెట్లలో కొనసాగుతున్న అనిశ్చితికి ఎన్నికల ఫలితాల అంచనాలే కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. వాస్తవానికి ప్రస్తుత లెక్కల ప్రకారం ఆయా పార్టీలకు భారీ సీట్లు వస్తాయనే అంచనాలు మార్కెట్ కుదుపులకు కారణమవుతున్నాయి. వాస్తవానికి ఆయా పార్టీలు సర్వేల ద్వారా ఆశించిన ఫలితాలు వస్తాయా అనే దానిపై చర్చ జరుగుతోంది. దేశీయ ఫండమెంటల్స్, గ్లోబల్ క్యూస్పై దృష్టి సారించడంతో ఎన్నికల అనంతరం మార్కెట్లలో విక్రయాలు స్వల్పకాలికంగా ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికన్ మార్కెట్లలో కనిపించే ట్రెండ్లకు అనుగుణంగా మార్కెట్ పుంజుకోవచ్చని వారు అంచనా వేస్తున్నారు. వాస్తవానికి నాలుగో త్రైమాసిక ఫలితాల్లో అనేక ముఖ్యమైన కంపెనీలు తమ ఆదాయాలను మార్కెట్ అంచనాలకు మించి నమోదు చేసిన సంగతి తెలసిందే. దీనికి తోడు ఈ ఏడాది అమెరికా వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే ఊహాగానాలు, మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, చమురు ధరలు, యూఎస్ డాలర్ బలం వంటి అంశాలు కూడా మార్కెట్ డైనమిక్లను ప్రభావితం చేస్తున్నాయి.

వాస్తవానికి గడచిన వారంలో బీఎస్ఈలో నమోదిత కంపెనీల సంయుక్త మార్కెట్ విలువ రూ.396.6 లక్షల కోట్లకు క్షీణించింది. సూచీలోని 500 షేర్లలో దాదాపు 350 కంపెనీల షేర్ల విలువ దాదాపు 1 నుంచి 25 శాతం మధ్యలో క్షీణతను నమోదు




చేశాయి. అలాగే మార్కెట్ అస్థిరతలను సూచించే ఇండియా విక్స్ సూచీ ఈ వారం ఏకంగా 26 శాతం పెరిగింది. ఎన్నికల ఫలితాల అంచనాలతో పరిస్థితులు పూర్తిగా తలకిందులయ్యాయని ఎమ్కే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్లోని లీడ్ ఎకనామిస్ట్ మాధవి అరోరా పేర్కొన్నారు.

ప్రస్తుతం భారతదేశంలో లోక్ సభ ఎన్నికలు 7 విడతల్లో జరుగుతున్న సంగతి తెలిసిందే. వీటి ఫలితాలు జూన్ 4న ప్రకటించనున్నారు. అయితే ఈ సారి ఎన్నికల్లో దేశవ్యాప్తంగా పోలింగ్ శాతం తక్కువగా ఉండటం, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అనాసక్తిగా ఉండటం మార్కెట్లో పెట్టుబడిదారులను అప్రమత్తం చేసింది. అయితే మార్కెట్లు ప్రస్తుతం మెజారిటీపై ఎక్కువ దృష్టిని సారించారు. ప్రస్తుత ప్రభుత్వం తన రిఫామ్స్ కొనసాగించాలంటే అందుకు కీలకమైనది మెజారిటీ అని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అలాగే విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు వారంలో 5 ట్రేడింగ్ దినాల్లో రూ.16,000 కోట్లు విలువైన తమ పెట్టుబడులను విక్రయించటం పరిస్థితులకు అద్దం పడుతోంది.

## ఓటు వేస్తే... వండర్లా టిక్కెట్లపై 20% తగ్గింపు

హైదరాబాద్ : ఓటింగ్ ఆవశ్యకత పట్ల అవగాహన కల్పించటం లో భాగంగా , భారతదేశంలోని అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్కు అయిన వండర్లా హాలిడేస్ లిమిటెడ్, తాము ఓటు వేసినట్లుగా ఎన్నికల అధికారులు వేసే సిరా గుర్తును చూపించే కస్టమర్లకు తమ హైదరాబాద్ పార్కు టిక్కెట్లపై 20% తగ్గింపును అందిస్తామని ప్రకటించింది. వండర్లా హైదరాబాద్ పార్కో 2024 మే 13, 14 15 తేదీల్లో ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ బుకింగ్లకు ఈ ఆఫర్ వర్తిస్తుంది. ఆఫర్ను పొందేందుకు, పార్క్ ప్రవేశ ద్వారం వద్ద సిరా వేసిన వేలును చూపవలసి ఉంటుంది.




ఈ కార్యక్రమం గురించి వండర్లా హాలిడేస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అరుణ్ చిట్టిలపిల్లి మాట్లాడుతూ, బాధ్యతగల పౌరులుగా, ఓటు వేయడం మన కర్తవ్యం. ఓటు వేయమని వ్యక్తులను ప్రోత్సహించడంలో ఈ కార్యక్రమం మేము వేసిన అతి చిన్న అడుగు అని వండర్లా వద్ద మేము గట్టిగా నమ్ముతున్నాము అని అన్నారు.

## కియారా అద్వానీతో మింత్రాసి క్యాంపెయిన్



ప్రముఖ ఫ్యాషన్, బ్యూటీ మరియు లైఫ్స్టైల్ ఇ-కామర్స్ డెస్టినేషన్లలో ఒకటైన మింత్రా, భారతీయ నటి కియారా అద్వానీ నటించిన ట్రెండ్ ఐఆర్ఎల్ (నిజ జీవితంలో) అనే కొత్త బ్రాండ్ క్యాంపెయిన్ను విడుదల చేశామని ప్రకటించింది. ఈ క్యాంపెయిన్ నిజ-జీవిత ట్రెండ్సెట్టర్లతో వేడుక ఆచరిస్తుండగా, వారు మింత్రా నుంచి వారి ట్రెండింగ్ ఫ్యాషన్తో వారి చుట్టూ ఉన్న వారిని మరింత ఫ్యాషన్గా ఉండేలా ప్రేరేపిస్తుంది. వారిని ట్రెండ్ ఇన్ రియల్ లైఫ్కి మారేందుకు అవకాశం కల్పిస్తూ, తాజా ట్రెండ్లకు అంతిమ గమ్యస్థానంగా బ్రాండ్ స్థానాన్ని పటిష్టం చేస్తుంది. క్యాంపెయిన్లో భాగంగా, కియారా ప్లాట్ఫారమ్లో అందుబాటులో ఉన్న మహిళల జాతి మరియు పాశ్చాత్య దుస్తులలో విస్తృత శ్రేణి ట్రెండ్లను ప్రదర్శిస్తూ రెండు చిత్రాలలో నటించారు.

ప్లాట్ఫారానికి బ్రాండ్ అంబాసిడర్గా మింత్రాతో కియారా నిరంతర అనుబంధాన్ని కలిగి ఉన్నారు. ఆమె బ్రాండ్ నైతికత మరియు ఫ్యాషన్ ట్రెండ్సెట్టర్గా ఆమె హోదా నుంచి ఉద్భవించింది. చాలా మందికి స్ఫూర్తిదాయకంగా ఉండే తన స్థిరమైన ఫ్యాషన్ సెన్స్, ఆమె నిజ జీవితంలో ట్రెండ్కి అనుగుణంగా ప్రతి ఒక్కరినీ శక్తివంతం చేయాలనే క్యాంపెయిన్ ప్రధాన సందేశంతో సజావుగా సర్దుబాటు చేస్తుంది.

## గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ఆర్థిక ఫలితాల వెల్లడి

గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మార్చి 31, 2024తో ముగిసిన నాల్గవ త్రైమాసికం మరియు పూర్తి సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ కార్యకలాపాల ద్వారా ఏకీకృత ఆదాయాలు నాల్గవ త్రైమాసికం 24లో రూ. 2,134 కోట్లు. 2023 నాల్గవ త్రైమాసికం లో 2,095 కోట్లు గా ఉంది. గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బి. ఎస్. యాదవ్ మాట్లాడుతూ 2022-23 ఆర్థిక ఏడాది కంటే లాభదాయకతలో బలమైన పెరుగుదల పరంగా 2023-34 ఆర్థిక సంవత్సరం గోద్రెజ్ ఆగ్రోవెట్కు మంచి అంచనా వేసింది. లాభదాయకతలో ఈ పెరుగుదల ప్రధానంగా దేశీయ పంటల సంరక్షణ వ్యాపారం యొక్క అసాధారణ పనితీరు, డెయిరీ వ్యాపారం యొక్క నిర్మాణాత్మక మలుపులు, పశుగ్రాసంలో మార్కెట్ వాటా లాభాలు మరియు మా పౌల్ట్రీ వ్యాపారంలో బ్రాండెడ్ ఉత్పత్తులలో పెద్ద లాభాలందుకున్నట్టు తెలిపారు. మా వెజిటబుల్ ఆయిల్స్ వ్యాపారంలో, 2023 రికార్డు గరిష్ట స్థాయిలను అధిగమించి, 2024 సమయంలో సాధారణీకరించబడిన తక్కువ తుది ఉత్పత్తి ధరలు, 2023తో పోలిస్తే తక్కువ సెగ్మెంట్ మార్జిన్లకు దారితీశాయి.

ఆస్టెక్ లైఫ్సైన్సెస్ కోసం, 2024 ఒక సవాలుగా ఉండే సంవత్సరం, ఎందుకంటే ఇది తీవ్రమైన డిమాండ్-సప్లయ్ అసమతుల్యతతో తీవ్రంగా ప్రభావితమైంది, దీని ఫలితంగా దాని కీలకమైన ఎంటర్ప్రైజ్ ఉత్పత్తులకు సంబంధించి ప్రతిఫలం లేని సాక్షాత్కారాలు వచ్చాయన్నారు.

### 59% ఘోస్ట్ షాపింగ్ సెంటర్ల పెరుగుదల

## నైట్ ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్

ముంబై : నైట్ ఫ్రాంక్ ఇండియా యొక్క తాజా నివేదిక, 'థింక్ ఇండియా థింక్ రిటైల్ 2024 - షాపింగ్ సెంటర్ మరియు హై స్ట్రీట్ డైనమిక్స్ 29 నగరాల్లో, సుమారు 13.3 మిలియన్ చదరపు అడుగుల (మి. చదరపు అడుగుల) రిటైల్లో తక్కువ పనితీరు గల రిటైల్ ఆస్తులు గణనీయంగా పెరిగాయి. షాపింగ్ సెంటర్ స్థలం 'ఘోస్ట్ షాపింగ్ సెంటర్' గా వర్గీకరించబడింది. ప్రైమ్ మార్కెట్లలో 2022 నుండి గ్రాస్ లీజబుల్ ఏరియా వారీగా ఘోస్ట్ షాపింగ్ సెంటర్లో సంవత్సరానికి () 59% పెరుగుదల ఉంది, అయితే 2023 చివరి నాటికి 64 షాపింగ్ సెంటర్లకు మారిన షాపింగ్ సెంటర్ల సంఖ్య 2022లో 57 కంటే ఎక్కువ. ఘోస్ట్ షాపింగ్ కేంద్రాల పెరుగుదల ఫలితంగా, నైట్ ఫ్రాంక్ ఇండియా 2023లో రూ 67 బిలియన్ లేదా 798 మిలియన్ల అమెరికన డాలర్ల విలువను కోల్పోవచ్చని అంచనా వేసింది. నైట్ ఫ్రాంక్ ఇండియా తన తాజా నివేదిక, థింక్ ఇండియా థింక్ రిటైల్ 2024- షాపింగ్ సెంటర్ అండ్ హై స్ట్రీట్ డైనమిక్స్ అక్రాస్ 29 సిటీలలో, హై స్ట్రీట్లు 2023లో సగటున చదరపు అడుగులకు (చదరపు అడుగులు) 370 డాలర్లని ఆర్జిస్తున్నాయని పేర్కొంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి 29 నగరాల్లోని 58 హై స్ట్రీట్లలో సంభావ్య వినియోగం దాదాపు 3 బిలియన్ల అమెరికన్ డాలర్లు ఉంటుందని నివేదిక అంచనా వేసింది. ప్రతి చదరపు మీటరు ప్రాతిపదికన హై స్ట్రీట్లలో సంభావ్య వినియోగం 29 నగరాల్లోని కార్యాచరణ షాపింగ్ కేంద్రాలను 238% మించిపోయింది, ప్రధానంగా కొన్ని వర్గాలలో అధిక వర్తక సాంద్రత కారణంగా అధిక వీధుల్లో మాత్రమే మంచి ధర ఉంటుంది.

## ఎస్1 ఎక్స్ స్కూటర్ల డెలివరీలను ప్రారంభించిన ఓలా ఎలక్ట్రిక్



బెంగళూరు : ఓలా ఎలక్ట్రిక్ ఈరోజు దేశవ్యాప్తంగా పలు నగరాల్లో సరికొత్త ఎస్1 ఎక్స్ శ్రేణి డెలివరీలను ప్రారంభించినట్లు ప్రకటించింది. మూడు బ్యాటరీ కాన్ఫిగరేషన్లలో ప్రారంభించబడింది - 2 కిలో వాట్, 3కిలోవాట్ మరియు 4కిలో వాట్, ఎస్1 ఎక్స్ విభిన్న శ్రేణి అవసరాలతో వినియోగదారులను అందిస్తుంది మరియు రూ 69,999 (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమయ్యే ధరలతో కంపెనీ మాస్-మార్కెట్ విభాగంలోకి ప్రవేశించింది. సరసమైన ధర పాయింట్లు, అదనపు ఖర్చు లేకుండా 8-సంవత్సరాల/80,000 కిమీ పొడిగించిన బ్యాటరీ వారంటీతో పాటు, ఎస్1 ఎక్స్స్కూటర్లను ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న అత్యంత ఆకర్షణీయమైన ఈవి ప్రతిపాదనలలో ఒకటిగా మార్చింది. ఈ సందర్భంగా ఓలా ఎలక్ట్రిక్ టెక్నాలజీస్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అన్షుల్ ఖండేల్వాల్ మాట్లాడుతూ, ఎస్1 ఎక్స్తో, ఈవీల స్వీకరణను ప్రభావితం చేసే కీలకమైన అడ్డంకులలో ఒకటిగా మేము అధిక ముందస్తు ఖర్చులను తొలగిస్తాము. మాస్-మార్కెట్ పోర్ట్ఫోలియోలోకి మా ప్రవేశం మా లక్ష్య కస్టమర్ బేస్ను విస్తృతం చేయడంలో మాకు సహాయపడుతుంది, పెరుగుతున్న ప్రస్తుత మరియు సంభావ్య 2 వాట్స్ వినియోగదారులు భారతదేశం యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈవీ ల్యాండ్స్కేప్లో చేరడానికి వీలు కల్పిస్తుంది. స్థోమత, యాక్సెసిబిలిటీ మరియు యాజమాన్య సౌలభ్యం అనేవి ఎస్1 ఎక్స్ను ఆకర్షణీయమైన ప్రతిపాదనగా మార్చే ముఖ్య లక్షణాలు అని వివరించారు.

# కర్ణాటక మాజీ సీఎం ఎస్ఎం కృష్ణ ఆరోగ్యం విషమం



బెంగళూరు... కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ రాజకీయ నేత ఎస్ఎం కృష్ణ ఆరోగ్యం విషమించింది. 92 ఏళ్ల ఎస్ఎం కృష్ణ ఏప్రిల్ 29న స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయనను కుటుంబసభ్యులు మర్నాడు ఏప్రిల్ 30న బెంగళూరులోని మణిపాల్ హాస్పిటల్లో చేర్పించారు. తీవ్ర శ్వాసకోశ ఇన్ఫెక్షన్తో ఆయన బాధపడుతున్నట్టు వైద్యులు నిర్ధారించారు. అప్పటి నుంచి ఆయనకు చికిత్స కొనసాగుతుండగా... శనివారం ఆయన పరిస్థితి విషమించింది. దీంతో మాజీ ముఖ్యమంత్రిని వైద్యులు ఐసీయూకి తరలించారు. ఎస్ఎం కృష్ణ ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోన్న వైద్యులు.. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. మాజీ సీఎం కోలుకుంటున్నారని పేర్కొన్నారు.ణిపాల్ హాస్పిటల్ పల్మనాలజీ విభాగం చీఫ్ కన్సల్టెంట్ డాక్టర్ సత్యన్నారాయణ మైసూర్తోపాటు క్రిటికెట్ కేర్ విభాగం చీఫ్ డాక్టర్ సునీల్ కారంత్ నేతృత్వంలోని వైద్యుల బృందం ఆయనకు చికిత్స కొనసాగిస్తోంది. మాజీ సీఎం కృష్ణ త్వరగా కోలుకోవాలని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆకాంక్షించారు.

కర్ణాటక ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, గవర్నర్గా ఎస్ఎం కృష్ణ బాధ్యతలు నిర్వర్తించారు. అక్టోబరు 11, 1999 నుంచి మే 28, 2004 వరకూ కర్ణాటక సీఎంగా ఉన్న ఆయన.. బెంగళూరును దేశ ఐటీ హబ్గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడే పలు అంతర్జాతీయ సంస్థలు బెంగళూరులో తమ కార్యకలాపాలు ప్రారంభించాయి. ఐటీ రాజధానిగా బెంగళూరు గుర్తింపు పొందడానికి ఈయనే కారణం.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్లో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. యూపీఏ-2 హయాంలో 2009 నుంచి 2012 వరకు విదేశాంగ మంత్రిగా ఉన్నారు.

అంతకు ముందు 2004 నుంచి 2008 వరకూ మహారాష్ట్ర గవర్నర్గా సేవలందించారు. అయితే, 2017లో కాంగ్రెస్తో తనకు దాదాపు 50 ఏళ్ల అనుబంధాన్ని ముగింపు పలికి బీజేపీలో చేరారు. గతేడాది క్రియాశీల రాజకీయాల నుంచి వైదొలిగారు.

# నేడు నాలుగో విడత పోలింగ్



- 10 రాష్ట్రాలలో 96 లోక్ సభ స్థానాలకు పోలింగ్
- ఏపీలో 175 అసెంబ్లీ సీట్లు, ఒడిశాలో 25 అసెంబ్లీ సీట్లకు ఎన్నికలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల అధికారులు
- తెలంగాణలో పోలింగ్ సమయం పెంపు
- అవినీతి, నిరుద్యోగం, పేట్రేగిన ధరలపై జనం తీర్పు ఇచ్చే ఆస్కారం

న్యూఢిల్లీ.. లోక్సభ ఎన్నికల్లో కీలక ఘట్టమైన నాలుగో విడత పోలింగ్కు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పది రాష్ట్రాల్లో 96 ఎంపీ సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. నేడు జరగనున్న ఈ దశలో మొత్తం 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 96 లోక్సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ (25), తెలంగాణ (17), బిహార్ (5), జార్ఖండ్ (4), మధ్యప్రదేశ్ (8), మహారాష్ట్ర (11), ఒడిశా (4), యూపీ (13), పశ్చిమ బెంగాల్ (8), జమ్మూ కశ్మీర్లో శ్రీనగర్ ఒక సీటుకు పోలింగ్ జరగనుంది. 1717 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ప్రతి పార్లమెంటులో సగటున 18 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 1.92 లక్షల పోలింగ్ కేంద్రాల్లో 17.7 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 85 ఏళ్లు దాటిన ఓటర్లు12.49 లక్షలు ఉండగా, 19.99 లక్షల మంది దివ్యాంగ ఓటర్లు ఉన్నారు. ఏపీలో 175 అసెంబ్లీ సీట్లు, ఒడిశాలో 25 అసెంబ్లీ సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో పోలింగ్ సమయం పెంచడంతో ఉదయం ఏడు నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ ప్రక్రియలో 19 లక్షల మంది సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రక్రియలో 364 మంది అబ్జర్వర్లను నియమించారు. 1016 అంతర్రాష్ట్ర సరిహద్దులు, 121 అంతర్జాతీయ సరిహద్దులలో ఈసీ నిఘా ఏర్పాటు చేసింది. పోలింగ్ కేంద్రాల వద్ద నీళ్లు, షెడ్, టాయిలెట్స్, ర్యాంప్స్ ఏర్పాటు చేశారు.లోక్సభ ఎన్నికల నాలుగో దశలో 10 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 96 స్థానాలకు ప్రచారం శనివారంతో ముగిసింది. అవినీతి, నిరుద్యోగం, పేట్రేగిన ధరలకు తోడు అదానీ, అంబానీల నుంచి కాంగ్రెస్కు టెంపోల కొద్దీ నల్లధనం తరలింపు ఆరోపణలు, దక్షిణాది భారతీయులు ఆఫ్రికన్లలా కనిపిస్తారన్న శ్యామ్ పిట్రోడా జాత్యహంకార వ్యాఖ్యానాలు, అయ్యర్ పాక్ అణుబాంబు మాటలపై బీజేపీ, కాంగ్రెస్ పరస్పర దూషణలు నాలుగోదశ ప్రచారానికి మరింత వేడిని అందించాయి. నాలుగోదశలో పోలింగ్ జరుగుతున్న ఈ 96 స్థానాల్లో 2019 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 40 చోట్ల విజయం సాధించింది. ఐదో దశ మే 20న, ఆరో దశ మే 25న, ఏడో దశ జూన్ ఒకటిన జరగనున్నాయి. అన్నింటికీ కౌంటింగ్ జూన్ 4వ తేదీన చేపడతారు. ఒడిశాలో లోక్సభ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు నాలుగుదశల్లో జరగనున్నాయి. వీటిలో తొలి దశలో 28 స్థానాలకు సంబంధించిన ప్రచారం సైతం శనివారమే ముగిసింది. నాలుగో విడత బరిలో ప్రముఖులు వీరే.. ఉత్తరప్రదేశ్లోని కనౌజ్ నియోజకవర్గం నుంచి సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ పోటీ చేస్తున్నారు. బెంగాల్లోని కృష్ణానగర్ నుంచి బీజేపీ అభ్యర్థి అమృతా రాయ్పై తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మహువా మొయిత్రా పోటీ చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్లోని బహరంపూర్లో టీఎంసీ అభ్యర్థి, భారత మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అధిర్ రంజన్ చౌదరి హోరాహోరీగా తలపడుతున్నారు. ఈ స్థానం నుంచి నిర్మల్కుమార్ను బీజేపీ పోటీకి దింపింది. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ బిహార్లోని బెగుసరాయ్ నుంచి పోటీ చేస్తున్నారు. కేంద్ర మంత్రి, జార్ఖండ్ మాజీ సీఎం అర్జున్ ముండా ఖుంతీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. శత్రుఘ్న సిన్హా పశ్చిమ బెంగాల్లోని అసన్సోల్ నుంచి టీఎంసీ తరఫున పోటీ చేస్తున్నారు.

# పోలింగ్ కేంద్రానికి వీటిని తీసుకెళ్లొద్దు..!



దేశంలో లోక్సభ ఎన్నికల నాలుగో దశ పోలింగ్మే 13న జరగనుంది. ఈ నేపథ్యంలో దేశంలో 10 రాష్ట్రాల్లోని 96 స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ దశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని అన్ని నియోజకవర్గాల్లో ఒకే దశలో ఓటింగ్ జరగనుంది. ఏపీలోని 175 నియోజకవర్గాలకు అసెంబ్లీ ఎన్నికలు కూడా రేపే జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రేపు జరగబోయే ఎన్నికలకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తిచేశారు. ఇక, ఎక్కడెక్కడో ఉన్నవారంతా ఓటువేసేందుకు తమ గ్రామాలకు వచ్చేసారు. అయితే, పోలింగ్ రోజున ఓటువేసేందుకు కొన్ని వస్తువులను తీసుకెళ్లకూడదు. వీటిని పోలింగ్ కేంద్రంలో నిషేదించడం జరిగింది. అవెంటో చూసేద్దాం. ఓటు వేయడానికి వెళ్లేవారు. మొబైల్ ఫోన్, కెమెరా వంటివి తీసుకెళ్లకూడదు. ఓటు హక్కును వినియోగించుకోవడానికి వెళ్లేవారు పోలింగ్ కేంద్రానికి మొబైల్ ఫోన్, కెమెరా, ఇయర్ ఫోన్లు వంటి వాటిని తీసుకెళ్లకూడదు. ఎందుకంటే, పోలింగ్ బూత్ లోపలికి వీటిని తీసుకెళ్లడంపై నిషేదం విధించారు. కాబట్టి వీటిని ఇంట్లోనే ఉంచి వెళ్లడం ఉత్తమం. ఒకవేళ ఎవరైనా పొరపాటున తీసుకెళ్లినా, ఆ మొబైల్ ఫోన్ను ఆఫ్ చేయడం మంచిది. లేదంటే పోలింగ్ కేంద్రంలో ఉన్న భద్రతా సిబ్బందికి, పోలింగ్ సిబ్బందికి ఆ వస్తువులను ఇవ్వాల్సి ఉంటుంది. ఓటింగ్ కేంద్రంలో మీ ప్రాంతంలోని బిఎల్ఓలు క్యాంపింగ్లో ఉంటారు. వారికైనా సరే మీరు తెచ్చిన పరికరాలను ఇచ్చేయొచ్చు. లేదంటే రాజకీయ పార్టీల ఏజెంట్ల దగ్గరైనా మీ మొబైల్ ఫోన్, కెమెరా వంటివి భద్రపరుచుకోవచ్చు అంతేగానీ, ఈ వస్తువులను తీసుకొని పోలింగ్ బూత్లోకి ప్రవేశించకూడదు. ఒకవేళ అలా తీసుకెళ్లిన పక్షంలో మీ దగ్గర ఉన్నవస్తువులను సెక్యూరిటీ సిబ్బంది స్వాధీనం చేసుకుంటారు. చాలామంది ఓటర్లు పోలింగ్ కేంద్రం ఎక్కడ ఉందో తెలియక చాలా ఇబ్బందులు పడుతుంటారు. ఈ సమస్యలు ఓటింగ్పై తీవ్ర ప్రభావం చూపుతోందని గుర్తించిన ఈసీ డిజటల్ ఓటర్ స్లిప్పులకు శ్రీకారం చుట్టింది. ఓటర్ స్లిప్పుల్లో క్యూఆర్ కోడ్ను ముద్రించింది. దీన్ని స్కాన్ చేయడం వల్ల మన పోలింగ్ కేంద్రం వివరాలు తెలుస్తాయి. పోలింగ్ కేంద్రానికి వెళ్లాలో రూట్ కూడా గూగుల్ మ్యాప్ సాయంతో చూపిస్తుంది. ఈ డిజిటల్ స్లిప్పుల్లో కర్నాటక ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగినట్లు తెలుస్తోంది.

# 10 గ్యారంటీలతో అరవింద్ కేజ్రీ'వార్'



న్యూఢిల్లీ... ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కాంలో అరెస్ట్ అయ్యి, మధ్యంతర బెయిల్పై తీహార్ జైలు నుంచి విడుదలైన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. తాజాగా ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే 10 గ్యారంటీలను ప్రకటించారు కేజ్రీవాల్. ఆదివారం ఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆప్ జాతీయ కన్వీనర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 24 గంటల విద్యుత్, ఉచిత విద్య , ఢిల్లీకి పూర్తి రాష్ట్ర హోదాతో సహా పలు హామీలను ఇచ్చారు. భారత సరిహద్దు వెంబడి చైనా ఆక్రమించుకున్న భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు. తాను జైలులో ఉన్నందున ఈ పది హామీల ప్రకటన ఆలస్యమైందని కేజ్రీవాల్ అన్నారు. దేశంలో ఇంకా ఎన్నికలు మిగిలి ఉన్నాయన్నారు. ఈ హామీలపై తాను ఇతర ఇండియా కూటమి భాగస్వాములతో చర్చించలేదని.., అయితే ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండదని కేజ్రీవాల్ అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీలు అమలయ్యేలా చూస్తానని హామీ ఇస్తున్నానని కేజ్రీవాల్ అన్నారు.

**అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించిన 10 హామీలు ఇవే:**

**ఉచిత విద్యుత్ హామీ:** దేశవ్యాప్తంగా మొదటి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తో 24 గంటల విద్యుత్ సరఫరా

**విద్యకు భరోసా:** అందరికీ ఉచిత విద్యనందించే ఏర్పాట్లు చేస్తామని, ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.

**ఆరోగ్యానికి గ్యారంటీ:** ప్రైవేట్ ఆసుపత్రులతో సమానంగా ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పిస్తాం

**చైనా నుంచి భూసేకరణకు హామీ:** భారతదేశం భూమిని చైనా నుంచి విముక్తి చేయాలి, సైన్యానికి స్వేచ్ఛా హస్తం ఇస్తాం

**అగ్నివీర్ పథకానికి ముగింపు గ్యారంటీ:** నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రారంభించిన అగ్నివీర్ పథకం రద్దు చేస్తాం

**ఎంఎస్పి హామీ:** రైతులు పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తాం

**రాష్ట్ర హోదా హామీ:** కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న ఢిల్లీకి రాష్ట్ర హోదా

**ఉపాధి హామీ:** ఏటా రెండు కోట్ల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేశాం

**అవినీతికి వ్యతిరేకంగా హామీ:** అవినీతిపరులకు సురక్షితమైన స్వర్గధామాన్ని అందించే విధానాన్ని తొలగిస్తామని, అవినీతి నుంచి దేశాన్ని విముక్తి చేస్తాము

**జీఎస్టీపై హామీ:** వస్తువులు, సేవల పన్ను సరళీకృతం చేయడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరుగుతుంది.

# పోలింగ్కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- ఎన్నికల విధుల్లో 73,414 మంది సివిల్ పోలీసులు
- 164 కేంద్ర బృందాలతో బందోబస్తు
- డీజీపీ రవి గుప్తా



హైదరాబాద్... సోమవారం జరగనున్న పోలింగ్కు భారీ భద్రతా ఏర్పాట్లు చేశామని తెలంగాణ డీజీపీ రవి గుప్తా తెలిపారు. 73,414 మంది సివిల్ పోలీసులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. 50 మంది తెలంగాణ స్పెషల్ పోలీసు విభాగాలు పాల్గొంటాయని ఆయన అన్నారు.

తెలంగాణలో జరగనున్న పోలింగ్కు మొత్తం 164 కేంద్ర బృందాలతో బందోబస్తు నిర్వహిస్తున్నామని డీజీపీ రవి గుప్తా తెలిపారు. తమిళనాడు నుంచి 3 స్పెషల్ ఆర్మ్డ బృందాలు బందోబస్తులో భాగమవనున్నాయని తెలిపారు. ఇక ఇతర రాష్ట్రాల నుంచి 7 వేల మంది హోంగార్డులు ఎన్నికల బందోబస్తులో పాల్గొంటారని తెలంగాణ డీజీపీ స్పష్టం చేశారు.

ఇక సోమవారం తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 17 ఎంపీ స్థానాల బరిలో మొత్తం 525 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. అటు నామినేషన్లలోనూ తెలంగాణ రికార్డు సృష్టించింది. నాలుగో విడుత ఎన్నికల్లో భాగంగా తెలంగాణతో పాటు మొత్తం 10 రాష్ట్రాల్లో 96 ఎంపీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలోని 17 స్థానాలకు 1488 నామినేషన్లు వచ్చాయి.

పోలింగ్ నేపథ్యంలో ఇవ్వాళ ఉదయం 7 గంటల నుంచే డీజీపీ కార్యాలయంలో కమండ్ కంట్రోల్ రూం అందుబాటులోకి వచ్చిందని డీజీపీ రవి గుప్తా స్పష్టం చేశారు. పోలింగ్ ముగిసి, ఈవీఎంలన స్ట్రాంగ్ రూంల్లోకి సేఫ్ గా తరలించేంతవరకు కమాంబ్ కంట్రోల్ రూం నిరంతరంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఇక పోలీస్ సిబ్బంది కోసం కమ్యూనికేషన్ నెట్వర్క్ ఏర్పాటు చేశామని డీజీపీ తెలిపారు.

పోలింగ్కు ముందు నేతలు, రాజకీయ పార్టీలు పోల్ మేనేజ్మెంట్పై దృష్టి సారించడంతో డబ్బు, మద్యం, తాయిలాల పంపకాలు జరిగే అవకాశం ఉందని, నిఘా వ్యవస్థ పటిష్టం చేశామన్నారు డీజీపీ రవి గుప్తా.

అటు పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో సోమవారం ఎన్నికలు జరగనున్నాయి. 25 పార్లమెంట్ స్థానాలకు, 175 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అటు ఏపీలోని 25 స్థానాలకు 1103 నామినేషన్లు వచ్చాయి. చివరికి 454 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. రేపు జరగనున్న ఎన్నికలకు జూన్ 4వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నారు.

## తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల

# పోలింగ్కు ఏర్పాట్లు పూర్తి



- 17 ఎంపీ, కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉపఎన్నిక
- పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంల తరలింపు
- పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకున్న సిబ్బంది
- ఉదయం 5 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభం
- ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్
- ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకోవాలిః సీఈవో
- మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్

హైదరాబాద్ ... తెలంగాణలో లోక్సభ ఎన్నికల పోలింగ్కు కౌంట్డౌన్ మొదలైంది. 17 ఎంపీ సీట్లతో పాటు ఒక అసెంబ్లీ స్థానానికి మరికొద్ది గంటల్లో పోలింగ్ జరగనుంది. పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంల తరలింపు పూర్తయింది. పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకున్నారు. రేపు ఉదయం 5 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభం అవుతుంది. దాన్ని అరున్నరకల్లా ముగించిఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ చేపడతారు

తెలంగాణలో పోలింగ్కు కౌంట్డౌన్ మొదలైంది. మరికొద్ది గంటల్లో 17 లోక్సభ స్థానాల్లో పోలింగ్ జరగనుంది. కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానంలో ఉప ఎన్నిక జరగనుంది. దీనికోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6గంటల వరకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు వేసే ఛాన్స్ ఉంటుంది. ఇక, పార్లమెంటు నియోజకవర్గాల వారీగా ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రి పంపిణీ పూర్తయింది. సెక్టార్ల వారీగా ఈవీఎంలను పంపిణీ చేశారు. భద్రత మధ్య పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంలను తరలించారు. పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు.

లోక్సభ ఎన్నికల బరిలో 525 మంది అభ్యర్థులు నిలిచారు. వీరిలో 50 మంది మహిళలు ఉన్నారు. సికింద్రాబాద్ లోక్సభ స్థానంలో 45మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇక మెదక్ ఎంపీ సీటులో 44మంది అభ్యర్థులు కుస్తీ పడుతున్నారు. ఆదిలాబాద్ లోక్సభ బరిలో అత్యల్పంగా 12మంది మాత్రమే బరిలో ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3కోట్ల 32లక్షల 32వేల మంది ఓటర్లు ఉంటే, వారిలో యువ ఓటర్లు 9 లక్షల 20 వేల మంది ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35వేల 808 పోలింగ్ కేంద్రాలు ఉంటే వాటిలో సమస్యాత్మక కేంద్రాలు 9,900 ఉన్నాయి.

పోలింగ్ బందోబస్తు కోసం తెలంగాణలో 164 కంపెనీల కేంద్ర బలగాలను మోహరించారు. మొత్తం 73,414 మంది పోలీసులతో భద్రత కల్పిస్తున్నారు. 106అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. మావోయిస్టు ప్రభావిత 13 అసెంబ్లీ స్థానాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియనుంది. ఇక 61 పోలింగ్ కేంద్రాల్లో 10మంది లోపే ఓటర్లు ఉండడం విశేషం.

తెలంగాణలో పోలింగ్కు సర్వం సిద్ధమైందన్నారు సీఈవో వికాస్రాజ్. హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్తో కలిసి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో డిఆర్సిసెంటర్ను పరిశీలించారు వికాస్ రాజ్.. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని.. ఓటింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు. ఓటు ఎలా వేయాలో డెమో ద్వారా వివరించారు.

ఎంపీ స్థానాలకు పోలింగ్ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్లో హై అలర్ట్ ప్రకటించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచారు. ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. వరంగల్, మహబూబాబాద్ పరిధిలో బలగాలు కవాతు నిర్వహించాయి. ఎన్నికలను బహిష్కరించాలని మావోయిస్టులు పిలుపునిచ్చిన నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉన్నామని తెలంగాణ డీజీపీ రవి గుప్తా తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీపై ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు

## డువు ముగిసినా ప్రచారం చేస్తున్నారన్న గులాబీ నేతలు



హైదరాబాద్: లోక్ సభ ఎన్నికల్లో భాగంగా తెలంగాణలో శనివారం సాయంత్రం 6 గంటలకే ప్రచార గడువు ముగిసింది. అయితే గడువు పూర్తయిన తరువాత సైతం కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై సీఈవో వికాస్ రాజ్ కు ఫిర్యాదు చేశారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ లో ఎలాంటి ప్రచారం నిర్వహించరాదు అనే ఎలక్షన్ కమిషన్ నిబంధనల్ని కాంగ్రెస్ పార్టీ ఉల్లంఘించినట్లు తమ ఫిర్యాదులో బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.

సోమవారం ఉదయం పోలింగ్ ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారు. టీపీసీసీ సైతం సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేస్తోందని అందుకు తగిన ఆధారాలను సమర్పించారు. ఈసీ ఇచ్చిన గడువు ముగిసినా ప్రచారం చేయడంపై చర్యలు తీసుకోవాలని ఈసీతోపాటు తెలంగాణ సీఈవో వికాస్ రాజ్ కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది.

మధుయాష్కి గౌడ్ ఇంటి వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు

టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాసి గౌడ్ ఇంటి వద్ద ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఆదివారం తనిఖీలు చేపట్టారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న తరుణంలో హయత్ నగర్ లోని మధుయాష్కి గౌడ్ నివాసానికి చేరుకుని టీమ్ తనిఖీలు చేపట్టింది. లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన వ్యవహారాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదు మేరకు ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మధు యాస్కి నివాసంతో పాటు పరిసర ప్రాంతాలను సైతం ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ తనిఖీ చేసినట్లు సమాచారం. వారికి అధికారులకు అక్కడ ఎలాంటి ఎన్నికల కార్యక్రమాలు జరిగినట్లు ఆధారాలు దొరకపోవడంతో వెనుదిరిగారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిందే

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు
- పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు
- మెదక్ జిల్లాలో పిడుగుపాటుకు తాతా మనవడు మృతి
- కొన్ని చోట్ల తడిసిపోయిన ధాన్యం
- తెలంగాణకు మరో ఐదు రోజుల పాటు వర్ష సూచన



హైదరాబాద్, తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్ష బీభత్సం నెలకొంది. సంగారెడ్డి, మెదక్ జిల్లాలో గాలివానతో తీవ్ర నష్టం చోటుచేసుకుంది. పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, భారీ వర్షం అతలాకుతలం చేశాయి. గాలులకు టార్పాలిన్ పట్టలు లేచిపోగా, భారీ వర్షానికి ధాన్యం తడిసిపోయింది.

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలి రామోజీపల్లి శివారులో వరిధాన్యం కొనుగోలు కేంద్రం సమీపంలో పిడుగు పడింది. ఈ ఘటనలో ఇద్దరు మరణించారు. శ్రీరాములు, శివరాజు తాతామనవడు అని తెలుస్తోంది. అటు, ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం గిమ్మలోనూ పిడుగు పడింది. ఐదుగురికి గాయాలు కాగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులను రిమ్స్ కు తరలించారు.

ఆసిఫాబాద్ లో ఈదురుగాలులతో కూడిన వర్షం పడడంతో ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద సిబ్బంది ఇబ్బందిపడ్డారు.

కాగా, తెలంగాణలో మరో ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి మహబూబ్ నగర్, హైదరాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వివరించింది.

తెలంగాణలోని పలు జిల్లాల్లో కురుస్తున్న అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోతుండడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోతే రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.

మెదక్ జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి చెందడంపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. తెలంగాణకు మరో ఐదు రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# ఎన్నికల సంస్కరణలకు ఇదే సరైన సమయం!

- ఎన్నికల విధానంలో ఇంకా మార్పులు చేపట్టాలి
- మేధావులు ఆలోచనాపరుల నుంచి వస్తున్న మాట
- సొంతూళ్ళకు రావాలని ఒటర్లు పడుతున్న తాపత్రయం
- దూరాభారం నుంచి వస్తూ పోలింగ్లో గంటల సేపు క్యూ ఖాయం
- ఎన్నికలలో ధనప్రవాహానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం

హైదరాబాద్ః మన దేశంలో ఎన్నికలు చాలా కీలకమైనవి. అయితే ఎన్నికల విధానంలో ఇంకా మార్పులు చేపట్టాల్సి ఉంది. ఇది అనేక సందర్భాలలో మేధావులు ఆలోచనాపరుల నుంచి వస్తున్న మాట. ముఖ్యంగా ఎన్నికల విధానంలో కీలక మార్పులు చేయాల్సి ఉంది. ముందుగా ఓటరు కార్డుతో ఆధార్ కార్డుని అను సంధానం చేయాల్సి ఉంది.అలాగే ఎవరు ఎక్కడ ఉన్నా వారు అక్కడే ఓటును నమోదు చేసుకుని స్థానికంగా వేయడం మంచి విధానం. లేదా వారికి కూడా పోస్టల్ బ్యాలెట్ విధానం లాంటిది అమలు చేయడంలో కాస్తా ముందుగా వారు ఉన్న చోట్ల ఓటింగ్ ఫెసిలిటేటింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి ఓటింగ్ నిర్వహించడమో చేస్తే చాలా వ్యయ ప్రయాసలు తప్పుతాయి. మరి ఒక సంస్కరణగా కూడా ఇవన్నీ చూడాల్సి ఉంది. ఉద్యోగ ఉపాధి కోసం ఎక్కడికో వెళ్ళిన వారు పోలింగ్ రోజున తమ సొంతూళ్ళకు రావాలని పడుతున్న తాపత్రయం ఒక ఎత్తు అయితే వారు ఎంత దూరాభారం నుంచి వస్తూ పోలింగ్ లో గంటల సేపు క్యూ కట్టడం అన్నది మరో ఎత్తు. ఇవన్నీ చక్కదిద్దేందుకు ఏమైనా సంస్కరణలు చేపట్టాలని కోరుతున్న వారూ ఉన్నారు. ఇక అతి ముఖ్యమైన సంస్కరణ ఏంటి అంటే ఏ నియోజకవర్గానికి చెందిన వ్యక్తి అక్కడే పోటీ చేసేలా చూడడం. ఎందుకు అంటే స్థానికంగా ఉండేవారికే ఆయా సమస్యలు తెలుస్తాయి. వారు స్థానికంగా ఉంటేనే జనాలకు అందుబాటులో ఉంటారు. అలా కాకుండా కాశ్మీరు నుంచి కన్యాకుమారి దాకా ఎంపీ అభ్యర్థి ఎక్కడైనా పోటీ చేయవచ్చు అంటే అది అవకాశంగా ఇచ్చినా తీరా అలా దిగి వచ్చిన పారాచూట్ నేతలు ఏ మేరకు తాము పోటీ చేసే చోట న్యాయం చేస్తారు అన్నది కీలకమైన ప్రశ్న. అలాగే ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా పోటీ చేయాల్సిన చోట కనీసంగా అయిదేళ్ళ పాటు నివాసం ఉంటూ స్థానికత సంపాదించేలా ఉంటేనే ఆ తరువాత ఎన్నికల్లో పోటీకి చాన్స్ ఇవ్వాల్సి ఉంది.

! అలాగే ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని అరికట్టాల్సిన అవసరం ఉంది. ఎక్కడ చూసినా విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ. మరి ఒక ఎమ్మెల్యే అభ్యర్థి టోటల్ ఎన్నికల ఖర్చు నలభై లక్షలు మాత్రమే ఉంటే పోలింగ్ కి ముందు రోజు పంచుడు కార్యక్రమానికే కోట్లలో ఖర్చు అవుతోంది. ఈ మధ్యలో ఎన్నికల ప్రచారానికి కూడా కోట్లలో ఖర్చు. మరి ఇలా మితిమీరిన ఖర్చులతో సామాన్యుడు అంతకంతకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కోల్పోతున్న నేపథ్యం ఉంది. అందువల్ల ప్రభుత్వమే పోటీ చేస్తున్న అభ్యర్థుల మొత్తం ఖర్చుని భరించేలా సంస్కరణను తీసుకుని రావాల్సిన అవసరం కూడా ఉంది. ఎన్నికల్లో అభ్యర్థులు కానీ పార్టీలు కానీ విడుదల చేసే ఎన్నికల ప్రణాళికలు అన్నీ ఎన్నికల సంఘం వద్ద ఉంచాలి. వాటిని ఏ విధంగా తాము పూర్తి చేస్తామో చెప్పగలగాలి. లేకపోతే గాలి హామీలతో ఆయా పార్టీలు గెలిచిన పిమ్మట ఓటర్లకు టోపీలు పెట్టే పరిస్థితి ఏర్పడుతోంది.

అదే విధంగా ఎన్నికల ప్రణాళికను అమలు చేయలేని వారికి ఈసీ కఠిన శిక్షలు విధించడం ద్వారా ఒక టెర్మ్ ఆయా పార్టీలను ఎన్నికల గోదాలోకి దిగకుండా కట్టడి చేయాల్సి ఉంది. అలాగే అభ్యర్ధుల నాయకుల తిట్ల పురాణాల మీద కూడా పూర్తి నిఘా ఉంచాల్సిన అవసరం ఉంది. ఆధారాలు లేని ఆరోపణలు ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలి. ఇక ఎన్నికల వేళ మీడియాను పూర్తిగా నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే ప్రభుత్వాలు ఏర్పడిన తరువాత ఒక పార్టీ నుంచి మరో పార్టీకి ఫిరాయించే వారి సభ్యత్వాన్ని ఎన్నికల సంఘమే నేరుగా రద్దు చేసే అధికారాన్ని కూడా అంది వుచ్చుకోవాలని కోరుతున్నారు. భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. గత ఏడు దశాబ్దాలుగా ఎన్నికల పండుగ సాగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు కనుక సక్రమంగా నిర్వహించాలంటే మరింత కట్టుదిట్టంగా నిబంధనలు అమలు చేయాలి. అపుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.

# ఖమ్మంలో కేంద్ర పోలీసుల ఫ్లాగ్ మార్చ్

- ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా ఫ్లాగ్ మార్చ్
- శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయాలన్న అడిషనల్ డీసీపీ
- నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా నిర్వహించినట్లు వెల్లడి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలోని ఖమ్మం నగరంలో కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు దీనిని నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్లో ఖమ్మం అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు మాట్లాడుతూ నగరంలో కేంద్ర పోలీసు బలగాలతో నిర్వహించినట్లు చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోను కేంద్ర బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు.బాటసింగారం, అనాజ్పూర్, బీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో రాచకొండ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మెదక్ జిల్లాలోని జగదేవ్ పూర్లో, అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంఎం పహాడీ, సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని వెంకట్రావుపేట, తొగుట, ఘనపూర్ తదితర ప్రాంతాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు.



# కోనసీమలో ప్రలోభాల పర్వం

### వైసీపీ నేతలు ఇచ్చిన చీరలను విసిరికొట్టిన మహిళలు

ఆలమూరు... ఎన్నికల ప్రచారం ముగియడంతో ఇక ప్రలోభాల పర్వం మొదలైంది. రహస్యంగా వివిధ పార్టీల నేతలు ఓటర్లను ఆకట్టుకునేలా ప్రలోభాలకు రెడీ అయ్యారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వైసీపీ నాయకులు చీరలు పంచిన విషయం బయటికి వచ్చింది. చీరలు తీసుకున్న మహిళలు అందరూ అవి తమకు వద్దని విసిరికొట్టడం సంచలనంగా మారింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆలమూరు మండలం పినపళ్ళ గ్రామంలో శనివారం రాత్రి ఈ ఘటన జరిగింది. దాదాపు 300 మంది మహిళలు తిరుగుబాటు కార్యక్రమంగా వైసీపీ నాయకులు పంచి పెట్టిన చీరలను చిరాకుతో విసిరికొట్టారు. చీరలను పంచిన వైసీపీ నాయకులు ఇళ్ల మీదకే ఆ చీరలను విసిరేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలోని మునుపెన్నడూ లేని విధంగా మహిళల తిరుగుబాటుతో పినపళ్ళ గ్రామం ఆదర్శగ్రామంగా నిలిచిందని విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. అంతేకాక పినపళ్ళ గ్రామంలోనే కాక మిగతా గ్రామాలలో కూడా ఇదే మార్పు వచ్చి తిరుగుబాటు చేస్తే అవినీతి చేసే నాయకుడు ఒకడు కూడా వుండడని ఆ గ్రామ సర్పంచ్ సంగీత సుభాష్ తెలిపారు. కుట్రలు కుతంత్రాలు చేసే వైసీపీ చిల్లర రాజకీయాలకు ఇక చెల్లవని ఆమె అన్నారు. ఓటు అనే ఆయుధంతో మనం సమాధానం చెప్పాలని పినపళ్ళ గ్రామ ప్రజలకు సర్పంచ్ హితవు పలికారు.

ఇదే పోరాటంతో ఇదే మార్పుతో ఇదే స్ఫూర్తితో పినపళ్ళ గ్రామాన్ని అభివృద్ధి గ్రామంగా తీర్చిదిద్ది రాష్ట్రంలో ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో తాము పని చేస్తున్నామని సర్పంచ్ సంగీత సుభాష్ చెప్పారు. ఆమెకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తున్నామని పినపళ్ళ గ్రామ ప్రజలు తెలిపారు.



## వైసీపీ ఓడిపోతోందని
# జగన్‌కు చెప్పా

- ఢిల్లీలోనే చెప్పానని ప్రశాంత్ కిశోర్ స్పష్టీకరణ
- ప్రజల ఖాతాల్లో డబ్బులు వేస్తే చాలని జగన్ భావించారు
- దాని ఫలితం జూన్ 4న తెలుస్తుంది
- ఓ టీవీ చానల్‌లో ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన పీకే
- ఈసారి ఎన్నికల్లో జగన్ పార్టీ ఘోర పరాజయం చూడబోతోందని వెల్లడి
- జగన్ ఒక ప్రొవైడర్ మాత్రమే... లీడర్ కాదని వ్యాఖ్యలు

అమరావతి... ఏపీలో వైసీపీ అధికారంలోకి రావడంలో కీలకపాత్ర పోషించిన ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఎన్నికల ముంగిట ఓ టీవీ చానల్ తో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2019 ఎన్నికల్లో ఏపీలో వైసీపీ, జగన్ భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారని, కానీ ఈసారి ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం చూడబోతోందని అన్నారు. ఇది తన అంచనా అని తెలిపారు. ఇక, జగన్ కు, తనకు మధ్య గొడవ ఉందని జరుగుతున్న ప్రచారంపైనా ప్రశాంత్ కిశోర్ స్పందించారు. జగన్ తనకు స్నేహితుడు అని, తనకు ఆయనకు మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని స్పష్టం చేశారు. మొదటి నుంచి తామిద్దరి మధ్య సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. 2019 ఎన్నికల ఫలితాల తర్వాత తాను ఏపీకి రాలేదని, ఇక తమ మధ్య వివాదం ఎలా ఏర్పడుతుందని ప్రశ్నించారు. అయితే, ఏడాదిన్నర కిందట జగన్ తనను ఢిల్లీలో కలిశారని, ఈసారి మీరు దారుణంగా ఓడిపోబోతున్నారని ఆయనకు అప్పుడే చెప్పానని ప్రశాంత్ కిశోర్ వెల్లడించారు. కానీ తన మాటలను జగన్ అంగీకరించలేదని తెలిపారు. ఆ రోజు ఢిల్లీలో మాట్లాడిన దాని ప్రకారం... ఏపీలో తమకు తిరుగులేదని జగన్ భావించారని ప్రశాంత్ కిశోర్ చెప్పారు. జగన్ 155 సీట్లు గెలుస్తామన్న ధీమా వ్యక్తం చేశారని, అలా జరిగితే మంచిదే కదా అని తాను అన్నానని గుర్తు చేసుకున్నారు. ఈసారి జగన్ పార్టీ ఘోరంగా ఓడిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయని, జగన్ ఒక తప్పుకు పరిమితం కాలేదని, 2019లో భారీ విజయం సాధించాక తప్పు మీద తప్పు చేస్తూ వెళ్లాడని ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. తనను తాను ఒక ప్రొవైడర్ (ఇచ్చేవాడు)గా భావించుకున్నాడని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు నేతలను ఎన్నుకుంటారని, రాజులను కాదని స్పష్టం చేశారు.

కానీ కొందరు తమను తాము రాజు అనుకుంటారని వ్యాఖ్యానించారు. ఏపీ ప్రజలకు ఏమీ అవసరం లేదు... వాళ్లకు ఖాతాల్లో డబ్బులు వేస్తే సరిపోతుందని జగన్ భావించారని ప్రశాంత్ కిశోర్ విశ్లేషించారు. రోడ్లు వేయకపోయినా ఫర్వాలేదు, ఏపీకి రాజధాని లేకపోయినా ఫర్వాలేదు, ఉపాధి అక్కర్లేదు... నేను డబ్బులు వేస్తూనే ఉంటా అనే ధోరణిని జగన్ అవలంబించారని వివరించారు. కానీ ఏపీ ప్రజల ఆర్థిక స్థితి దిగజారిందని, ప్రజలు సీఎంను కలిసే పరిస్థితి లేదని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన నాయకుడి బాధ్యత ఏమిటంటే... సంక్షేమం అవసరమైన వారికి సంక్షేమం అందించాలి, విద్య అవసరమైన వారికి విద్య అందించాలి, ఉద్యోగాలు అవసరమైన వారికి ఉద్యోగాలు ఇచ్చేందుకు కృషి చేయాలి. ప్రజల ఆకాంక్షలు, తక్షణ అవసరాలు... ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేయాలి. కానీ జగన్ మోహన్ రెడ్డి ఒక్కటే ఆలోచించారు. నేను సంక్షేమం పేరిట డబ్బులు ఇస్తూనే ఉంటా... ప్రజలు జీవితాంతం నాకే ఓటు వేస్తారు అనుకుంటున్నారు. సంక్షేమం అందుతోంది కదా... నువ్వు నన్ను ప్రశ్నించొద్దు అనేది ఆయన వైఖరి. ఇది ప్రొవైడర్ లక్షణం... లీడర్ లక్షణం కానే కాదు. అందుకే జూన్ 4న వచ్చే ఫలితాలతో జగన్ మోహన్ రెడ్డి షాక్ కు గురవుతారు. ఓడిపోయామన్న విషయం అర్థం చేసుకోవడం వారికి చాలా కష్టంగా ఉంటుంది అంటూ ప్రశాంత్ కిశోర్ తన అభిప్రాయాలను వెల్లడించారు.

## తెలుగు నేతల తలరాతలు మార్చేలా
# పక్క రాష్ట్రాల తెలుగు ఓటర్ల రాక

- ఇప్పటికే వేలాదిమంది గ్రామాలకు చేరిక
- బెంగళూరు నుంచి పత్యేక సర్వీసులను నడుపుతున్న కర్నాటక ఆర్టీసీ

బెంగళూరు.... ఆంధ్రప్రదేశ్లో అసెంబ్లీ, లోక్సభ ఎన్నికలు ఒకే రోజు జరగనున్నాయి. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో నివసించే తెలుగు వారు ఓట్లు వేయడానికి సొంతరాష్ట్రానికి వెళ్తారు. విదేశాల నుంచి కూడా చాలా మంది ఆంధ్రప్రదేశ్ కు ఓటు వేసేందుకు వచ్చారు. ఇతర ప్రాంతాల నుంచి ఇప్పటికే వేలాది మంది ఆంధ్రప్రదేశ్ లోని స్వగ్రామాలకు చేరుకున్నారు. ఇక భారత్ ఐటీ హబ్గా ఉన్న బెంగళూరు వందల వేల మంది ప్రవాసులకు నిలయంగా ఉంది. బెంగళూరులోని తెలుగు ప్రజలు చాలా ఏళ్లుగా ఉన్న తమ సొంత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్కు వచ్చి మరీ ఓటు వేశారు. అసెంబ్లీ ఎన్నికలలో బెంగళూరు నుంచి తమ నగరానికి వెళ్లి తమ అభిమాన నేతలకు ఓటు వేసి తిరిగి బెంగళూరు నగరానికి చేరుకుంటారు. మే 13న ఆంధ్రప్రదేశ్ లోని ఓటర్లు రాజకీయ నాయకుల పేర్లను మార్చేందుకు సిద్ధమవుతున్నారు. ఇతర ప్రాంతాల్లో నివసించే వారు స్వగ్రామానికి చేరుకుంటున్నారు. బెంగుళూరులో నివసిస్తున్న చాలా మంది తెలుగువారు తమ సొంత ఊర్లకి చేరుకున్నారు. ఏపీఎస్ఆర్టిసి బెంగళూరులో నివసిస్తున్న తెలుగు నివాసితులు వారి నగరానికి చేరుకోవడానికి ప్రత్యేక సేవలను అందిస్తోంది. ఏపీఎస్ఆర్టిసి ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్లోని పలు ప్రాంతాల నుంచి బెంగళూరుకు, బెంగళూరుకు సాధారణ సర్వీసులతో పాటు బెంగళూరు నుంచి ఆంధ్రప్రదేశ్లోని పలు ప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులను అందజేస్తుందని బెంగళూరులోని అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు.

బెంగళూరు నగరం నుంచి ఆంధ్రప్రదేశ్లోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు శుక్రవారం 113 ప్రత్యేక బస్సు సర్వీసులు, శనివారం 75 ప్రత్యేక బస్సు సర్వీసులు, ఆదివారం 25 ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు ఏపీఎస్ఆర్టిసి అధికారులు తెలిపారు. బెంగళూరు నుంచి ప్రధాన ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. లక్షలాది మంది బెంగళూరు వాసులు ఇప్పటికే తమ సొంత కార్లలో తమ గ్రామాలకు వెళ్లిపోయారు. అనేక నియోజకవర్గాల్లో ఎన్నికల్లో పోటీ



చేస్తున్న నేతలు బెంగళూరులో ఉన్న ఓటర్ల కోసం ప్రత్యేకంగా ప్రైవేట్ బస్సులను ఏర్పాటు చేశారు. వీరికి మధ్యాహ్న భోజనం, భోజన వసతితోపాటు ఉచిత బస్సులు కూడా ఏర్పాటు చేశారు.

బెంగళూరు నగరంలోని యలహంక, కేఆర్ పురం, బనశంకరి, ఇట్టుపాడు, మడివాల, మారతహళ్లి, వైట్ఫీల్డ్, హెబ్బాల్, శ్రీరాంపుర తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగు ఓటర్లను ప్రైవేట్ బస్సుల్లో వారి వారి ప్రాంతాలకు పిలిపిస్తారు. సాధారణంగా, చాలా ప్రాంతాల్లోని తెలుగు ప్రజలు ఆంధ్రప్రదేశ్లోని వారి స్వస్థలాలకు తరలివెళ్లారు. దీంతో బెంగుళూరులోని ఈ ప్రాంతాలు రెండు రోజులు ఖాళీగా ఉన్నాయి.



## ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి
# 14న స్పెషల్ క్యాజువల్ లీవ్

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా

అమరావతి : 13న జరిగే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి ఆ మరుసటి రోజు అంటే మే 14వ తేదీ మంగళవారం ప్రత్యేక క్యాజువల్ లీవ్ (ఆన్ డ్యూటీ) సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా తెలియజేశారు. ఈ మేరకు సంబంధిత లీవ్ శాంక్షనింగ్ అథారిటీలు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 13న ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఆ మరుసటి రోజు 14న ప్రత్యేక క్యాజువల్ లీవ్ (ఆన్ డ్యూటి)గా పరిగణించాలని ఏపీఎన్జీవో, ఏపీ జేఏసీ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు సీఈవో స్పష్టం చేశారు. పోలింగ్ విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు (పీఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు(ఏపీఓ) ఇతర పోలింగ్ సిబ్బంది (ఓపీఓ)కి 14న ఈ ప్రత్యేక క్యాజువల్ లీవ్(ఆన్ డ్యూటి) వర్తిస్తుందని తెలిపారు. కాగా పోలింగ్ విధులకై రిజర్వుడు సిబ్బందిగా ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బందిగా డ్రాఫ్ట్ చేసిన వారికి ఈ ప్రత్యేక క్యాజువల్ లీవ్ వర్తించదని సీఈవో ముఖేశ్ కుమార్ మీనా స్పష్టం చేశారు. వాస్తవంగా ఎవరైతే పోలింగ్ విధులు నిర్వహిస్తారో వారికి మాత్రమే ఈ ప్రత్యేక క్యాజువల్ లీవ్ వర్తిస్తుందని సీఈవో స్పష్టం చేశారు. కావున అందరు జిల్లా ఎన్నికల అధికారులు ఈ ఆదేశాలను రిటర్నింగ్ అధికారులందరికీ తెలియజేసి 13న పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ సామగ్రిని అప్పగించిన తర్వాత పీఓ, ఏపీఓ, ఓపీఓలకు డ్యూటీ సర్టిఫికెట్లను జారీ చేసి 14న ఈ ప్రత్యేక క్యాజువల్ లీవ్ (ఆన్ డ్యూటీ) సౌకర్యాన్ని వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సీఈవో మీనా ఆదేశించారు. అలాగే అందరు కార్యదర్శులు, శాఖాధిపతులు, జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లు సంబంధిత లీవ్ శాంక్షనింగ్ అథారిటీలకు ఈ ఆదేశాలను సర్క్యులేట్ చేసి పోలింగ్ విధులు నిర్వహించిన వారికి 14న ప్రత్యేక క్యాజువల్ లీవ్(ఆన్ డ్యూటి)గా పరిగణించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా తెలియజేశారు.

## రాయలసీమలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత పెంచాలి

- కేంద్రాల్లో సాయుధ బలగాలను పంపాలి
- సీఈవో ముకేశ్ కుమార్ మీనాను కోరిన ఎన్డీయే కూటమి నేతలు



అమరావతి: రాయలసీమ జిల్లాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సాయుధ బలగాలను పెంచాలని ఎన్డీయే కూటమి నేతలు సీఈవో ముకేశ్ కుమార్ మీనాను కోరారు. ధర్మవరం, జమ్మలమడుగు, బద్వేల్ నియోజకవర్గాలు సమస్యాత్మకంగా ఉన్నాయన్నారు. వీటిని క్రిటికల్ సెన్సిటివ్ నియోజకవర్గాలుగా ఇప్పటికే గుర్తించారన్నారు. కేంద్ర బలగాలను మోహరించాలని ధర్మవరం కూటమి అభ్యర్థి సత్యకుమార్ హైకోర్టులో కేసు వేశారని భాజపా నేత యామినీ శర్మ తెలిపారు. కోర్టు తీర్పు సారాంశాన్ని ఎన్నికల ప్రధానాధికారికి నివేదించామన్నారు. భద్రత పెంచే విషయమై డీజీపీకి కూడా వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. రాయలసీమలో ఎన్నికలను ప్రభావితం చేయడానికి అధికార పార్టీ నేతలు ప్రలోభాలకు దిగుతున్నారని ఆరోపించారు.

## నేడు బ్యాంకులకు సెలవు

అమరావతి.... భారత ఎన్నికల సంఘం టైమ్టేబుల్ ప్రకారం ఏడు దశల లోక్సభ 2024 ఎన్నికల నాలుగో రౌండ్ మే 13న (సోమవారం) జరగనుంది. అయితే ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగేలా నియోజకవర్గాలలోని స్కూల్స్, ఇతర సంస్థలకు ఈసీ సెలవు ప్రకటించింది. ఆర్బీఐ ప్రకారం ఓటింగ్ జరగనున్న అన్ని నియోజకవర్గాల్లో బ్యాంకులు మూత పడనున్నాయి. ఈ ప్రాంతాల్లో బ్యాంకులు పనిచేయవు మే 13న 4వ దశ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జమ్మూ- కాశ్మీర్లో బ్యాంక్ సేవలు నిలిచిపోనున్నాయి.

# కూటమిలో ఓట్ల బదిలీ అత్యంత కీలకం

- ఉమ్మడి ప్రచారంతో ఓట్ల బదిలీ సంపూర్ణంగా జరుగుతుందన్న నమ్మకం
- ఎలక్షనీరింగ్ అందరికీ అత్యంత కీలకం
- టిడిపి నేతలు ఎంత సక్సెస్ అయితే కూటమికి అంత గొప్ప ఫలితాలు
- అన్ని పార్టీల మధ్య స్పష్టమైన సమన్వయం
- గ్రామ స్థాయిలో క్యాడర్ ఉన్న పార్టీ టీడీపీనే అందరికీ అండ




అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పోటీ చేయాలని అనుకున్నప్పుడు చాలా మంది ఓటు బదిలీపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఎందుకంటే మూడు పార్టీలు ప్రతిపక్షంగానే ఉన్నప్పటికీ భిన్నమైన అభిప్రాయాలతో పోరాడాయి. ఎన్నికలకు ఏడాది ముందు జనసేన పార్టీ ఓట్ల చీలిక జరగనివ్వబోమని చెబుతూ ముందుకు వచ్చినప్పటి నుండి పరిస్థితి మారింది. కూటమిగా మారిన తర్వాత సీట్ సర్దుబాటు విషయంలో జనసేన సానుభూతిపరులుగా సోషల్ మీడియాలో ఫాలోయింగ్ తెచ్చుకున్న అనేక మంది కూటమికి వ్యతిరేకంగా మాట్లాడారు. తక్కువ సీట్లు తీసుకున్నారని విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ క్రమంలో రెండు పార్టీల మధ్య దూషణలు కూడా చోటు చేసుకున్నాయి. ఇక బీజేపీ పూర్తిగా వేరే ట్రాక్లో ఉండేది. ఆ పార్టీ నేతలు రెండు వర్గాలుగా విడిపోయి ఉండేవారు. అందుకే ఆ పార్టీల మధ్య ఓట్ల బదిలీ జరుగుతుందా లేదా అన్నది పెద్ద పజిల్ గా ఉండేది. కానీ ఎన్నికల ప్రచారం చివరికి వచ్చేసరికి.. అన్ని పార్టీల మధ్య స్పష్టమైన సమన్వయం కనిపిస్తోంది. చిన్న సమస్య లేకుండా ఉమ్మడి ప్రచారాలను నిర్వహించారు. ఓట్ల బదిలీ సాఫీగా జరుగుతుందన్న ఓ నమ్మకాన్ని ఏర్పరుచుకున్నారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ఓట్ల బదిలీ జరిగితేనే మంచి ఫలితాలు సాధిస్తుంది. ఎందుకంటే కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయి. బీజేపీ ఆరు లోక్ సభ స్థానాల్లో పది అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తోంది. జనసేన రెండు పార్లమెంట్, ఇరవై ఒక్క అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్నాయి.

టీడీపీ 144 అసెంబ్లీ 17 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తోంది. అంటే.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ చోటా మూడు పార్టీలపై ఓటర్లలో స్పష్టమన అవగాహన కల్పించాల్సి ఉంటుంది. ఈ మధ్యలో గాజు గ్లాస్ గుర్తు గందరగోళం కూడా వచ్చింది. కానీ ఒక్క సారి ప్రచారం ప్రారంభించిన తర్వాత ఎలాంటి సమస్యలు కనిపించలేదు. స్మూత్ గా ప్రచారం చేసుకుపోయారు. మూడు పార్టీల మధ్య వివాదాలు సృష్టించాలని వైసీపీ వైపు నుంచి కొన్ని వ్యూహాలు అమలయ్యాయి. పవన్ కల్యాణ్ పిఠాపురం విషయంలో అనేక పుకార్లు కూడా రేపారు. అయితే ఏదీ నిలబడలేదు. అంతా సాఫీగా సాగిపోయింది. టీడీపీ, జనసేన మధ్య ఓట్ల బదిలీ అత్యంత కీలకం. కోస్తా జిల్లాల్లో ఓట్ల బదిలీ ఎంత పర్ఫెక్ట్ గా జరిగితే అంత గొప్ప విజయాలు వస్తాయి. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రచారం ఉమ్మడిగా సాగింది. ప్రతి మూడు రోజులకు ఓ సారి చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఉమ్మడి ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి సభల్లో పాల్గొన్నారు. కూటమిలో ఏ గుర్తుకు ఓటు వేసినా తమ అభిమాన పార్టీకి వేసినట్లే అన్న అభిప్రాయాన్ని వంద శాతం కల్పించడంలో సక్సెస్ అయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల పాటు మూడు సభలు, ఓ రోడ్ షోలో పాల్గొన్నారు. పార్టీలు పూర్తిగా కలసిపోయాయన్న గట్టి నమ్మకాన్ని ఓటర్లలో కలిగించడంలో సక్సెస్ అయ్యారు. ప్రచారం పూర్తయ్యే సరికి అన్ని పార్టీల కార్యకర్తలు పూర్తి స్థాయిలో కలిసిపోయారు. బరిలో ఉన్నది తమ పార్టీ అభ్యర్థా కాదా అన్నది చూసుకోవడం లేదు.. కూటమి అభ్యర్థి కోసం పోటీ పడాలన్నదే లక్ష్యంగా పని చేస్తున్నారు.

ఓ రకంగా ఇది కూటమి సాధించిన ఘన విజయంగా చెప్పుకోవచ్చు. ఎలక్షనీరింగ్ అత్యంత కీలకం. ప్రచారం చివరికి వచ్చినరోజు నాటికి అన్ని పార్టీలు ఎలక్షనీరింగ్ పై దృష్టి పెట్టాయి. ఈ విషయంలో కూటమిలో అన్ని పార్టీల కన్నా.. టీడీపీపై ఎక్కువ బాధ్యత ఉందని అనుకోవచ్చు. ఎందుకంటే ప్రతి నియోజకవర్గంలోనూ గ్రామ స్థాయిలో క్యాడర్ ఉన్న పార్టీ టీడీపీనే. జనసేన పార్టీకి అంతర్గత నిర్మాణం లేదు. బీజేపీకి క్యాడరగ్ తో పాటు కార్యకర్తలూ తక్కువే అందుకే ఈ పార్టీలు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లోనూ బాధ్యతలు టీడీపీనే తీసుకోవాల్సి ఉంది. జనసేన సానుభూతిపరుల్ని పూర్తి స్థాయిలో ఓటింగ్ కు వచ్చేలా చూసుకోవాల్సి ఉంది.

# మోసం చేస్తారు జాగ్రత్త!

### టీడీపీ నేత వర్ల రామయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకొని దుర్మార్గాన్ని తరిమికొట్టి రాష్ట్ర భవిష్యత్ లో భాగస్వామ్యం కావాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్లరామయ్య పిలుపునిచ్చారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్ ఓటర్ల చేతుల్లో ఉందని అన్నారు. ఎండకు, వానకు భయపడకుండా ప్రజలు భారీగా పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో పట్టణ ప్రాంతాలు హైదరాబాద్, బెంగుళూరులాంటి సిటీల్లో 40% పోలింగ్ మాత్రమే నమోదైందని, మన రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా పట్టణ, పల్లె ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకొని రాష్ట్ర ఉన్నతికి సహకరించాలని వర్ల రామయ్య కోరారు. 90 శాతం పోలింగ్ దాటేలా ఓటర్లు తమ పవిత్రమైన ఓటును వినియోగించుకోవాలని అన్నారు. ఉదయం 7 గంటల నుండి 11 గంటల్లోపు అధిక శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

ఇంకు పూసినా, ఇంకేది చేసినా ఓటు హక్కును హరించలేరు. కొంత మంది దుర్మార్గపు ఆలోచనలు, దొంగ ఫోటోలతో మోసం చేస్తారు. మోసపోకండి. ఓటును హక్కుగా భావించండి. మీ హక్కును ఓటుగా బూత్ లో వేయండి. మిమ్మల్ని ఓటు వేయనివ్వకుండా ఇళ్ల వద్దనే ఇంకు పూసినా... ఇంకేది చేసినా పోలింగ్ బూత్ కు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోండి. వీళ్లు దొంగ ఇంకు పూసినంత మాత్రాన మీ ఓటు హక్కు హరించలేరు. మీరు వెళ్లేటప్పటికే మీ ఓటును ఎవరైనా వేస్తే ఛాలెంజ్ ఓటు అడిగి తీసుకుని మీ ఓటు హక్కును వినియోగించుకోండి. అప్పటికే మీ ఓటును ఎవరైనా వేశారని అధికారి చెబితే మీరు టెండర్ ఓటు హక్కును కూడా వినియోగించుకోవచ్చు.మీ ఓటును దుర్మార్గుల చేతికి వెళ్లనివ్వకండి ఓటు వేయకుండా అపవిత్రం చేయకండి... దుర్మార్గుల చేతికి మీ ఓటును వెళ్లనివ్వకండి. ఎన్నికల కమిషన్ ఓటర్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలి.

అవసరమైన వారికి సహాయకులను ఏర్పాటు చేయాలి. వర్షం పడితే ఓటర్లు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలి. దివ్యాంగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలి. ఓటు వేసేటప్పుడు పోలింగ్ అధికారుల సహాయం తీసుకునే ముందు తగు జాగ్రత్తలు ఓటర్లు తీసుకోవాలి.దళితుడిపై దాడి చేసిన కోన వెంకట్ ను అరెస్ట్ చేయాలి నేడు అంతర్జాతీయ తల్లుల దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రంలో ఓ తల్లి ఆక్రందన, ఆవేదన, ఆత్మఘోష రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలి. బాపట్లలో దళితుడ్ని కొట్టిన కోన వెంకట్, ఎస్సై జనార్దన్ లను వెంటనే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టాలి. దుర్మార్గాన్ని అరికట్టాలి. పోలింగ్ శాతాన్ని పెంచాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల వేళ విశాఖలో నోట్ల కట్టల కలకలం

### కారు వదిలేసి నిందితులు పరార్



విశాఖపట్నం: ఏపీలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల సమయంలో పలుచోట్ల భారీగా నగదు పట్టుబడుతోంది. విశాఖపట్నం ఆర్కే బీచ్ సమీపంలో కోటి పైగా నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆర్కే బీచ్ సమీపంలోని పాండురంగాపురం వద్ద దాదాపు కోటిన్నర నగదు లభ్యమైంది. సీ విజిల్ యాప్ ద్వారా సమాచారం అందుకున్న వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. ఓ కారులో వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించగా వెంటనే వాహనం నిలిపివేశారు. అంతలోనే నిందితులు కారు వదిలి అక్కడి నుంచి పరారయ్యారు. కారును పరిశీలించిన అధికారులు భారీగా నగదు కనిపించడంతో షాకయ్యారు. ఆ నగదు ఒకటిన్నర కోట్ల రూపాయాలు ఉన్నట్లు సమాచారం. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నగదు ఎక్కడికి తరలిస్తున్నారు, ఎన్నికల వేళ ఓటర్లకు పంపిణీ చేసేందుకు తీసుకెళ్తున్నారా, ఈ డబ్బు ఎవరికి అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.

## బాకరాపురంలో ఓటు వేయనున్న ఏపీ ముఖ్యమంత్రి

ఏపీలో ఎన్నికల కోసం ఇప్పటికే పట్టణాల్లో ఉండే ప్రజలు.. తమ సొంత గ్రామాలకు చేరుకుని ఓటేసేందుకు సిద్ధమయ్యారు. మరోవైపు.. రాజకీయ నేతలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇదిలా ఉంటే.. గతం కంటే ఈసారి పోలింగ్ శాతం రికార్డు స్థాయిలో నమోదు అయ్యే అవకాశం కనిపిస్తోంది. కాగా.. పోలింగ్ ఏర్పాట్లకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ క్రమంలో.. సీఎం జగన్ ఆదివారం సాయంత్రం పులివెందుల వెళ్ళారు. దాదాపు రెండు నెలలపాటు ప్రచారంలో హోరెత్తించిన ముఖ్యమంత్రి.. పిఠాపురంలో జరిగిన సభతో ప్రచారానికి తెర వేశారు. కాగా.. ఈ ఎన్నికల్లో గెలుపుపై ధీమాతో ఉన్నారు సీఎం జగన్.. సాయంత్రం తన సతీమణి భారతితో కలిసి పులివెందులకు వెళ్తున్నారు. రేపు తాను పోటీ చేస్తున్న సొంత నియోజకవర్గంలోని బాకరపురంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో.. సోమవారం ఉదయం ఓటు హక్కు వినియో గించుకోనున్నారు. అనంతరం తిరిగి తాడేపల్లికి రానున్నారు సీఎం జగన్. ఈ రోజు సాయంత్రం 4.15 గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరి పులివెందుల చేరుకుంటారు.

# ఈసీని కలిసి వైసీపీ నేతలు

- చంద్రబాబు, ఈనాడు, ఆర్ టీవీపై ఫిర్యాదు
- ఎమ్మెల్యే మల్లాది విష్ణ నేతృత్వంలో ఈసీని కలిసిన వైసీపీ నేతలు
- చిత్తూరు, నంద్యాల సభల్లో సీఎం జగన్ పై చంద్రబాబు వ్యాఖ్యలు చేశారని ఆరోపణ
- అప్రజాస్వామిక పదజాలం వాడారని వెల్లడి
- ఆర్ టీవీలో ప్రశాంత్ కిశోర్ ఇంటర్వ్యూ వేశారని వివరణ
- ఈనాడు సీఎం జగన్ ప్రతిష్ఠకు మచ్చ తెచ్చేలా రాస్తోందని ఫిర్యాదు

అమరావతి... టీడీపీ అధినేత చంద్రబాబు, ఈనాడు, ఆర్ టీవీ చానల్ పై వైసీపీ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. విజయవాడ సెంట్రల్ వైసీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు నేతృత్వంలో వైసీపీ నేతల బృందం ఇవాళ ఈసీని కలిసింది. ఇటీవల చిత్తూరు, నంద్యాల సభల్లో టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం జగన్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని, అప్రజాస్వామిక రీతిలో మాట్లాడారని వారు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. కోడ్ ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని కోరారు.మరోవైపు, ఆర్ టీవీ న్యూస్ చానల్ ప్రశాంత్ కిశోర్ ఇంటర్వ్యూతో కోడ్ ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపించారు. ఈనాడు పత్రికలో సీఎం జగన్ వ్యక్తిగత ప్రతిష్ఠకు మచ్చ తెచ్చేలా రాస్తున్నారని తెలిపారు. కాగా, తాము ఇప్పటివరకు ఎన్నికల సంఘానికి 230 ఫిర్యాదులు చేసినా, సరిగా స్పందించడంలేదని మల్లాది విష్ణు అసహనం వ్యక్తం చేశారు. కానీ కూటమి ఫిర్యాదులపై మాత్రం ఈసీ వెంటనే స్పందిస్తోందని అన్నారు. ఎన్నికల సంఘం చర్యలు తప్పించుకోవడానికే చంద్రబాబు బీజేపీతో జట్టు కట్టారని విష్ణు ఆరోపించారు.

# పోలింగ్ ఏజెంట్ బాధ్యతలు ఎక్కువే

అమరావతి.... గ్రామ పంచాయతీ నుంచి లోక్సభ వరకు ఏ ఎన్నికైనా అభ్యర్థులు తమ తరవున పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవచ్చు. సాధారణంగా అన్ని బూత్లలో ఏజెంట్లను పెట్టడం అనేది కేవలం ప్రాధాన పార్టీ అభ్యర్థులకు మాత్రమే సాధ్యమవుతుంది. పార్టీ క్యాడర్ ఎక్కువుగా ఉండేవాళ్లు మాత్రమే ఏజెంట్లను నియమించుకోగలరు. కొన్ని నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులు ఏజెంట్లను ఏర్పాటుచేసుకుంటారు. సాధారణంగా ఓ వ్యక్తి ఏదైనా పోలింగ్ బూత్లో ఏజెంట్గా ఉండాలంటే ఆ వ్యక్తి స్థానికుడై ఉండాలి. అదే గ్రామంలో ఓటరుగా నమోదై ఉండాలి. పోలింగ్లో పాల్గొనే వ్యక్తులను గుర్తించగలిగే వ్యక్తి అయి ఉండాలి. ఓటరు బూత్లోకి రాగానే పోలింగ్ సిబ్బందికి ఓటరు స్లిప్ ఇవ్వగానే ఓటరు జాబితాలో అతడి క్రమ సంఖ్య చెబుతారు. వెంటనే పోలింగ్ ఏజెంట్ తన వద్ద ఉన్న ఓటరు లిస్టో ఆ సీరియల్ నెంబర్ మార్క్ చేసుకుంటారు. అలాగే జాబితాలో ఉన్న ఓటరు ఓటు వేయడానికి వచ్చిన వ్యక్తి ఒకరా కాదా అని చెక్ చేసుకుంటారు. జాబితాలో ఉన్న వ్యక్తి ఓటు వేసేందుకు ఉన్న వ్యక్తి ఒకరు కాకపోతే పోలింగ్ ఏజెంట్ అభ్యంతరం వ్యక్తం చేయ్యొచ్చు. అప్పుడు ఆ వ్యక్తి ఓటు వేయకుండా సిబ్బంది ఆపుతారు. ఆ తరువాత విచారణ చేసి అసలు ఓటరా.. నకిలీ ఓటరా తేలుస్తారు. దొంగ ఓట్లు పడకుండా చూడటంలో పోలింగ్ ఏజెంట్ ప్రధాన పాత్ర పోషిస్తాడు. పోలింగ్ ఏజెంట్ తన దగ్గరున్న ఓటర్ల జాబితాలో ఓటు వేయడానికి వచ్చినవారి పేర్లను మార్క్ చేసుకుంటాడు. దీంతో ఎవరు ఓటు వేశారో.. ఎవరు వేయలేదో స్పష్టంగా తెలుస్తుంది. దీంతో పోలింగ్ సమయం ముగియడానికి 3 గంటల ముందు నుంచి.. ఇంకా ఓటు వేయడానికి రానివాళ్ల వివరాలను తమ అభ్యర్థికి లేదా పార్టీ శ్రేణులకు తెలియజేస్తారు.



# నేడే ఓట్ల పండుగ

■ ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత

■ పట్టణాలలో రాను రాను తగ్గుతున్న ఓటింగ్ శాతం ఆందోళనకరం

■ గెలుపు గుర్రాల మెజార్టీలపై బెట్టింగులు

ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి ప్రశ్నించి హక్కు ఇచ్చేది ఓటు. మన రాష్ట్ర .. దేశ స్థితిగతులనే మార్చే శక్తి ఓటుకు ఉంది. ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం. కానీ చాలా మంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. కానీ అది రాజకీయం కాదు. మన బాధ్యత. మన పిల్లలను భవిష్యత్ వేస్తున్న బాట లాంటిది. పట్టణాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటోంది. ముఖ్యంగా హైదరాబాద్ వంటి సిటీల్లో రాను రాను పోలింగ్ తగ్గుతోంది. ప్రభుత్వం పెయిడ్ హాలిడేగా ప్రకటిస్తోంది. ప్రైవేటు సంస్థలు కూడా దీన్ని అమలు చేస్తాయి. అయినా ఓటు వేయడానికి బద్దకిస్తున్నారు.లాంగ్ హాలీడేస్ వచ్చాయని సొంత పనులు చేసుకుంటున్నారు. ఓటు ప్రాధన్యతను గుర్తించలేకపోతున్నారు. సెలవు ఇచ్చి మరీ ఓటు వేయమంటే.. ప్రజలు వేయడం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. దేశంలో ప్రజాస్వామిక ఫలాలు అధికంగా అనుభవిస్తున్న విద్యావంతులు, పట్టణ ప్రాంతాలు, మహానగరాల్లోని సంపన్న వర్గాలు ఓటింగ్ పట్ల అనాసక్తిని ప్రదర్శిస్తున్నారు.

## మూడు విడతల్లో తగ్గిన పోలింగ్




మొత్తం 2019తో ప్రస్తుత పోలింగ్ శాతాన్ని పోలిస్తే 3.5 నుంచి 4 దాకా పోలింగ్ శాతం పడిపోయింది. ఓటింగ్ శాతం తగ్గడానికి మండే ఎండలే కారణమని ఎన్నికల సంఘం వర్గాలు చెబుతున్నాయి. కానీ అది ఓ కారణమే అనుకోవచ్చు. స్థానిక సంస్థల ఎన్నికుల అంచే పంచాయతీ , వార్డు సభ్యుల ఎన్నికలు ఇప్పుడు పెడితే 90 శాతానికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకుంటారు. తమ పంచాయతీ ప్రభుత్వాలను ఎన్నుకునేందుకు దూరాభారమైనా వస్తారు. అసెంబ్లీ ఎన్నికల విషయంలోనూ అంతే. కాకపోతే ఇక్కడ ఆసక్తి కాస్త తగ్గుతుంది. లోక్ సభకు వచ్చే సరికి ఇంకా తగ్గుతుంది. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. అక్కడ ఎనభై శాతం వరకూ పోలింగ్ జరుగుతుంది. కానీ తెలంగాణలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ మాత్రమే జరుగుతోంది. గత అసెంబ్లీ కన్నా ఓటింగ్ భారీగా తగ్గే అవకాశాలు ఉన్నాయి.

## చదువుకున్న వారే ఎక్కువగా ఓటేయడం లేదా ?



ప్రజాస్వామ్యానికి ఓటే ఊపిరి. ఓటింగ్ ఎంత తక్కువగా జరిగితే ప్రజాస్వామ్యం అంత బలహీనపడినట్లే. ఎంత ఎక్కువగా జరిగితే అంత చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం ఉన్నట్లు. కానీ మన దేశంలో ఓటింగ్ రాను రాను తగ్గిపోతోంది. పంచాయతీల ఎన్నికల్లో 90 శాతం వరూ ఉండే పోలింగ్... అసెంబ్లీ ఎన్నికలకు 80 శాతం.. పార్లమెంట్ ఎన్నికలకు అరవై శాతానికి పడిపోతోంది. అంటే ప్రజలు ఓట్లేసే విషయంలో ప్రాధాన్యతలను తగ్గించుకుంటూ వస్తు న్నారు. స్థానిక ప్రభుత్వాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి లోక్ సభ ఎన్నికలకు వచ్చే సరికి పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు . ఎన్నికల్లో ఓటేసేవారు తగ్గిపోతున్నారని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో రెండు విడతల్లో ఓటింగ్ శాతం గతంతో పోలిస్తే తక్కువగా నమోదు కావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. 2019 ఎన్నికలతో పోలిస్తే ముగిసిన 189 లోక్సభ నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల శాతం 3 నుంచి 4 శాతం దాకా తగ్గింది. తొలి విడతలో 101 నియోజకవర్గాలకు పోలింగ్ జరిగితే ప్రస్తుత ఎన్నికల్లో 66.14 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 2019లో ఇవే నియోజకవర్గాల్లో జరిగిన ఎన్నికల్లో 70 శాతం దాకా ఓటర్లు ఓట్లు వేశారు. రెండో దశలో కూడా ఇదే ఓటింగ్ తీరు కనిపించింది. ఇటీవల ముగిసిన రెండో దశలో 88 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే ప్రస్తుతం 66.71 శాతం ఓటర్లు ఓట్లు వేస్తే గడిచిన ఎన్నికల్లో ఓటర్లు ఇక్కడ 70 శాతం దాకా ఓట్లు వేశారు.


## జయాపజయాలు తారుమారు చేస్తున్న తగ్గే పోలింగ్




తగ్గిపోతున్న ఓటింగ్ విజేతల జయాపజయాలను తారుమారు చేస్తోంది. గతంలో ఎన్నికల ఫలితాలు, సెఫాలజిస్టుల అంచనాలపై చర్చలు సాగుతున్నాయి. అయితే ఖచ్చితంగా ఓటింగ్ తక్కువైతే, ఎక్కువైతే అధికార పక్షానికి, విపక్షానికి లాభం జరుగుతుందనే శాస్త్రీయ అంచనాలు అయితే లేవు. ఎవరికి అనుకూలంగా వారు ఓటర్ టర్నవుట్ను మలుచుకుని జోస్యాలు చెబుతున్నారు. ఎవరికి అనుకూలంగా మారే అవకాశం ఉన్నా.. ప్రజాస్వామ్యం మాత్రం ఓడిపోతుదని అనుకోవచ్చు. ఎందు కంటే మనది మెజార్టీ ప్రజాస్వామ్యం. అంటే వంద ఓట్లు ఉంటే 51 ఓట్లు తెచ్చుకున్న వారు పాలకులు కాలేరు. 31 శాతం ఓట్లు తెచ్చుకున్న వారూ పాలకులు అవుతున్నారు. కేంద్రంలో తిరుగులేని మెజార్టీతో అధికారం చేపట్టిన బీజేపీ కి వచ్చిన ఓట్లు 36 శాతమే. ఇతర పార్టీలు ఓట్లు చీల్చడంతో ఇది సాధ్యమయింది. ఓటేసేవారు తగ్గే కొద్దీ .. మెజార్టీ ప్రజల మద్దతు లేకపోయినా ప్రభుత్వాలు ఏర్పాటు చేసే సందర్భాలు పెరుగుతూ ఉంటాయి. అందుకే ప్రజలు ఓటింగ్ ను తమ ప్రయారిటీగా మార్చుకోవాల్సి ఉందన్న అభిప్రాయం ప్రాజస్వామ్య నిపుణుల్లో ఉంది.

## ఓటర్ స్లిప్‌లు పొందండి ఇలా

తెలుగు రాష్ట్రాల్లో నేడు పోలింగ్ జరగబోతోంది. తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు, ఏపీలో లోక్ సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. ఓటర్లు ఓటు వేసేందుకు వీలుగా ఓటరు స్లిప్ల పంపకాలు కూడా జరుగుతున్నాయి. ఎన్నికల సిబ్బంది అయిన బీఎల్వోలు మాత్రమే కాక, ఆయా ప్రాంతాల్లో రాజకీయ పార్టీల నేతలు ఓటరు స్లిప్పులను పంపే ఏర్పాటు చేస్తున్నారు. అయితే కొంతమందికి స్లిప్స్ అందుతున్నప్పటికీ మరికొందరికి మాత్రం అందడంలేదు. ఓటరు స్లిప్ లేకపోతే ఇక తాము ఓటు వేయడానికి అనర్హులమని చాలా మంది అనుకుంటారు. కానీ, ఓటరు స్లిప్ లేకపోయినా ఓటు వేయవచ్చు. ఓటరు స్లిప్ అందని వారు దాన్ని తామంత తామే డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఇందుకోసం ఎన్నికల సంఘం ఒక వెబ్ సైట్ను అందుబాటులో ఉంచింది. ఓటరు సమాచారంతో కూడిన ఈ స్లిప్ ను డౌన్ లోడ్ చేసుకోవడానికి ఎలక్షన్ కమిషన్ సులభమైన విధానాన్ని రూపొందించింది. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా రూపొందించిన ఓటర్ హెల్ప్ లైన్ అనే యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత వివరాలను నమోదు చేసి ఓటరు స్లిప్పును పొందవచ్చు. దాన్ని డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత పోలింగ్ బూత్ లో చూపిస్తే ఓటు వేయవచ్చు. **ఇంకా సులభంగా :** ఈసిఐ స్పేస్ ఓటరు ఐడి నెంబరు ఎంటర్ చేసి 1950కి చేయాలి. ఇలా చేయగానే 15 సెకన్లలో ఎలక్షన్ బూత్ స్లిప్ వస్తుంది. **ఓటరు స్లిప్ పై ఉండేవి ఇవే :** ఓటర్ స్లిప్ మీద ఓటరు పూర్తి పేరు, వయసు, లింగం, అసెంబ్లీ నియోజవకవర్గం, పోలింగ్ బూత్ పేరు, పోలింగ్ రూం నంబర్, పోలింగ్ తేదీ, సమయంతోపాటు ఆ స్లిప్లో క్యూఆర్ కోడ్ ఉంటుంది. దీన్ని స్కాన్ చేస్తే ఓటరు వివరాలు అన్నీ తెలుసుకోవచ్చు. **పోలింగ్ కేంద్రం ఎక్కడో ఇలా తెలుసుకోవచ్చు?..** హైదరాబాద్లో ఓటర్ల కోసం జీహెచ్ఎంసీ పోల్ క్యూ రూట్ అనే వెబ్ లింకును అందుబాటులోకి తెచ్చింది. జీహెచ్ఎంసీ వెబ్సైట్, మై జీహెచ్ఎంసీ మొబైల్ యాప్ హోమ్ స్క్రీన్పై ఈ లింకును జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్రస్ ఉంచేలా చేశారు. పోలింగ్ రోజున ఓటర్లు ఆ లింకును ఓపెన్ చేసి.. తమ అసెంబ్లీ సీటు పేరు, పోలింగ్ కేంద్రం పేరును ఎంచుకుంటే ఆ పోలింగ్ బూత్ లో ఎంతమంది వరుసలో ఉన్నారో అక్కడికి ఎలా వెళ్లాలో తెలిపే గూగుల్ మ్యాప్ల ఓపెన్ అవుతాయి.



## ఓటర్ల జాబితాలో పొరపాట్లూ కారణమే !

ఓటు వినియోగం పర్సంటేజీ తక్కువగా నమోదవడానికి ఓటర్ల జాబితాలో పొరపాట్లు కూడా కారణమన్న విమర్శలు ఉన్నాయి. ఓటరు గుర్తింపు కార్డులున్నా ఓటరు జాబితాలో పేరు లేకపోవటం, దరఖాస్తు చేసుకున్నా.. ఓటు ఇవ్వకపోవడం... అలాగే.. ఊళ్లలో ఓట్లు ఉన్నా.. డూప్లికేటింగ్ ఎక్కువగా ఉండటం వల్ల.. ఈ పరిస్థితి తలెత్తుతోంది. ఓటర్ జాబితాల్లో అక్రమాలు పెరిగిపోతూండటం .. ఈసీ రాజకీయ ఒత్తిళ్లతో చర్యలు తీసుకోలేకపోవడం కూడా సమస్యే. రెండు తెలుగు రాష్ట్రాల్లో దంచికొడుతున్న ఎండలకంటే.. ఎన్నికలు హీటే ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో.. ఏ స్థానంలో ఏ పార్టీ గెలుస్తుంది, ఏ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తాయి అంటూ బెట్టింగులు జోరుగా నడుస్తున్నాయి. ఐపీఎల్ బెట్టింగుల కంటే ఎక్కువ ఎన్నికల బెట్టింగులు నడుస్తున్నట్టు సమాచారం.

ఇక ఏపీ పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనే లేదు.. కోడి పందాల్లోనే లక్షల్లో బెట్టింగులు పెట్టే ఆంధ్ర జనం ఇప్పుడు ఎన్నికల్లో కోట్లల్లో బెట్టింగులు పెడుతున్నట్టు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

అయితే.. ప్రధానంగా కొన్ని ప్రత్యేక నియోజకవర్గాలపై ప్రధానంగా ఫోకస్ చేసిన బెట్టింగ్ రాయుళ్లు కోట్ల రూపాయల బెట్టింగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. తెలంగాణలో అయితే.. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో హాట్ హాట్గా మారిన హైదరాబాద్ స్థానం మీద పెద్ద ఎత్తున బెట్టింగ్ నడుస్తున్నట్టు తెలుస్తోంది. ఇక మల్కాజిగిరి, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్నగర్ లాంటి సీట్లపై బెట్టింగ్ రాయుళ్లు గట్టిగానే పైసలు పెడుతున్నట్టు సమాచారం. ఇక.. ఏపీలో అయితే.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నారా లోకేష్, వైఎస్ షర్మిల వంటి నాయకులు పోటీ చేస్తున్న నియోజకవర్గాలపై కోట్లలో పందాలు కాస్తున్నట్టు తెలుస్తోంది.

అంతే కాదండోయ్.. కొన్ని ప్రాంతాల్లో అయితే.. క్రికెట్లో బాల్ టూ బాల్, రన్ టూ రన్ ఎలా అయితే బెట్టింగ్ పెడతారో.. ఇక్కడ కూడా ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. ఎంత మెజార్టీ వస్తుంది.. ఎంత శాతం ఓటింగ్ నమోదవుతుంది అన్న అంశాలపై కూడా గట్టిగానే బెట్టింగ్ జరుగుతున్నట్టు సమాచారం. అయితే.. పోలింగుకు, ఓట్ల కౌంటింగుకు మధ్య సుమారు 20 రోజుల గ్యాప్ ఉండటంతో.. బెట్టింగ్ రాయుళ్లు మధ్యవర్తులను ఆశ్రయిస్తున్నారు. వంద రూపాయల బాండ్ పేపర్లపై సంతకాలు చేసి మరీ పందాలు కాస్తున్నారంటే.. దందా ఎలా నడుస్తుందో చెప్పొచ్చు. కొన్నిచోట్ల ఆన్లైన్లోనూ బెట్టింగులు నడుస్తుంటే.. మరికొన్ని చోట్ల మాత్రం క్యాష్ టు క్యాష్



నడుస్తోంది. కాగా.. ఇప్పటివరకు వచ్చిన సర్వేల ఫలితాల ఆధారంగా రేషియోలు నిర్ణయిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, అక్కడున్న స్థానిన నేతల గెలుపు అవకాశాలను బట్టి ఎప్పటికప్పుడు బెట్టింగ్ సరళి మారిపోతుందని జనాలు చెప్తున్నారు. మొత్తంగా ఏపీ, తెలంగాణలో



జరుగుతున్న ఈ ఎన్నికల్లో కోట్ల రూపాయలు చేతులు మారుతాయన్న చర్చ నడుస్తోంది. ఇదే క్రమంలో.. పోలీసులు కూడా గట్టిగానే బందోబస్తు ఏర్పాటు చేశారు. బెట్టింగులు పెట్టే వారిపై డేగకన్ను వేసి ఉంచారు. అయితే.. పోలీసుల కంట పడకుండా గుట్టుగా ఈ దందా నడిపిస్తున్నారు కొందరు బెట్టింగ్ రాయుళ్లు.


ఓటర్ల జాబితాలో పొరపాట్లూ కారణమే !

ఓటు వినియోగం పర్సంటేజీ తక్కువగా నమోదవడానికి ఓటర్ల జాబితాలో పొరపాట్లు కూడా కారణమన్న విమర్శలు ఉన్నాయి. ఓటరు గుర్తింపు కార్డులున్నా ఓటరు జాబితాలో పేరు లేకపోవటం, దరఖాస్తు చేసుకున్నా.. ఓటు ఇవ్వకపోవడం... అలాగే.. ఊళ్లలో ఓట్లు ఉన్నా.. డూప్లికేటింగ్ ఎక్కువగా ఉండటం వల్ల.. ఈ పరిస్థితి తలెత్తుతోంది. ఓటర్ జాబితాల్లో అక్రమాలు పెరిగిపోతూండటం .. ఈసీ రాజకీయ ఒత్తిళ్లతో చర్యలు తీసుకోలేకపోవడం కూడా సమస్యే. రెండు తెలుగు రాష్ట్రాల్లో దంచికొడుతున్న ఎండలకంటే.. ఎన్నికలు హీటే ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో.. ఏ స్థానంలో ఏ పార్టీ గెలుస్తుంది, ఏ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తాయి అంటూ బెట్టింగులు జోరుగా నడుస్తున్నాయి. ఐపీఎల్ బెట్టింగుల కంటే ఎక్కువ ఎన్నికల బెట్టింగులు నడుస్తున్నట్టు సమాచారం. ఇక ఏపీ పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనే లేదు.. కోడి పందాల్లోనే లక్షల్లో బెట్టింగులు పెట్టే ఆంధ్ర జనం ఇప్పుడు ఎన్నికల్లో కోట్లల్లో బెట్టింగులు పెడుతున్నట్టు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.



# రోహిత్ ఏమైనా స్పెషలా? ఆ గౌరవం ఉండాలి కదా?

ఈడెన్ గార్డెన్స్ వేదికగా శనివారం కోల్కతా నైట్ రైడర్స్తో జరిగిన మ్యాచ్లో ముంబై ఇండియన్స్ 18 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. ఇప్పటికే టోర్నీ నుంచి ఎలిమినేట్ అయిన ముంబైకి ఈ సీజన్లో తొమ్మిదో ఓటమి. 13 మ్యాచ్లు ఆడిన ముంబై ఎనిమిది పాయింట్లతో పట్టికలో తొమ్మిదో స్థానంలో ఉంది. అయితే వర్షం కారణంగా 16 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన కోల్కతా ఏడు వికెట్లకు 157 పరుగులు చేసింది. వెంకటేశ్ అయ్యర్ (42; 21 బంతుల్లో, 64,26) టాప్ స్కోరర్. బుమ్రా (2/39), పీయూష్ చావ్లా (2/28) చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం ఛేదనకు దిగిన ముంబై ఇండియన్స్ ఎనిమిది వికెట్లు కోల్పోయి 139 పరుగులకే పరిమితమైంది. ఇషాన్ కిషన్ (40; 22 బంతుల్లో, 54, 26), తిలక్ వర్మ (32; 17 బంతుల్లో, 54, 16) పోరాడారు. వరుణ్ చక్రవర్తి (2/17), రసెల్ (2/34), హర్షిత్ రాణా (2/34) తలో రెండు వికెట్లు తీశారు. రోహిత్ శర్మ (19; 24 బంతుల్లో, 14, 16), సూర్యకుమార్ యాదవ్ (11; 14 బంతుల్లో, 14) స్లో ఇన్నింగ్స్ ఆడారు. ఆఖర్లో బ్యాటింగ్కు వచ్చిన నమన్ ధిర్ (17; 6 బంతుల్లో, 14, 26) మెరిశాడు. కాగా, భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కేకేఆర్-ముంబై మ్యాచ్ గురించి విశ్లేషిస్తూ రోహిత్-సూర్య ఔటైన తీరును విమర్శించాడు. బౌలర్ను గౌరవించకపోయినా, కనీసం బంతిని అయినా గౌరవించాలని అన్నాడు. అయితే రోహిత్, సూర్య గొప్ప బ్యాటర్లని, కానీ అహంతో బ్యాటింగ్ చేయొద్దని సూచించాడు. చక్రవర్తి బౌలింగ్లో రోహిత్, రసెల్ బౌలింగ్లో సూర్య ఔటయ్యారు."ఎవరైతే బాగా బౌలింగ్ చేస్తారో, వాళ్లతో జాగ్రత్తగా ఆడాలి. రోహిత్, సూర్య ఔట్ కాకపోతే ముంబై ఓ ఓవర్ మిగిలి ఉండగానే విజయం సాధించేది. వైభవ్ అరోరా, మిచెల్ స్టార్క్, రసెల్, హర్షిత్ రాణా బౌలింగ్లో పరుగులు సాధించారు. కానీ స్పిన్నర్ల చేతిలో వికెట్లు కోల్పోకుండా ఉండి ఉంటే, మ్యాచ్ను గెలిచేవారు.

# ఆర్ఆర్ను ఓడించి రేసులో నిలిచిన చెన్నై

● 5 వికెట్ల తేడాతో రాజస్థాన్ ను ఓడించిన సీఎస్కే ● 142 పరుగుల లక్ష్యాన్ని 18.2 ఓవర్లలో ఛేదించిన వైనం ● జట్టును ముందుండి నడిపించిన చెన్నై సారథి రుతురాజ్ గైక్వాడ్



చెపాక్ వేదికగా రాజస్థాన్ రాయల్స్తో జరిగిన మ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్ అయిదు వికెట్ల తేడాతో నెగ్గింది. ఈ విజయంతో ప్లేఆఫ్స్ అవకాశాలను మెరుగుపర్చుకుంది. పాయింట్ల పట్టకలో సన్రైజర్స్ హైదరాబాద్ను వెనక్కినెట్టి మూడో స్థానానికి ఎగబాకింది. 13 మ్యాచ్లు ఆడిన సీఎస్కే ఏడు విజయాలతో 14 పాయింట్లు సాధించింది.

స్లో పిచ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి 141 పరుగులు చేసింది. రియాన్ పరాగ్ (47★; 35 బంతుల్లో, 14, 36), ధ్రువ్ జురెల్ (28; 18 బంతుల్లో, 14, 26) రాణించారు. యశస్వీ జైస్వాల్ (24; 21 బంతుల్లో, 34, 16), బట్లర్ (21; 25 బంతుల్లో, 24) పరుగులు చేశారు. సీఎస్కే బౌలర్లలో సిమర్జీత్ సింగ్ (3/26) మూడు, తుషార్ దేశ్పాండే (2/30) రెండు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం ఛేదనకు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ 18.2 ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. రచిన్ రవీంద్ర(27; 18 బంతుల్లో, 14, 26), డారిల్ మిచెల్ (22; 13 బంతుల్లో, 44), శివమ్ దూబె (18; 11 బంతుల్లో, 24, 16) దూకుడుగా ఆడారు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (42★; 41 బంతుల్లో, 14, 26) ఆఖరి వరకు క్రీజులో ఉండి జట్టును గెలిపించాడు. రాజస్థాన్ బౌలర్లలో అశ్విన్ రెండు, బర్గర్, చాహల్ చెరో వికెట్ తీశారు. స్లో పిచ్పై సీఎస్కే ఛేజింగ్ను దూకుడుగా ఆరంభించింది. రుతురాజ్ జాగ్రత్తగా ఆడగా, మరో ఓపెనర్ రచిన్ టాప్ గేర్లో దూసుకెళ్లాడు. బౌల్ట్ వేసిన ఓవర్లో వరుసగా బౌండరీ, సిక్సర్ బాదాడు. అయితే రచిన్ ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. నాలుగో ఓవర్ వేసిన అశ్విన్ బౌలింగ్లో రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. వన్డౌన్లో వచ్చిన డారిల్ మిచెల్ కూడా వేగంగా పరుగులు సాధించడంతో పవర్ప్లేలో చెన్నై 56/1 స్కోరు సాధించింది.

సీఎస్కే దూకుడుకు చాహల్ బ్రేక్లు వేశాడు. ఏడో ఓవర్లో ఒకే పరుగు ఇచ్చి మిచెల్ను ఔట్ చేశాడు. అవేశ్ ఖాన్, అశ్విన్ కూడా పొదుపుగా బౌలింగ్ చేయడంలో చెన్నై 10 ఓవర్లకు 77/2 స్కోరుతో నిలిచింది. కాసేపటికే మొయిన్ అలీ కూడా ఔటవ్వడంతో మ్యాచ్ పోటాపోటీగా మారింది. కానీ దూబె తన విధ్వంసకర బ్యాటింగ్తో మ్యాచ్ను తిరిగి సీఎస్కే వైపు తిప్పాడు. అశ్విన్ బౌలింగ్లో రెండు ఫోర్లు, ఓ సిక్సర్ బాది అదే ఓవర్లో ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన జడేజా (5; 7 బంతుల్లో) కూడా ఎక్కువ సేపు నిలవలేదు. అబ్స్ట్రక్టింగ్ ది ఫీల్డ్ కారణంగా జడ్డూ ఔటయ్యాడు. దీంతో మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. కానీ సమీర్ రిజ్వీ (15; 8 బంతుల్లో, 34)తో కలిసి రుతురాజ్ మరో పొరపాటు చేయకుండా జట్టును విజయతీరాలకు చేర్చాడు.

## రిషబ్ పంత్పై నిషేధాన్ని ఎత్తివేయించేందుకు

# గంగూలీ మాస్టర్ ప్లాన్

● సంజూ శాంసన్ వివాదాస్పద ఔట్ పరిశీలనకు ఎక్కువ సమయం తీసుకున్నారన్న గంగూలీ ● రాజస్థాన్ ప్లేయర్లు 13 సిక్సర్లు కొట్టగా మూడు సందర్భాల్లో బంతి ఆలస్యంగా బౌలర్ చేతికొచ్చిందని వెల్లడి ● చివరిలో ఢిల్లీ బౌలర్లు ఎక్కువ వైడ్లు వేశారన్న రికీ పాంటింగ్ ● బౌలర్ల తప్పిదానికి కెప్టెన్పై నిషేధం సరికాదని వాదన ● ఇరువురి వాదనలనూ తిరస్కరించిన బీసీసీఐ విచారణ ప్రతినిధి

ఐపీఎల్ 2024లో మూడు మ్యాచ్లో స్లో ఓవర్ రేట్ కారణంగా ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్పై ఒక మ్యాచ్ నిషేధం విధిస్తూ బీసీసీఐ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. నిషేధంతో పాటు రూ.30 లక్షల జరిమానా కూడా విధించింది. రాజస్థాన్ రాయల్స్పై మ్యాచ్లో స్లో ఓటర్ రేట్ కారణంగా పంత్కు ఈ పరిస్థితి ఎదురైంది. ప్లే ఆఫ్స్ రేసులో అత్యంత కీలకమైన మ్యాచ్లు జరగనున్న దశలో పంత్పై నిషేధం పడడంతో ఢిల్లీ క్యాపిటల్స్కు పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్టయ్యింది. పంత్పై నిషేధాన్ని ఎత్తివేయాలంటూ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు అప్పీలుకు వెళ్లింది. విచారణ సమయంలో ఢిల్లీ జట్టు డైరెక్టర్ సౌరవ్ గంగూలీ మాస్టర్ ప్లాన్తో వాదించినప్పటికీ ఫలితం దక్కలేదని బీసీసీఐ విచారణ సభ్యుడు విడుదల చేసిన డాక్యుమెంట్ స్పష్టం చేసింది. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ వివాదాస్పద ఔట్ కారణంగా సమయం వృథా అయ్యిందని గంగూలీ వాదించాడు. బౌండరీ లైన్ దగ్గర ఢిల్లీ ప్లేయర్ షాయ్ హోప్ పట్టిన క్యాచ్ పరిశీలనకు ఎక్కువ తీసుకున్నారని ప్రస్తావించాడు. శాంసన్ ఔట్పై రివ్యూకు 3.0 నిమిషాలు కేటాయించాల్సి ఉండగా అంతకంటే ఎక్కువ టైమ్ తీసుకున్నారని గంగూలీ పేర్కొన్నాడు. దీనిపై శాంసన్ మైదానంలోనే నిరసన వ్యక్తంచేసిన విషయాన్ని గుర్తుచేశాడు. మరోవైపు, రాజస్థాన్ రాయల్స్ బ్యాట్స్మెన్ 13 సిక్సర్లు కొట్టారని, సిక్స్ కొట్టినప్పుడు 0.30 నిమిషాల్లోపే అందాల్సిన బంతి మూడు సందర్భాల్లో అందలేదని గంగూలీ పేర్కొన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు ఇన్నింగ్స్ చివరిలో అనేక వైడ్ బాల్స్ వేశారని, స్లో ఓవర్ రేట్కు ఇది కూడా ఒక కారణమని జట్టు కోచ్ రికీ పాంటింగ్ వాదించాడు. స్పిన్నర్లను ఉపయోగించి స్లో ఓవర్ రేట్ని తగ్గించే ప్రయత్నం చేశామన్నాడు. బౌలర్ల కారణంగా ఉత్పన్నమైన స్లో ఓవర్ రేట్కి కెప్టెన్ పంత్పై నిషేధం విధించడం తగదని వాదించాడు. అయితే సౌరవ్ గంగూలీ, రికీ పాంటింగ్ల వాదనలను బీసీసీఐ విచారణ ప్రతినిధి తిరస్కరించారని డాక్యుమెంట్ పేర్కొంది. స్లో ఓవర్ రేట్పై విచారణకు ఢిల్లీ క్యాపిటల్స్ తరవున జట్టు సీఈవో సునీల్ గుప్తా, కెప్టెన్ రిషబ్ పంత్, డైరెక్టర్ సౌరవ్ గంగూలీ, కోచ్ రికీ పాంటింగ్ హాజరయ్యారు. బీసీసీఐ తరవున బీసీసీఐ సీఈవో హేమంగ్ అమీన్, మ్యాచ్ రిఫరీ డేనియల్ మనోహర్ హాజరయ్యారని విచారణ డాక్యుమెంట్ పేర్కొంది.



## రిటైర్మెంట్ ప్రకటించిన స్టార్ క్రికెటర్!



ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ అండర్సన్ అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికాడు. టెస్ట్ క్రికెట్ మాత్రమే ఆడుతున్న ఈ ఆల్టైమ్ గ్రేట్ పేసర్.. జూలైలో వెస్టిండీస్తో జరిగే తొలి టెస్ట్తో ఆటకు గుడ్బై చెబుతున్న ప్రకటించాడు. తన 21 ఏళ్ల టెస్ట్ కెరీర్లో అండర్సన్ 700 వికెట్లు పడగొట్టాడు. ఈ ఫీట్ సాధించిన తొలి పేసర్గా చరిత్రకెక్కాడు. ఈ ఏడాది భారత గడ్డపై జరిగిన టెస్ట్ సిరీస్లోనే అండర్సన్ ఈ ఫీట్ సాధించాడు. కుల్దీప్ యాదవ్ను ఔట్ చేయడం ద్వారా అండర్సన్ ఈ మైలురాయిని అందుకున్నాడు. తన రిటైర్మెంట్ విషయాన్ని అండర్సన్ ఇన్స్టాగ్రామ్ వేదికగా వెల్లడించాడు. 'అందరికి హాయ్.. ఈ సమ్మర్లో జరిగే తొలి టెస్ట్ నా కెరీర్లో చివరి మ్యాచ్. నా దేశానికి 20 ఏళ్లు ప్రాతినిథ్యం వహించడం సంతోషంగా ఉంది. చిన్నప్పటి నుంచి నాకు క్రికెట్ ఆడటం అంటే ఇష్టం. ఆట నుంచి తప్పుకోవడం చాలా బాధగా ఉంది. అయితే వీడ్కోలు పలికేందుకు ఇదే సరైన సమయం. నాలానే దేశం తరవున ఆడాలని కలలు కనే కుర్రాళ్లకు అవకాశం దక్కుతుంది. దేశం తరవున క్రికెట్ ఆడటం కంటే మించిన ఆనందం మరొకటి లేదు. నా కుటుంబ సభ్యులు, కోచ్ల సహకారంలోనే నేను ఈ స్థాయికి చేరుకున్నాను. నాకు అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు.'అని అండర్సన్ పేర్కొన్నాడు. అయితే ఇంగ్లండ్ టీమ్ మేనేజ్మెంట్ కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకోవడంతోనే 41 ఏళ్ల అండర్సన్ రిటైర్మెంట్ ప్రకటించినట్లు ఇంగ్లీష్ మీడియా పేర్కొంది. యాషెస్ సిరీస్ కోసం యంగ్ టీమ్ను సిద్ధం చేయాలని ఇంగ్లండ్ టెస్ట్ టీమ్ కోచ్ బ్రెండన్ మెక్ కల్లమ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

2003లో టెస్ట్ క్రికెట్లోకి అరంగేట్రం చేసిన అండర్సన్ మొత్తం 187 మ్యాచ్లు ఆడి 700 వికెట్లు తీసాడు. పరిమిత ఓవర్ల క్రికెట్లో 194 వన్డేలు, 19 టీ20లకు ప్రాతినిథ్యం వహించాడు. టెస్ట్లో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్గా అండర్సన్ నిలిచాడు. 800 వికెట్లతో ముత్తయ్య మురళీధరణ్ టాప్లో ఉండగా.. షేన్ వార్న్(708) అండర్సన్(700) కన్నా ముందున్నారు.

### ముంబై ఇండియన్స్ కొంపముంచిన హార్దిక్ పాండ్యా..

## ప్లే ఆఫ్స్ చేరిన కేకేఆర్!



ఐపీఎల్ 2024 సీజన్లో ముంబై ఇండియన్స్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్న హార్దిక్ సేన.. శనివారం కోల్కతా నైట్రైడర్స్(కేకేఆర్)తో జరిగిన మ్యాచ్లోనూ ఓటమిపాలైంది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్ను 16 ఓవర్లకు కుదించగా.. సమష్టిగా రాణించిన కేకేఆర్ 18 పరుగుల తేడాతో తేడాతో గెలుపొందింది. ఇషాన్ కిషన్(22 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్లతో 40), తిలక్ వర్మ(17 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్తో 32) రాణించినా ఫలితం లేకపోయింది. కీలక సమయంలో రాణించాల్సిన హార్దిక్ పాండ్యా(2).. దారుణంగా విఫలమవ్వడం ముంబై ఇండియన్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 16 ఓవర్లలో 7 వికెట్లకు 157 పరుగులు చేసింది. వెంకటేశ్ అయ్యర్(21 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్లతో 42), నితీష్ రాణా(23 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్తో 33) దూకుడుగా ఆడారు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో పియూష్ చావ్లా, బుమ్రా రెండేసి వికెట్లు తీయగా.. నువాన్ తుషారా,అన్షుల్ కంబోజ్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 16 ఓవర్లలో 8 వికెట్లకు 139 పరుగులే చేసి ఓటమిపాలైంది. కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, ఆండ్రీ రస్సెల్ రెండేసి వికెట్లు తీయగా.. సునీల్ నరైన్ ఓ వికెట్ పడగొట్టాడు. ఈ గెలుపుతో కేకేఆర్ ప్లే ఆఫ్స్ బెర్త్ను దక్కించుకుంది. ఈ ఏడాది ప్లే ఆఫ్స్ బెర్త్ను ఖరారు చేసుకున్న తొలి జట్టుగా కేకేఆర్ గుర్తింపు పొందింది. శుభారంభం దక్కినా..158 పరుగుల లక్ష్యచేధనకు దిగిన ముంబై ఇండియన్స్కు ఓపెనర్లు ఇషాన్ కిషన్, రోహిత్ శర్మ(19) శుభారంభం అందించారు. దూకుడుగా ఆడుతూ వేగంగా పరుగులు చేశారు. దాంతో ముంబై పవర్ ప్లేలోనే వికెట్ నష్టపోకుండా 59 పరుగులు చేసింది. అనంతరం శ్రేయస్ అయ్యర్ స్పిన్నర్లను రంగంలోకి దింపగా.. ఓపెనర్లు ఇద్దరిని వరస ఓవర్లలో పెవిలియన్ చేర్చారు. హాఫ్ సెంచరీకి చేరువైన ఇషాన్ కిషన్(40)ను నరైన్ క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే రోహిత్ శర్మ ను వరుణ్ చక్రవర్తి ఔట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్(9)ను ఆండ్రీ రస్సెల్ వెనక్కిపంపాడు. దాంతో 87 పరుగులకే ముంబై మూడు వికెట్లు కోల్పోయింది. హార్దిక్ పాండ్యా(2), టీమ్ డేవిడ్(0), నెహాల్ వధేరా(3) విఫలమవ్వగా.. తిలక్ వర్మ ఒంటరి పోరాటం చేశాడు. దూకుడుగా ఆడిన నమన్ ధిర్(17),తిలక్ వర్మ(32)ను హర్షిత్ రాణా ఒకే ఓవర్లో ఔట్ చేసి కేకేఆర్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

## చరిత్ర సృష్టించిన సునీల్ నరైన్



ఈడెన్ గార్డెన్స్ వేదికగా శనివారం ముంబై ఇండియన్స్తో జరిగిన మ్యాచ్లో కోల్కతా నైట్ రైడర్స్ 18 పరుగుల తేడాతో నెగ్గింది. ఈ విజయంతో ఐపీఎల్-2024లో ప్లేఆఫ్స్కు అర్హత సాధించిన తొలి జట్టుగా కేకేఆర్ నిలిచింది. అయితే వర్షం కారణంగా 16 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన కోల్కతా ఏడు వికెట్లకు 157 పరుగులు చేసింది. వెంకటేశ్ అయ్యర్ (42; 21 బంతుల్లో, 64,26) టాప్ స్కోరర్. బుమ్రా (2/39), పీయూష్ చావ్లా (2/28) చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం ఛేదనకు దిగిన ముంబై ఇండియన్స్ 16 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 139 పరుగులకే పరిమితమైంది.

# రక్షణ...టైటిల్ పోస్టర్ విడుదల



ఆర్ఎక్స్100, మంగళవారం వంటి సినిమాలతో తనదైన గుర్తింపును సంపాదించుకున్న హీరోయిన్ పాయల్ రాజ్పుత్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న సినిమా రక్షణ. రోషన్, మానస్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్గా రూపొందుతోన్న ఈ చిత్రంలో పాయల్ పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో మెప్పించబోతున్నారు. ఈ మూవీ శరవేగంగా రూపొందుతోంది. హరిప్రియ క్రియేషన్స్ బ్యానర్పై ప్రణదీప్ ఠాకోర్ దర్శకత్వం వహిస్తూ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శరవేగంగా రూపొందుతోన్న ఈ సినిమాను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నారు దర్శక నిర్మాత ప్రణదీప్ ఠాకోర్. ఈ సినిమా టైటిల్ పోస్టర్ను మేకర్స్ విడుదల చేశారు. ఇప్పటి వరకు పాయల్ రాజ్పుత్ చేసిన సినిమాలకు ఇది పూర్తి భిన్నమైన సినిమా. సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్తో సినిమా ఆసాంతం కట్టిపడేయనున్న ఈ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్లో తొలిసారి పోలీస్ ఆఫీసర్గా పాయల్ మెప్పించబోతున్నారు. ఈ సందర్భంగా... దర్శక నిర్మాత ప్రణదీప్ ఠాకోర్ మాట్లాడుతూ రక్షణ ఓ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ మిస్టరీ డ్రామా. పాయల్ రాజ్పుత్ను సరికొత్త కోణంలో చూపించే సినిమా. నటిగా ఆమెకు మంచి ఇమేజ్ను తీసుకొస్తుంది. ఒక పోలీస్ ఆఫీసర్ జీవితంలో జరిగిన సంఘటన స్ఫూర్తితో రాసిన కథతో సినిమా రూపొం దింది. ఏ దశలోనూ రాజీ పడకుండా ఉన్నత నిర్మాణ విలువలతో సినిమాను తెరకెక్కించాం. నిర్మాణా నంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తు న్నాం అన్నారు.

# సోషియో ఫాంటసీ వెబ్ సిరీస్ యక్షిణి

పలు ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ లతో ఓటీటీ లవర్స్ కు ఫేవరేట్ గా మారింది డిస్నీ ప్లస్ హాట్ స్టార్. ఈ డిజిటల్ ప్లాట్ ఫామ్ త్వరలో యక్షిణి అనే మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ను బాహుబలి ప్రొడక్షన్ హౌస్ 'ఆర్కా మీడియా వర్క్స్' పై శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మిస్తున్నారు. వేదిక, మంచు లక్ష్మి, రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.




అర్జున ఫాల్గుణ, జోహార్, కోట బొమ్మాళి పీఎస్ వంటి సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న తేజ మార్ని యక్షిణి సిరీస్ ను రూపొందిస్తున్నారు. రీసెంట్గా యక్షిణి కమింగ్ సూన్ అంటూ ఈ వెబ్ సిరీస్ ఫస్ట్ లుక్ పోస్టర్ను రిలీజ్ చేశారు. ఇప్పటిదాకా వచ్చిన సోషియో ఫాంటసీ సినిమాలు, వెబ్ సిరీస్ లకు భిన్నమైన కాన్సెప్ట్ తో యక్షిణిని రూపొందించారు. ఈ సిరీస్కు సంబంధిం చిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో యక్షిణి వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది.

# శివం భజే ఫస్ట్ లుక్

అశ్విన్ బాబు హీరోగా గంగా ఎంటర్టైన్మెంట్స్ మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మాణంలో తెరకెక్కుతున్న చిత్రం 'శివం భజే'. ఈ చిత్ర దర్శకుడు అప్సర్. ఇటీవల విడుదలైన టైటిల్ 'శివం భజే' అందరి దృష్టిని ఆకర్షించగా ఈరోజు చిత్రం నుండి హీరో అశ్విన్ బాబు ఫస్ట్ లుక్ విడుదల చేసారు. ఫస్ట్ లుక్ లో ఒంటి కాలి మీద నిలబడి ఒంటిచేత్తో మనిషిని ఎత్తేసి రౌద్ర రూపంలో అశ్విన్ కనపడుతున్నారు. అఘోరాలు, త్రిశూలాలు, చీకట్లో కాగడాలు, ఆ వెనక దేవుడి విగ్రహం చూస్తుంటే చిత్రంపై అంచనాలు పెరుగుతున్నాయి.



బాలీవుడ్ నటుడు అర్బాజ్ ఖాన్, హైపర్ ఆది, సాయి ధీన, మురళీ శర్మ, బ్రహ్మాజీ, తులసి ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో దిగంగనా సూర్యవంశీ కథానాయికగా నటిస్తుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "ఒక వైవిధ్యమైన కథతో మా సంస్థ గంగా ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణంలో అశ్విన్ బాబు హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'శివం భజే'. కొత్త కథ, కథనాలతో అప్సర్ దర్శకత్వంలో రూపొందుతున్న న్యూ ఏజ్ సినిమా ఇది. టైటిల్ కంటే ఫస్ట్ లుక్ కి అద్భుతమైన స్పందన లభిస్తుంది. అర్బాజ్ ఖాన్, సాయి ధీనా, హైపర్ ఆది, మురళీ శర్మ, బ్రహ్మాజీ, తులసి లాంటి నటులు మా చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించారు. దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్-24 'బెస్ట్ సినిమాటోగ్రఫీ' అవార్డు గ్రహీత దాశరథి శివేంద్ర ఈ చిత్రంలో అదిరిపోయే విజువల్స్ అందించారు. ఇటీవల షూటింగ్ పూర్తవడంతో నిర్మాణాంతర కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. సాంకేతికంగా ఎక్కడా తగ్గకుండా వినూత్నంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా జూన్ లో విడుదల చేయడానికి సిద్ధమవుతున్నాం. చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తాం" అని అన్నారు. దర్శకుడు అప్సర్ మాట్లాడుతూ, మా 'శివం భజే' టైటిల్ కి మించిన స్పందన ఫస్ట్ లుక్ కి రావడం చాలా సంతోషంగా ఉంది. మా నటీ నటులు, సాంకేతిక నిపుణులు, మా నిర్మాత మహేశ్వర రెడ్డి గారి సహకారంతో అంచనాలకి మించి చిత్రం రూపొందింది. మా టీజర్, పాటలు విడుదల గురించి మరిన్ని వివరాలు త్వరలోనే తెలియజేస్తాం అన్నారు.

# ఎన్నికల టెన్షన్‌లేని హీరోలు

టాలీవుడ్ ఇండస్ట్రీకి ఏపీ రాజకీయాలకి మధ్య ఓ ఇంటరెస్టింగ్ ఫ్యాక్టర్ ఎప్పుడూ హాట్ టాపిక్‌గా నిలుస్తూనే ఉంటుంది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు సీనియర్ ఎన్టీఆర్ టాలీవుడ్‌లో నెంబర్ యాక్టర్‌గా సుదీర్ఘకాలం తన ప్రస్థానం కొనసాగించినవారే. అతని వారసుడుగా ఉన్న బాలకృష్ణ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. నందమూరి ఫ్యామిలీ మొత్తం రాజకీయాలకి దగ్గరగా ఉంటుంది. ఎన్టీఆర్ తరహాలోనే మెగాస్టార్ చిరంజీవి నెంబర్ వన్ హీరోగా ఉన్నప్పుడు ప్రజారాజ్యం పార్టీ పెట్టి కొన్నేళ్లుపాటు ప్రజల మధ్య ఉన్నారు. తరువాత రాజకీయాలు తనకి సెట్ కావని వదిలేసి సినిమాలపై దృష్టి పెట్టారు.





నందమూరి ఫ్యామిలీ తర్వాత ఇండస్ట్రీలో మెగా ఫ్యామిలీ కూడా సుదీర్ఘ కాలం నుంచి రాజకీయాలకి మమేకం అయ్యి ఉంది. మెగా కాంపౌండ్‌లో టైర్1 హీరోలుగా ఉన్న అందరూ కూడా ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రస్తుతం రాజకీయాలలో బిజీగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీతో సుదీర్ఘకాలం నుంచి రాజకీయాలు చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి రీసెంట్‌గా పవన్‌ని గెలిపించాలని వీడియో రిలీజ్ చేశారు. అలాగే ప్రత్యక్ష రాజకీయాలకి చిరంజీవి దూరంగా ఉన్న పరోక్షంగా రాజకీయ వ్యవహారాలలో చాలా కీలక పాత్ర పోషిస్తున్నారు. రామ్ చరణ్ పవన్ కి మద్దతుగా వాయిస్ వినిపిస్తూ ఉన్నారు. అల్లు అర్జున్ తన స్నేహితుడు వైసీపీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్రకిషోర్ రెడ్డికికి డైరెక్ట్ గా మద్దతు తెలుపుతూ నంద్యాల వెళ్లారు. పవన్ కళ్యాణ్‌కి సపోర్ట్‌గా ట్వీట్ చేశారు. అలాగే అల్లు అర్జున్ మామ తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడిగా ఉన్నారు. ఇలా మెగా ఫ్యామిలీలో టైర్1 హీరోలు అందరూ రాజకీయాలతో సంబంధం కలిగి ఉన్నారు. అయితే టాలీవుడ్ లో మిగిలిన టైర్1 హీరోలైన ప్రభాస్, మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్ మాత్రం తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో ఎవరికి సపోర్ట్ చేయకుండా సినిమాలతో బిజీలో ఉన్నారు. ఎన్టీఆర్ ని రాజకీయాలలోకి లాగే ప్రయత్నం చేస్తున్నారు. అతనికి కూడా ఆ లైన్ లో వెళ్లే గట్స్ ఉన్నాయి. కానీ తారక్ మాత్రం నిశ్శబ్దంగా ఉన్నారు. పూర్తి ఫోకస్ కెరియర్ మీద పెట్టారు. భవిష్యత్తులో అయితే తారక్ ప్రత్యక్షరాజకీయాలలో కీలక భూమిక పోషించే అవకాశం అయితే ఉందనే మాట వినిపిస్తోంది. ఇక మహేష్ పెద్ద బావ గల్లా జయదేవ్ కి కూడా పొలిటికల్ కనెక్షన్ ఉన్నా అటు వైపు ఎప్పుడు కూడా సౌండ్ చేయలేదు. ఇక ప్రభాస్ కుటుంబ సభ్యులు స్నేహితులు కూడా రాజకీయాల్లో ఉన్నా అతను కూడా ఏమి తెలియనట్లే ఉన్నాడు. ఈ విధంగా ఈ ముగ్గురు బడా స్టార్స్ రాజకీయాలకు దూరంగా ఉంటూ వారి సినిమాల్లో బిజీగా మారిపోయారు.



# డాన్స్.. బేబి డాన్స్ అన్నట్లు ఉంది

ఇటీవలే ప్రపంచవ్యాప్తంగా గొప్ప వీక్షణలు(వ్యూవర్ షిప్) అందుకున్న భారతీయ వెబ్ సిరీస్లో నటించింది సదరు యంగ్ బ్యూటీ. ఇందులో ఒక డ్యాన్స్ సీక్వెన్స్ చేయడానికి ముందు కొద్దిగా జిన్ తాగానని చెప్పి ప్రపంచానికి షాకిచ్చింది. జిన్ తాగి స్టెప్పులేస్తుంటే.. ఆ తర్వాత ఏం జరిగిందో ఊహించగలరా ఎవరైనా? ఈ ఎపిసోడ్ లో నటి పేరు - రిచా చద్దా. కళాత్మక చిత్రాల దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన భారీ క్రేజీ సిరీస్ హీరామండిలో వేశ్య పాత్రలో నటించింది రిచా. వేశ్య అంటేే మందు వేయడం.. డ్యాన్స్ చేయడం వగైరా చాలా సహజం. అలాంటి ఒక సీన్‌లో తాగి డ్యాన్స్ చేయడానికి తాను కొద్దిగా జిన్ ప్రయత్నించానని రిచా చద్దా చెప్పారు.నెట్ఫ్లిక్స్ ఇండియాలో 'హీరామండి: ది డైమండ్ బజార్' ఇటీవల స్ట్రీమింగ్ అవుతోంది. ఇందులో లజ్జో పాత్రలో తన నటనకు గొప్ప పేరు తెచ్చుకుంది రిచా చద్దా. ఈ భామ హీరామండి సిరీస్ లో మెథడ్ యాక్టింగ్‌తో ఆకట్టుకుంది. జూమ్కి ఇచ్చిన ఇంటర్వ్యూలో నటి రిచా చద్దా మాట్లాడుతూ.. తాను సిరీస్లో ఒక కఠినమైన సన్నివేశంలో నటించాను. తాగి కథక్ డ్యాన్స్ చేయాలి. ఆ సీక్వెన్స్ కోసం కొంచెం జిన్ ప్రయత్నించాను.. అని తెలిపారు.

మొదటి రోజు తాగి డ్యాన్స్ చేయడమెలానో నాకు అర్థం కాలేదు. కాబట్టి 30-40 టేక్స్ తీసుకున్న తర్వాత.. నాకు ఒక క్వార్టర్ తీసుకు రండి.. ఏం జరుగుతుందో చూద్దాం.. అని అన్నాను. నా కోసం కొంచెం జిన్ ఉంది. నేను కొంచెం తాగాను. కానీ దాని వల్ల పరిస్థితి మరింత దిగజారింది. నా శరీర కదలికలో ఆ బద్ధకం కనిపించాలని కోరుకోలేదు. నాకు కొంత లేజీనెస్ కావాలి.. తాగాను కాబట్టి బహుశా కచ్చితత్వం కనిపిస్తుందనుకున్నాను.. అని అన్నారు. "వాస్తవానికి కొంచెం చులకన కావడం కంటే నేను తాగినట్లు నటించడం మంచిది. ఇది టెక్నికల్ జాబ్, నేను ఎంత డాన్స్ చేసినా కానీ నా డ్రెస్ చాలా హెవీగా ఉంది.. కానీ డ్యాన్సులో ఆశించిన మార్క్‌ను తాకాలి... ఇతరులతో ఇంటరాక్ట్ అవ్వాలి. ఇది నాకు సరదాగా అనిపించింది" అని రిచా చద్దా అన్నారు. ఆ సీక్వెన్స్ కోసం 99 టేకులు: నేను దాదావు సెంచరీ కొట్టాను! అని తనపై తానే సెటైరికల్ గా స్పందించారు రిచా చద్దా. మీకు తెలుసా.. మందు కొట్టి డ్యాన్స్ చేయడం సులభం కాదు... ఇలా చేయడం సులభం అని ప్రజలు అనుకుంటారు.



దాదావు 200 నుండి 300 మంది వ్యక్తులతో డ్యాన్స్ చేస్తుంటే ఆ సమయంలో బాగా రాణించలేకపో తున్నారనేది ఊహించుకోండి. కానీ మనం దానిని అధిగమించి నప్పుడు, "వావ్... నేను దీన్ని చేయగలననేది నాకు తెలియదు..అని అనిపిస్తుంది!" అని రిచా అన్నారు. శనివారం ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో ఎడిషన్లో పాల్గొన్న రిచా పైవిధంగా స్పందించారు. ఈ వేదికపై హీరామాండి సహనటులతో కలిసి రిచా అతిథిగా కనిపించారు. రిచా భర్త, నటుడు అలీ ఫజల్ ఈ వారం ప్రారంభంలో ఇన్ స్టాలో రిచా నటనను ప్రశంసించారు. ' అని ప్రశంసించారు. ఈ ఏడాది రిచా- అలీ తల్లిదండ్రులు కాబోతున్న సంగతి తెలిసిందే.

# డబుల్ ఇస్మార్ట్ దిమాకికిరికిరి టీజర్



డబుల్ ఇంపాక్ట్‌తో ఇస్మార్ట్ మ్యాడ్ నెస్ క్రియేట్ చేసే సమయం ఆసన్నమైంది. డైన మిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, ఉస్తాద్ రామ్ పోతినేనిల క్రేజీ కాంబినేషన్లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా చిత్రం 'డబుల్ ఇస్మార్ట్' నుండి దిమాకికిరి కిరి అప్డేట్ వచ్చింది. ఈ బ్లాస్ట్ మాస్ యాక్షన్ ధమాకేధార్ ఎంటర్టైనర్ టీజర్ను మే 15న రామ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్నారు. టీజర్ అనౌన్స్మెంట్ పోస్టర్లో రామ్ని ఫేస్ మాస్క్తో పవర్-ప్యాక్డ్ అవతార్లో కనిపించారు. పులి చారల చొక్కా, టోర్న్ జీన్స్ ధరించి, ఒక చేతిలో సిగరెట్, మరో చేతిలో క్రాకర్స్ పట్టుకుని కనిపించారు రామ్ దిమాకికిరికిరి టీజర్ ని ప్రామిస్ చేసే పోస్టర్లో ఇంటెన్స్ లుక్ తో కనిపించారు. ఇస్మార్ట్ శంకర్ సెకండ్ ఇన్స్టాల్మెంట్ గా వస్తున్న ఈ హై-బడ్జెట్ ఎంటర్టైనర్ షూటింగ్ ప్రస్తుతం ముంబైలో జరుగుతోంది, ఇందులో ప్రముఖ తారాగణం పాల్గొంటుంది. త్వరలోనే ఈ చిత్రాన్ని విడుదల చేయాలని చిత్రబృాఎందం ప్లాన్ చేస్తున్నందున, బ్యాక్ టు బ్యాక్ అప్డేట్లతో ముందుకు రానున్నారు. ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సీక్వెల్లో డబుల్ యాక్షన్, డబుల్ మాస్, డబుల్ ఎంటర్టైన్మెంట్ గ్యారెంటీ. సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్న ఈ సినిమా కోసం రామ్ పోతినేని స్టైలిష్ మేకోవర్ అయ్యారు. ఇస్మార్ట్ శంకర్తో పాటు పలు సినిమాల్లో పూరీ జగన్నాథ్కి సెన్సేషనల్ మ్యూజిక్ అందించిన మెలోడీ బ్రహ్మ మణి శర్మ డబుల్ ఇస్మార్ట్కు సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీని శామ్ కె నాయుడు, జియాని జియానెలీ హ్యాండిల్ చేస్తున్నారు.

# అలాంటివి అడిగితే తప్పుకుంటా?

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ గా కొనసాగాలంటే స్కిన్ షో తప్పనిసరి. కొన్ని సార్లు రొమాంటిక్ సన్నివేశాల్లో నటించాల్సి ఉంటుంది, మరి కొన్ని సార్లు బోల్డ్ గా కూడా నటించాల్సి ఉంటుంది. కమర్షియల్ హీరోయిన్ గా స్టార్డమ్ దక్కాలి అంటే తప్పదు. కానీ కొందరు హీరోయిన్స్ మాత్రం ఇందుకు మినహాయింపుగా ఉంటారు. స్కిన్ షో చేయకుండానే లేడీ సూపర్ స్టార్ గా ఎదిగింది నయనతార. అలాగే బోల్డ్ సీన్స్ మరియు రొమాంటిక్ సీన్స్ కు నో చెబుతూనే 15 ఏళ్లుగా బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న ముద్దుగుమ్మ సోనాక్షి సిన్హా. ఈ అమ్మడు తాజాగా హీరామండి వెబ్ సిరీస్ లో నటించింది. ఆ వెబ్ సిరీస్ లో నటించిన ఇతర ముద్దుగుమ్మలు కొన్ని బోల్డ్ సన్నివేశాల్లో కనిపించారు. కానీ సోనాక్షి సిన్హా మాత్రం బోల్డ్ సన్నివేశాలకు దూరంగా ఉంది. తాజాగా హీరామండి సిరీస్ ప్రమోషన్ లో భాగంగా మీడియాతో మాట్లాడుతూ తన కెరీర్ మొత్తంలో ఎప్పుడు కూడా బోల్డ్ సన్నివేశాలు ఉన్న సినిమాలకు కమిట్ అవ్వలేదు అంది. ఒకవేళ సినిమా షూటింగ్ మధ్యలో బోల్డ్ సన్నివేశాలు, రొమాంటిక్ సీన్స్ కి అడిగినా, నన్ను అలాంటివి చేయమని ఒత్తిడి చేసినా కూడా నేను సినిమా నుంచి తప్పుకునేందుకు కూడా సిద్ధం. అలా కూడా కొన్ని సార్లు జరిగిందని సోనాక్షి చెప్పుకొచ్చింది. అందాల ప్రదర్శన విషయంలో ఇబ్బంది లేదు కానీ బోల్డ్ సీన్స్ లో మాత్రం నటించేందుకు నో అంటుంది. హీరోయిన్ గా సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న సోనాక్షి సిన్హా బోల్డ్ సన్నివేశాల్లో నటించేందుకు ముందస్తుగానే నో చెబుతుంది. తద్వారా ఫిల్మ్ మేకర్స్ అందుకు తగ్గట్లుగానే ఎంపిక చేసుకుంటారు. ఆ విషయంలో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండానే ముందస్తుగా మేకర్స్ తో చర్చలు జరువుతాను అంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044